
# మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం

## అమలుపై

## భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

2013 లో 5వ నివేదిక

# మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం అమలుపై భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**2013** లో **5** వ నివేదిక

www.cag.gov.in

# విషయసూచిక


| | పేరా | పేజి |
|---|---|---|
| ముందుమాట | | vii |
| కార్య సంగ్రహం | | ix |
| **1 ఎంజిఎన్ఆర్ఈజిఏ - పరిచయం** | | |
| నేపథ్యం | 1.1 | 1 |
| ఎంజిఎన్ఆర్ఈజిఏ ను అమలు చేసే ప్రక్రియలు | 1.2 | 1 |
| అమలు కోసం రాష్ట్రంలో జిల్లాలను నోటిఫై చేయడం | 1.3 | 2 |
| రాష్ట్రంలో వ్యవస్థాగతమైన ఏర్పాట్లు | 1.4 | 2 |
| ఆర్థికంగా, భౌతికంగా పనితీరు | 1.5 | 4 |
| **2 ఆడిట్ విధివిధానాలు** | | |
| నేపథ్యం | 2.1 | 5 |
| ఆడిట్ ఉద్దేశ్యాలు | 2.2 | 5 |
| ఆడిట్ ప్రామాణికంగా తీసుకున్న అంశాలు | 2.3 | 6 |
| ఆడిట్ పరిధి, అనుసరించిన పద్ధతి | 2.4 | 7 |
| ఆడిట్ నమూనా | 2.5 | 7 |
| **3 నిర్మాణపరమైన విధానాలు, సామర్థ్యాన్ని పెంపొందించే చర్యలు** | | |
| నిర్దేశిత విధానాలు | 3.1 | 8 |
| పథకరచన, నియమాలు ఇతర నిర్మాణపరమైన విధానాలు | 3.2 | 8 |
| ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ | 3.3 | 9 |
| సాంకేతిక వనరుల సహాయక వ్యవస్థ | 3.4 | 10 |
| సమాచార విద్య - కమ్యూనికేషన్ (ఐఈసీ), శిక్షణ | 3.5 | 10 |
| లబ్ధిదారుల సర్వేలో కనుగొన్న విషయాలు - ఎంజిఎన్ఆర్ఈజిఏ గురించిన అవగాహన | 3.6 | 11 |
| **4 ప్రణాళికారచన** | | |
| నిర్దేశిత విధానాలు | 4.1 | 12 |
| గ్రామపంచాయితీ స్థాయిలో అభివృద్ధి ప్రణాళిక, పనుల జాబితా తయారీ | 4.2 | 12 |
| కార్మిక బడ్జెట్ తయారీ | 4.3 | 14 |
| జిల్లా భవిష్య దృక్పథ ప్రణాళికలు | 4.4 | 15 |

| | | పేరా | పేజి |
|---|---|---|---|
| **5** | **ఆర్థిక నిర్వహణ** | | |
| | నిర్దేశిత విధానాలు | 5.1 | 16 |
| | రాష్ట్ర ఉపాధి హామీ నిధి | 5.2 | 16 |
| | ఆర్థిక నిర్వహణ వ్యవస్థ | 5.3 | 17 |
| | ఏర్పాట్లు | 5.3.1 | 17 |
| | ఆడిట్ కనుగొన్న అంశాలు | 5.3.2 | 17 |
| | వ్యాపార సమన్వయకర్త నమూనా ద్వారా స్మార్ట్ కార్డ్ చెల్లింపులు | 5.4 | 19 |
| | ఏర్పాట్లు | 5.4.1 | 19 |
| | ఆడిట్ కనుగొన్న అంశాలు | 5.4.2 | 20 |
| | రాష్ట్ర వాటా విడుదల | 5.5 | 20 |
| | ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక్కో కుటుంబానికి 100 మించిన మానవ పనిదినాల మూల్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించడం | 5.6 | 22 |
| | పోస్టాఫీసులకు ఇచ్చిన అడ్వాన్సులు సర్దుబాటు కాలేదు | 5.7 | 22 |
| | జిల్లా స్థాయి ఆడిట్ నివేదికలు | 5.8 | 23 |
| | ఇతర అంశాలు | 5.9 | 23 |
| **6** | **కుటుంబాల నమోదు, జాబ్‌కార్డుల జారీ** | | |
| | నిర్దేశిత విధానాలు | 6.1 | 24 |
| | కుటుంబాల నమోదు, జాబ్ కార్డులను జారీ చేయడం / అప్‌డేట్ చేయడం | 6.2 | 24 |
| | అనవసరంగా పెద్ద కుటుంబాలుగా నమోదైన వాటిని విడి కుటుంబాలుగా వేరుచేయలేదు | 6.3 | 25 |
| | జాబ్‌కార్డ్ దరఖాస్తు రిజిష్టరు, జాబ్ కార్డుల జారీ | 6.4 | 25 |
| | జాబ్ కార్డుల మీద ఫొటోలను అంటించడం | 6.5 | 26 |
| | పనుల వివరాలతో జాబ్ కార్డులను అప్‌డేట్ చేయడం | 6.6 | 26 |
| | లబ్ధిదారుల సర్వేలో కనుగొన్న అంశాలు | 6.7 | 27 |
| **7** | **ఉపాధి - వేతనాలు** | | |
| | నిర్దేశిత విధానాలు /అవసరాలు | 7.1 | 28 |
| | పనికి దరఖాస్తులు | 7.2 | 28 |
| | కల్పించిన ఉపాధి | 7.3 | 29 |
| | మస్టర్ రోల్స్‌కు సంబంధించి ఎలక్ట్రానిక్ డేటా విశ్లేషణ | 7.4 | 29 |
| | ఒకే వ్యక్తి పేరు ఒకే అవధిలో రెండు మస్టర్ రోల్స్‌లో నమోదు కావడం | 7.4.1 | 30 |

| | | పేరా | పేజి |
|---|---|---|---|
| | వాస్తవంగా ఉన్న పని రోజుల కన్నా పని చేసిన మొత్తం రోజులు ఎక్కువగా ఉన్న సందర్భాల్లో ఒకటి కన్నా ఎక్కువ మస్టర్లలో నమోదు | 7.4.2 | 31 |
| | మరీ తక్కువ వేతనాల చెల్లింపు | 7.5 | 32 |
| | వేతనాల చెల్లింపులో జాప్యం | 7.6 | 33 |
| | నిరుద్యోగ భృతి చెల్లింపు | 7.7 | 35 |
| | లబ్ధిదారుల సర్వేలో కనుగొన్న అంశాలు | 7.8 | 35 |
| **8** | **పనుల అమలు** | | |
| | నిర్దేశిత విధానాలు/అవసరాలు | 8.1 | 37 |
| | చేపట్టిన పనుల వివరాలు | 8.2 | 37 |
| | పనులకు సంబంధించి ఎలక్ట్రానిక్ డేటా విశ్లేషణ | 8.3 | 38 |
| | అసాధారణ స్వభావం గల పనులు | 8.3.1 | 38 |
| | పురోగతిలో ఉన్న పనులు | 8.3.2 | 39 |
| | సహ డిపార్టుమెంటులు ఎక్కువ సామగ్రితో పనులను అమలు చేయడం | 8.4 | 40 |
| | పని కేటగిరీని బట్టి కీలకమైన ఆడిట్ అంశాలు | 8.5 | 41 |
| | భూమి అభివృద్ధి పనులు | 8.5.1 | 41 |
| | నీటి సంరక్షణ/వర్షాభావ పరిస్థితులను నివారించడం | 8.5.2 | 44 |
| | తోటల పెంపకం | 8.5.3 | 47 |
| | ఇతర అంశాలు | 8.5.4 | 49 |
| | కొనుగోలు కార్యకలాపాలు /సరఫరాదారులకు చెల్లింపు | 8.6 | 51 |
| **9** | **అనుబంధ లక్ష్యాల సాధన** | | |
| | అవసరాలు | 9.1 | 54 |
| | ఆడిట్ కనుగొన్న అంశాలు | 9.2 | 54 |
| | పర్యావరణ పరిరక్షణ | 9.2.1 | 54 |
| | గ్రామీణ మహిళాసాధికారత | 9.2.2 | 54 |
| | సామాజిక సమానత్వాన్ని పాదుకొల్పడం | 9.2.3 | 55 |
| | గ్రామాల నుంచి పట్నాలకు వలసల తగ్గింపు | 9.2.4 | 55 |

| | పేరా | పేజి |
|---|---|---|
| **10 ఇతర కార్యక్రమాలతో మేళవింపు** | | |
| నిర్దేశిత విధానాలు | 10.1 | 56 |
| ఆడిట్ కనుగొన్న అంశాలు | 10.2 | 57 |
| ఉద్యాన శాఖ | 10.2.1 | 57 |
| గ్రామీణ రాకపోకల సదుపాయం ప్రాజెక్టు (రూరల్ కనెక్టివిటీ ప్రాజెక్ట్స్ - ఆర్‌సీపీ), భారత్ నిర్మాణ్ రాజీవ్ గాంధీ సేవా కేంద్ర పనులు | 10.2.2 | 57 |
| **11 రికార్డుల నిర్వహణ, ఎంఐఎస్** | | |
| రికార్డుల నిర్వహణ కోసం నిర్దేశిత విధానాలు | 11.1 | 59 |
| రిజిష్టర్ల నిర్వహణ - ఆడిట్ కనుగొన్న అంశాలు | 11.2 | 59 |
| ఎంఐఎస్ సమాచార విశ్లేషణ | 11.3 | 60 |
| ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ - ఆడిట్ కనుగొన్న అంశాలు | 11.4 | 61 |
| సమాచార బదిలీ విశ్వసనీయతను ధృవీకరించుకోవాల్సిన అవసరం | 11.4.1 | 61 |
| నైపుణ్యంతో సంబంధం లేని వేతనాల చెల్లింపులకు మస్టర్ రోల్స్ దన్ను లేదు | 11.4.2 | 61 |
| **12 ఇక్కట్ల పరిష్కారం, పారదర్శకత, జవాబుదారీతనం** | | |
| నిర్దేశిత అవసరాలు | 12.1 | 62 |
| ఆడిట్ కనుగొన్న అంశాలు | 12.2 | 63 |
| ఇక్కట్ల పరిష్కారం | 12.2.1 | 63 |
| సామాజిక ఆడిట్ | 12.2.2 | 64 |
| తనిఖీ - విజిలెన్సు | 12.2.3 | 64 |
| లబ్ధిదారుల సర్వేలో కనుగొన్న అంశాలు | 12.2.4 | 65 |
| **13 ఎంజిఎన్ఆర్ఈజిఏ ప్రభావాన్ని మదింపు వేయడం** | | 66 |
| **14 సారాంశం** | | 67 |
| **15 సిఫార్సులు** | | 68 |

# అనుబంధాలు


| అనుబంధం సంఖ్య | విషయం | పేరా | పేజి |
|---|---|---|---|
| 1 | ఆడిట్ నమూనా వివరాలు | 2.5 | 71 |
| 2 | జిల్లాలవారీగా ఒక్కో ఏడాదిలో కుటుంబాలకు కల్పించిన అధిక పనిదినాల వివరాలు | 5.6 | 72 |
| 3 | ఆడిట్‌కు ఎంపిక చేసుకున్న జిల్లాల్లో ప్రత్యక్ష తనిఖీ చేసిన పనుల వివరాలు | 8.5 | 73 |
| 4 | ఎంఐఎస్ సమాచారానికి (మస్టర్ల నమోదు ప్రకారం), వెబ్ నివేదికలకు (నైపుణ్యం అవసరం లేని పని వేతనాలు) మధ్య జిల్లాల వారీగా తేడాలు తెలిపే పట్టిక | 11.4.2 | 74 |
| 5 | నిర్వహించిన సామాజిక తనిఖీల వివరాలు, అభ్యంతరాల సంఖ్య, రికవరీల పరిస్థితి | 12.2.2<br>12.2.3 | 76 |
| సమీక్షలో వాడిన పొడి అక్షరాల వివరణ | | | 77 |

# ముందుమాట

భారత రాజ్యాంగంలోని 151 వ ఆర్టికల్‌ను అనుసరించి గవర్నరుకు సమర్పించడం కోసం ఈ నివేదికను తయారు చేయడం జరిగింది. 2009-10 నుంచి 2011-12 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్‌లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ) అమలు తీరు మీద ఆడిట్ ఫలితాలు ఈ నివేదికలో ఉన్నాయి. నైపుణ్యం అవసరంలేని పని చేసేందుకు చొరవ చూపిన గ్రామీణ కుటుంబాల్లోని వయోజనులందరికీ ప్రతి ఆర్థిక సంవత్సరంలోనూ కనీసం 100 రోజుల పాటు వేతన ఉపాధి హామీ కల్పించడం ద్వారా గ్రామీణ కుటుంబాలకు జీవనోపాధి భద్రతను పెంచడం ఈ చట్టం లక్ష్యం. చిరకాలం మనగలిగే ఆస్తుల పరికల్పన కూడా ఈ పథకంలోని ముఖ్య ఉద్దేశ్యాల్లో ఒకటి.

2. 2006 ఫిబ్రవరి నుంచి 2007 మార్చి వరకు ఆంధ్రప్రదేశ్‌లో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ అమలును గతంలో ఒక సారి సమీక్షించి, 2007 మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక (స్థానిక సంస్థలు) లోని పేరా 2.1లో నివేదించడం జరిగింది. అమలు చేస్తున్న సంస్థల రికార్డులను పరిశీలించడం మేరకు మాత్రమే గత ఆడిట్ పరిమితం కాగా, ప్రస్తుత ఆడిట్ సమీక్షలో 1800 పనులను స్వయంగా పరిశీలించడం, 1789 మంది లబ్ధిదారులతో సర్వే నిర్వహించడంతో పాటు చట్టం అమలులోని స్థూల, సూక్ష్మ అంశాల మీద దృష్టి సారించడం జరిగింది. పైగా, ఎంపిక చేసిన నాలుగు జిల్లాలకు సంబంధించిన ఏపీ ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ ఎంఐఎస్ నుంచి ఎలక్ట్రానిక్ డేటాను కూడా విశ్లేషించడం జరిగింది.

3. భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ జారీ చేసిన ఆడిటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా ఈ ఆడిట్‌ను నిర్వహించడం జరిగింది. 2012 డిసెంబరులో జరిగిన సమీక్షానంతర సమావేశంలో ప్రభుత్వం/ డిపార్టుమెంటు ప్రతిస్పందనలను, వారి లిఖితపూర్వక సమాధానాలను పరిగణించిన తరువాత ఈ నివేదికను ఖరారు చేయడం జరిగింది.

4. ఈ ఆడిట్ నిర్వహణలో రాష్ట్రప్రభుత్వం, దాని అధికారులు అందజేసిన సహకారానికి ఆడిట్ కృతజ్ఞతలు తెలుపుతోంది.

5. ఈ తెలుగు నివేదికలో ఏమైనా సందేహాలుంటే అనువాదానికి మూలాధారమైన ఆంగ్ల నివేదికను అధికారికంగా తీసుకోగలరు.

# కార్య సంగ్రహం

# కార్యసంగ్రహం

## 1 నేపథ్యం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఈజిఏ) 2005 సెప్టెంబరులో శాసనబద్ధమై, దేశంలోని గ్రామీణ జిల్లాలన్నింటిలోనూ 2006 ఫిబ్రవరి నుంచి 2008 ఏప్రిల్ వరకు దశల వారీగా అమలైంది. నైపుణ్యంతో సంబంధం లేని పని చేసేందుకు కోరవ చూపే గ్రామీణ కుటుంబ వయోజనులందరికీ ప్రతి ఆర్థిక సంవత్సరంలో కనీసం 100 రోజుల వేతన ఉపాధిహామీ కల్పించడం ద్వారా దేశంలోని గ్రామీణప్రాంత కుటుంబాలకు జీవనోపాధి భద్రతను పెంపొందించడం ఈ చట్టం లక్ష్యం. చిరకాలం మనగలిగే ఆస్తుల పరికల్పన కూడా ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యాల్లో ఒకటి.

రాష్ట్రంలో ఎంజిఎన్ఆర్ఈజిఏ అమలును ఆరు జిల్లాలు (నల్గొండ, రంగారెడ్డి, అనంతపురం, కర్నూలు, విశాఖపట్నం, విజయనగరం), 18 మండలాలు, 180 గ్రామ పంచాయితీలతో పాటు 1800 పనులను సమీక్షిస్తూ, 1789 లబ్ధిదారులను సర్వే చేస్తూ ఒక పనితీరు ఆడిట్ సమీక్షను నిర్వహించడం జరిగింది. ఐటీ టూల్స్‌ను ఉపయోగిస్తూ నాలుగు జిల్లాల్లో ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ ఎలక్ట్రానిక్ డేటాను విశ్లేషించడం జరిగింది. ఈ సమీక్షలో కనుగొన్న ప్రధాన అంశాలు ఈ కింద సంగ్రహంగా వివరించడం జరిగింది:

## 2 నిర్మాణపరమైన విధానాలు, సామర్థ్యాన్ని పెంపొందించే చర్యలు, ప్రణాళికారచన

- ఎంజిఎన్ఆర్ఈజిఏ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం అవలంభించిన నిర్మాణపరమైన విధానాలు, సామర్థ్యాన్ని పెంపొందించే చర్యలు చాలామటుకు తగిన విధంగా ఉన్నాయి.

(పేరా 3.1 నుండి 3.5)

- మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలు, మండలాలు, గ్రామపంచాయితీలు పథకం అమలుకు, వేతనార్థులకు ఉపాధి కల్పనకు పనుల జాబితా చాలుబడి పెద్ద అడ్డంకి కాబోదు.

(పేరా 4.2)

## 3 ఆర్థిక నిర్వహణ

- ఖర్చుకాని నిధులు పోగవడం, అడ్వాన్సులు సర్దుబాటు కాకపోవడం వంటి పలు ఆర్థిక నిర్వహణకు సంబంధించిన లోటుపాట్లు ఆడిట్ పరిశీలనలో వెల్లడి అయ్యాయి.

(పేరాలు 5.7, 5.9)

## 4 పనుల అమలు

- ఎంజిఎన్ఆర్ఈజిఏ అమలులో ముఖ్యమైన ఇబ్బంది ఒక గ్రామపంచాయితీలో భారీ సంఖ్యలో (దాదాపు 100) పురోగతిలో ఉన్న పనులు ఉండడం. ప్రస్తుతం ఉన్న పాలనాపరమైన మౌలికసదుపాయాల దృష్ట్యా వీటిని నిర్వహించడం, ప్రభావవంతంగా పర్యవేక్షించడం అంత సులువు కాదు.

(పేరా 8.3.2)

- చట్టానికి విరుద్ధంగా భారీస్థాయిలో సామగ్రి అవసరం ఉన్న పనులను సహచర డిపార్టుమెంట్లు అమలు చేస్తున్నాయి.

(పేరా 8.4)

- ఆంధ్రప్రదేశ్ లో ఎంజిఎన్ఆర్ఈజిఏ అమలులో ముఖ్యమైన సమస్య చిరకాలం మనగలిగే ఆస్తుల కల్పన మీద దృష్టి సారించకపోవడం, పలు పనులు పూర్తి కాకుండా ఉన్నాయని ఆడిట్ గమనించింది. అంతేకాకుండా, భూమి అభివృద్ధి పనులు, నీటి సంరక్షణ, నీటి పొదుపు పనులు, ఉద్యానకృషి, గ్రామపంచాయితీ, మండల కార్యాలయ భవనాలు వంటి పనులను సక్రమంగా అమలు చేయలేదని కూడ కనుగొనడం జరిగింది. ఫలితంగా స్థానిక వర్గాలకు ఆస్తుల లబ్ధి ద్వారా ఆశించిన ప్రయోజనాలను అందించలేకపోతున్నాయి.

(పేరాలు 8.3.2, 8.5)

## 5 అనుబంధ లక్ష్యాల సాధన

- అనుబంధ లక్ష్యాలయిన గ్రామీణ మహిళల సాధికారత, సామాజిక సమానత్వం విషయానికి సంబంధించి, ఈ పనుల్లో మహిళలు, ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన తరగతుల లబ్ధిదారుల ప్రాతినిధ్యం సరిగానే ఉందని, ఉపాధికల్పనలో వివక్ష లేదని వెల్లడి అయింది. పర్యావరణ పరిరక్షణ విషయానికి వస్తే, పర్యావరణ హితకారి అయిన పనుల గుర్తింపునకు, అమలుకు ఎంతో ప్రాముఖ్యత ఇవ్వడం జరిగింది. నీటి సంరక్షణ, నీటి పొదుపు, వనీకరణ, చెట్ల పెంపకం వంటి వర్షాభావ పరిస్థితుల నివారణ చర్యల వంటివి ఇందుకు ఉదాహరణలు.

(పేరాలు 9.2.1, 9.2.2, 9.2.3)

## 6 రికార్డుల నిర్వహణ - ఎంఐఎస్

- గ్రామస్థాయిలో రిజిస్టర్ల నిర్వహణ లేదు; మండల స్థాయిలో ఉన్నా తగినంతగా లేదు.

(పేరా 11.2)

- ఇతర ప్రాంతాల్లో ఘటనానంతర ఎంఐఎస్‌కు బదులుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు లావాదేవీ ఆధారంగా చెల్లింపులను అధీకృతం చేసే ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్‌ను ఆడిట్ ముఖ్యమైనదిగా పరిగణిస్తోంది కానీ వెంటనే బాగు చేయాల్సిన నియంత్రణ పరమైన లోటుపాట్లు ఉన్నాయి. ఎంఐఎస్ సమాచారాన్ని విశ్లేషించగా ఒకే వ్యక్తి ఒకటికంటే ఎక్కువ సార్లు మస్టర్లలో నమోదు అయిన సందర్భాలు ఉన్నాయని వెల్లడి అయింది. అవి మచ్చుకు చేసిన తనిఖీలో కూడా రూఢి అయ్యాయి.

(పేరా 11.4)

## 7 ఇక్కట్ల పరిష్కారం, పారదర్శకత, జవాబుదారీతనం

- ఇక్కట్ల పరిష్కారానికి విధానాలు పనిచేస్తూ ఉన్నా, పరిష్కారంలో జాప్యాలున్నాయి. పరిష్కారాల పరిస్థితిని ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఏస్ ఎంఐఎస్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడం లేదు.

(పేరా 12.2.1)

- సహచర డిపార్టుమెంట్లు చేస్తున్న పనులను మూడోపార్టీ నాణ్యత నియంత్రణ బృందాలు తనిఖీ చేయడం లేదు.

**(పేరా 12.2.3)**

## 8 ప్రభావం మదింపు

- ఆడిట్ నిర్వహించిన లబ్ధిదారుల సర్వేలో పనివారి జీవితాల్లో మెరుగుదల (ఆదాయం, ఖర్చుల పంథాలో మార్పులు, బేరమాడే సామర్థ్యం) ఉన్నట్లు రూఢి అయింది. పట్టణాలకు వలసలు కూడా తగ్గాయి.

**(పేరా 13)**

## 9 సత్సాంప్రదాయాలు

ఆర్థిక నిర్వహణ, రికార్డుల నిర్వహణ, మస్టర్ల నమోదులు, వేతనాల చెల్లింపుల్లో జాప్యం, చిరకాలం మనగలిగే ఆస్తుల పరికల్పన, అసంపూర్ణ పనులు వగైరా అంశాలలో లోపాలు ఉన్నా, సానుకూల అంశాలు, సత్సాంప్రదాయాలు ఉన్నాయి. అవి ఇతర రాష్ట్రాలు కూడా పాటించదగినవి. అలాంటి వాటిని ఈ కింద పేర్కొనడం జరిగింది.

- ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి వివరణాత్మక ఇన్‌పుట్‌ల తయారీ కోసం టెక్నికల్ ఇన్‌పుట్‌లను సేకరించే విధానం తగినంతగా ఉంది, దీన్ని ఇతర రాష్ట్రాలు అనుసరించవచ్చు.

- కేంద్రీకృతంగా అమలవుతున్న ఎలక్ట్రానిక్ ఫండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈ-ఎఫ్ఎంఎస్)తో అనుసంధానమై ఉన్న లావాదేవీ ఆధారిత ఎంఐఎస్ విధానం వల్ల వినియోగం కాని నిధులు జిల్లా లేదా అంతకన్నా కింది స్థాయిలో స్తంభించిపోయే అవకాశాలను తొలగిస్తుంది.

- వివిధ కార్యాలకు గడువులను, వివిధ అధికారుల బాధ్యతలను, జాప్యాన్ని గణించేందుకు మొదలు-తుది తేదీలను లెక్కించే పద్ధతిని, జాప్యానికి బాధ్యులైన వారికి విధించాల్సిన పరిహారాన్ని గణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఒక సర్క్యులర్‌ను జారీ చేసింది.

- శ్రమ శక్తి సంఘాల పేరిట పనివారితో పాక్షిక శాశ్వత బృందాల ఏర్పాటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ బృందాలను పనివారే ఏర్పాటు చేసుకోవాలి కానీ గ్రామ పంచాయితీ లేదా మేట్ నిర్ణయించరు. వ్యక్తిగత లబ్ధిదారుల ద్వారా కాకుండా పనులను ఇలాంటి బృందాల ద్వారానే చేయించాలి.

- **2009** మే నెలలో సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్, అకౌంటబిలిటీ అండ్ ట్రాన్స్‌పరెన్సీ (ఎస్ఎస్ఏఏటి) అనే స్వతంత్ర స్వయంపాలక సంస్థను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి దానిని సామాజిక ఆడిట్‌కు బాధ్యులుగా చేసింది. **2007** సెప్టెంబరులో సామాజిక ఆడిట్ నిర్వహణకు రాష్ట్రప్రభుత్వం పూర్తి స్థాయి మార్గదర్శక సూత్రాలను జారీ చేసింది. వీటి స్థానంలో **2008** ఆగస్టులో ఆంధ్రప్రదేశ్ సోషల్ ఆడిట్ నియమావళి - **2008** వచ్చింది.

# ప్రధాన నివేదిక

# 1 ఎంజిఎన్ఆర్ఈజిఏ - పరిచయం

## 1.1 నేపథ్యం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఈజిఎ)[1] 2005 సెప్టెంబరులో శాసనబద్ధమై, దేశంలోని గ్రామీణ జిల్లాలన్నింటిలోనూ 2006 ఫిబ్రవరి నుంచి 2008 ఏప్రిల్ వరకు దశల వారీగా అమలైంది. నైపుణ్యంతో సంబంధం లేని పని చేసేందుకు చొరవ చూపే గ్రామీణ కుటుంబ వయోజనులందరికీ ప్రతి ఆర్థిక సంవత్సరంలో కనీసం 100 రోజుల వేతన ఉపాధిహామీ కల్పించడం ద్వారా దేశంలోని గ్రామీణప్రాంత కుటుంబాలకు జీవనోపాధి భద్రతను పెంపొందించడం ఈ చట్టం లక్ష్యం. చిరకాలం మనగలిగే ఆస్తుల పరికల్పన కూడా ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యాల్లో ఒకటి. పర్యావరణాన్ని పరిరక్షించడం, గ్రామీణ మహిళలకు సాధికారతను కల్పించడం, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలసలను తగ్గించడం, సామాజిక సమానత్వాన్ని పాదుకొల్పడం, వికేంద్రీకరణ ద్వారా గ్రామీణ పాలనను, పారదర్శకతను, జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడం కూడా ఇతర ఉద్దేశ్యాలు.

## 1.2 ఎంజిఎన్ఆర్ఈజిఏ ను అమలు చేసే ప్రక్రియలు

ఎంజిఎన్ఆర్ఈజిఏ అమలు కోసం చట్టంలోనూ, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన కార్యకలాపాల సంబంధిత మార్గదర్శకాలలోనూ పేర్కొన్న ప్రక్రియలను ఈ కింద సంక్షిప్తంగా వివరించడం జరిగింది:

| ప్రక్రియ | క్లుప్తంగా వివరాలు |
|---|---|
| కుటుంబాలను నమోదు చేసుకోవడం, జాబ్‌కార్డులను జారీచేయడం | నైపుణ్యంతో సంబంధం లేని పనులను చేయడానికి సుముఖంగా ఉన్న గ్రామీణ కుటుంబ వయోజన సభ్యులు గ్రామపంచాయితీకి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు అందిన 15 రోజులలోగా గ్రామపంచాయితీ ఉచితంగా జాబ్‌కార్డులను జారీచేస్తుంది. అందులో (ఫొటోలతో సహా) కుటుంబ వయోజనులందరి వివరాలు ఉండాలి (చట్టంలోని సెక్షను 5). |
| ఉపాధి కోసం దరఖాస్తు - పనిని కేటాయించడం | ఒక ఆర్థిక సంవత్సరంలో తన కుటుంబానికి 100 రోజుల పని కల్పించకపోతే, పని కావాలని డిమాండు చేస్తూ జాబ్‌కార్డుదారుడు రాతపూర్వకమైన దరఖాస్తును సమర్పించవచ్చు. అలా డిమాండు చేసిన 15 రోజుల లోగా పని కల్పించాలి. అలా చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతిని చెల్లించాల్సి వస్తుంది (చట్టంలోని సెక్షను 7(1)). |
| వేతనాల చెల్లింపు | పని రేటు ప్రకారం గానీ, రోజువారీ రేటు ప్రకారం గానీ వేతనాలను చెల్లించాలి. వీటిని వారానికి ఒకసారి గానీ, పక్షానికి ఒకసారి గానీ వితరణ చేయాలి. వేతనాల చెల్లింపులో 15 రోజులకు పైగా జాప్యం జరిగితే జరిమానా చెల్లించాల్సి ఉంటుంది (చట్టంలోని సెక్షనులు 3(2), 25). |
| పనుల ప్రణాళికారచన, అమలు | గ్రామపంచాయితీలు వార్షిక ప్రణాళికలను, పనుల జాబితాను తయారు చేయాలి. మండల పరిషత్తులు, ఆటు తర్వాత జిల్లా పరిషత్తులు వాటిని క్రోడీకరించాలి. ప్రతి జిల్లా ఆ జిల్లాకు సంబంధించిన 5 ఏళ్ల కాలానికి భవిష్య దృక్పథ ప్రణాళికను కూడా తయారు చేయాలి. (వ్యయం దృష్ట్యా) కనీసం 50 శాతం పనులను గ్రామపంచాయితీలు అమలు చేయాలి. పనులను అమలు చేసే ఇతర సంస్థలలో అటవీ / ఉద్యాన / పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్లతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక బృందాలు ఉంటాయి (చట్టంలోని సెక్షనులు 13, 16). |

[1] అంతకు ముందు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం అనేవారు

| | |
|---|---|
| నిధులను సమకూర్చే పద్ధతి | నైపుణ్యంతో సంబంధం లేని పనులకు వేతనాల చెల్లింపు 100 శాతాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. నిరుద్యోగ భృతిని[2], నైపుణ్యం అవసరమైన, లేదా పాక్షికంగా నైపుణ్యం అవసరమైన పనులకు సంబంధించిన వేతనాల్లో 25 శాతంతో పాటు సామగ్రికి సంబంధించిన చెల్లింపులను రాష్ట్రప్రభుత్వం చేస్తుంది. పాలనాపరమైన ఖర్చుల కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి కొంత మొత్తాన్ని చెల్లిస్తుంది. ఇది తొలుత 2 శాతంగా ఉండగా, తరువాత 4 శాతానికి (2007 మార్చి 30), పిమ్మట 6 శాతానికి (2009 మార్చి) పెంచడం జరిగింది (చట్టంలోని సెక్షను 22). |
| చేయదగిన పనులు, వ్యయాంశాలు వగైరా | చేయదగిన పనుల జాబితా ప్రాధాన్యతా క్రమం ప్రకారం చట్టంలోని ఒకటో షెడ్యూల్లో నిర్దేశితమై ఉంది. అందులో జల సంరక్షణ, భూముల అభివృద్ధి, వనీకరణ/ఉద్యానాలు, గ్రామీణ ప్రాంతాలను కలపడం వంటివి ఉన్నాయి. ఇతర డిపార్టుమెంట్లకు చెందిన కార్యకలాపాలతో, పథకాలతో ఎంజిఎన్ఆర్ఈజిఏ పనులను మేళవించేందుకు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను కూడా తయారు చేసింది.<br><br>గుత్తేదార్ల నియామకాన్ని నిషేధించడం జరిగింది. సాధ్యమైనంత వరకు ఈ పథకం కింద నిధులు పొందే కార్యకలాపాలను యంత్రాలతో కాకుండా కార్మికుల ద్వారానే చేయించాలి. అంతేకాకుండా నైపుణ్యంతో సంబంధం లేని పని వేతనాలు/సామగ్రి + పాక్షికమైన నైపుణ్యం అవసరమైన లేదా నైపుణ్యం అవసరమైన పనుల వేతనాల మధ్య నిష్పత్తి 60:40 కన్నా తక్కువగా ఉండకూడదు (చట్టంలోని సెక్షను 4(3)). |
| సామాజిక ఆడిట్, జవాబుదారీ తనం, పారదర్శకత | ఈ చట్టంలోని ఒక వినూత్నమైన అంశం ప్రతి ఆరు నెలలకు ఒకసారి గ్రామసభ సామాజిక ఆడిట్‌ను నిర్వహించాలని నిబంధించడం. ఈ పథకం అమలుకు సంబంధించిన అన్ని రికార్డులను సాధారణ ప్రజానీకానికి అందుబాటులో ఉంచాలి. చట్టం ఏ విధంగా అమలు అవుతున్నదో, డబ్బు ఏ విధంగా ఖర్చు అవుతున్నదో తెలుసుకునేందుకు అధికారులను ప్రశ్నించే హక్కు గ్రామసభ సభ్యులకు ఉంది.<br><br>ప్రతిస్పందనలను ధ్రువీకరించుకునేందుకు వీలుగా ఇబ్బందులను పరిష్కరించే విధానాన్ని పొందుపర్చడం జరిగింది. (చట్టంలోని సెక్షనులు 17, 19). |

## 1.3 అమలు కోసం రాష్ట్రంలో జిల్లాలను నోటిఫై చేయడం

దేశంలోని అన్ని గ్రామీణ జిల్లాల్లో ఈ చట్టాన్ని మూడు దశలుగా అమలు చేయాలని కేంద్రప్రభుత్వం ప్రకటించింది - తొలి దశ (2006 ఫిబ్రవరి), రెండో దశ (2007 ఏప్రిల్/మే), మూడో దశ (2008 ఏప్రిల్). 2006 ఫిబ్రవరి నుంచి రాష్ట్రంలో 13 జిల్లాలను (ఆదిలాబాదు, అనంతపురం, చిత్తూరు, వైఎస్ఆర్ (కడప), కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, నిజామాబాదు, రంగారెడ్డి, విజయనగరం, వరంగల్లు) తొలి దశ కింద నోటిఫై చేశారు. 2007 ఏప్రిల్ నుంచి మరో ఆరు జిల్లాలను (శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తూర్పుగోదావరి, శ్రీకాకుళం, కర్నూలు, ప్రకాశం, గుంటూరు) రెండో దశ కింద నోటిఫై చేశారు. 2008 ఏప్రిల్ నుంచి ఇంకో మూడు జిల్లాలను (పశ్చిమ గోదావరి, కృష్ణా, విశాఖపట్నం) మూడో దశ కింద నోటిఫై చేశారు. మొత్తం 23 జిల్లాలకు గాను పట్టణ ప్రాంత జిల్లా కావడంతో హైదరాబాదును మినహాయించారు.

## 1.4 రాష్ట్రంలో వ్యవస్థాగతమైన ఏర్పాట్లు

ఎంజిఎన్ఆర్ఈజిఏ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన సంస్థాగత యంత్రాంగం, వివిధ స్థాయిల్లో అధికారుల పాత్రలు, వారి బాధ్యతలను ఈ కింద సంక్షిప్తంగా వివరించడం జరిగింది:

[2] రాష్ట్ర ఉపాధిహామీ మండలి వంటి వాటి మీద కొన్ని చిన్న చిన్న ఖర్చులు కూడా

| స్థాయి | నియమిత అధికారి | అధికారి పాత్ర, బాధ్యత |
|---|---|---|
| రాష్ట్ర స్థాయి | ప్రిన్సిపల్ కార్యదర్శి, గ్రామీణ అభివృద్ధి | రాష్ట్ర సమన్వయకర్తకు మార్గనిర్దేశాన్ని, మద్దతును ఇస్తారు. సంబంధిత డిపార్టుమెంట్లతో సమన్వయం చేసి పరివీక్షిస్తారు. నియమాలను తయారు చేస్తారు. పథకానికి ప్రణాళికలు రచించి అమలు చేస్తారు. |
| | కమీషనరు, గ్రామీణాభివృద్ధి. రాష్ట్ర సమన్వయ కర్తగా వ్యవహరిస్తారు. | పంచాయితీరాజ్ సంస్థలతోను, ఇతర సంబంధిత డిపార్టుమెంట్లతో పథకం అమలు విషయమై సమన్వయం చేస్తారు. శిక్షణలను నిర్వహిస్తారు. |
| | డైరెక్టరు, ఉపాధి హామీ పథకం | రాష్ట్ర సమన్వయకర్తకు సహాయం చేస్తారు. పథకం అమలును సమీక్షించి, పరివీక్షించే అధికారం ఈయనకు ఉంది. |
| జిల్లా స్థాయి | జిల్లా కలెక్టరు, జిల్లా సమన్వయ కర్తగా వ్యవహరిస్తారు. | జిల్లాలో పథకం అమలు, స్థూల సమన్వయం |
| | పీడీ - డ్వామా[3], జిల్లా అదనపు సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. | రాష్ట్ర సమన్వయ కర్త, జిల్లా సమన్వయకర్తలకు బాధ్యులు. జిల్లాలో కార్యక్రమ నిర్వహణకు, ఎంఐఎస్‌కు బాధ్యత వహిస్తారు. పలు అంశాల్లో జిల్లా సమన్వయ కర్తకు సాయపడ్తారు. |
| | సీఈఓ - జెడ్‌పీ, పీడీ - డీఆర్‌డీఎ, పీడీ - ఐటిడిఎ,[4] జిల్లా అదనపు సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారు. | పథకం అమలులో జిల్లా సమన్వయ కర్తకు సాయపడతారు. |
| మండల స్థాయి | ఎంపీడీఓ[5] కార్యక్రమాధికారిగా వ్యవహరిస్తారు | డిమాండుకు తగినట్లుగా పనిని కల్పించడం, మండల స్థాయిలో పథకం ప్రభావవంతంగా అమలవుతోందని ధ్రువీకరించుకోవడం, పీడీ - డ్వామాతో సమన్వయం చేస్తారు. |
| | సహాయక కార్యక్రమాధికారి (ఏపీఓ) | కార్యక్రమాధికారికి సాయపడ్తారు. మండల స్థాయిలో ఎంఐఎస్‌కు బాధ్యతవహిస్తారు. వర్క్ ఆర్డర్‌లను, పే ఆర్డర్లను, మస్టర్ రోల్స్‌ను అప్‌లోడ్ చేస్తారు. |
| | ఇంజనీరు సలహాదారు (ఈసీ) | అంచనాలను తయారు చేస్తారు. పనులను పర్యవేక్షిస్తారు. చేసిన పనులను చెక్‌మెజర్ చేస్తారు వగైరా. |
| గ్రామ పంచాయితీ స్థాయి | సాంకేతిక సహాయకులు (టీఏ) - కొన్ని గ్రామ పంచాయితీలకు కలిపి | అంచనాలు, వివరణాత్మక డిజైన్ల తయారీలో గ్రామపంచాయితీలకు సాయపడ్తారు. పనుల పరిమాణాన్ని కొలిచి లెక్కలేస్తారు. |
| | క్షేత్ర సహాయకులు (ఎఫ్ఏ) | పంచాయితీ కార్యదర్శికి సాయపడ్తారు. పనులను పర్యవేక్షిస్తారు. మస్టర్ రోల్స్‌ను నిర్వహిస్తారు. పని చేసే ప్రాంతంలో మార్కువుట్లను ఇస్తారు. కొనుగోలు చేసిన సామగ్రికి రిజిష్టరును నిర్వహిస్తారు. గ్రామసమాచార బోర్డులను నిర్వహిస్తారు. |
| అమలు చేసే ఇతర సంస్థలు | ఈఈ - పీఆర్‌ఈడి, వ్యవసాయ సహాయక డైరెక్టరు, డివిజనల్ అటవీ అధికారి, ఉద్యాన సహాయక డైరెక్టరు, ఎస్ఈఆర్‌పీ అదనపు ప్రాజెక్టు డైరెక్టరు[6] | గ్రామ పంచాయితీలు అమలు చేస్తున్న పనులు కాకుండా ఇతర పనులను అమలు చేయడం ద్వారా జిల్లా సమన్వయ కర్తకు పథకం అమలులో సాయపడ్తారు. సాంకేతిక సహాయాన్ని అందిస్తారు. |

ఎంజిఎన్ఆర్ఈజిఏకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఎంఐఎస్‌ను[7] అమలు చేసింది. కుటుంబాల రిజిస్ట్రీకరణ కోసం జాబ్ కార్డులను తయారు చేయడం, వేతనాల కోసం పే ఆర్డర్లను తయారు చేయడం, చెల్లింపులు జరిగిన తరువాత

3 ప్రాజెక్టు డైరెక్టరు, జిల్లా వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ
4 సీఈఓ జెడ్‌పీ - చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జిల్లా పరిషత్తు, పీడీ డీఆర్‌డీఏ - ప్రాజెక్టు డైరెక్టరు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పీడీ ఐటిడీఏ - ప్రాజెక్టు డైరెక్టరు, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ
5 ఎంపీడీఓ - మండల పరిషత్ అభివృద్ధి అధికారి
6 ఈఈ పీఆర్ఇడి - ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు, ఎస్ఈఆర్‌పీ - సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ)
7 జాతీయ స్థాయి ఎంజిఎన్ఆర్ఈజిఏ ఎంఐఎస్ (గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ / ఎన్ఐసీ రూపొందించింది) కంటే భిన్నమైంది.

డేటా ఎంట్రీ చేయడం కాకుండా నేరుగా ఐటీ వ్యవస్థల ద్వారా చెల్లింపులు వంటివి ఇందులో ప్రాథమిక అంశాలు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మరి కొన్ని ప్రయత్నాలు:

- మెజర్లమెంట్లను, మస్టర్ రోల్‌ల ఎంట్రీలను పరీక్షించడం కోసం ఎలక్ట్రానిక్ మస్టర్ మెజర్‌మెంట్ సిస్టమ్ (ఈ ఎంఎంఎస్) ను ప్రవేశపెట్టడం;
- జిల్లా/మండల/గ్రామపంచాయితీ స్థాయిల్లో కార్యనిర్వాహకులకు ప్రత్యేకంగా బ్యాంకు అకౌంట్లకు బదులుగా నోడల్ బ్యాంకుల ద్వారా నిధులను నిర్వహించేందుకు వీలుగా 2010 ఫిబ్రవరి నుంచి ఎలక్ట్రానిక్ ఫండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్;
- గ్రామీణ పేదలు సామాజిక ఆడిట్‌ను నిర్వహించేందుకు వెసులుబాటు కల్పించే సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అండ్ ట్రాన్సపరెన్సీ (ఎస్ఎస్ఏఏటీ) సంస్థను ప్రత్యేకించి ఏర్పాటు చేయడం;
- ప్రత్యేక మొబైల్ క్రిమినల్ కోర్టులను నెలకొల్పడం కోసం ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆడిట్ ప్రోత్సాహం, అవినీతి చర్యల నివారణ చట్టం - 2012 ఏర్పాటు.

## 1.5 ఆర్థికంగా, భౌతికంగా పనితీరు

2009-10 నుంచి 2011-12 మధ్యకాలంలో చట్టం అమలులో ఆర్థికంగా, భౌతికంగా రాష్ట్ర ప్రభుత్వపు పనితీరు ఈ కింద ఇవ్వడం జరిగింది.

*పట్టిక 1 - 2009-10 నుంచి 2011-12 వరకు ఆర్థికపరమైన పనితీరు*

*(₹ కోట్లలో)*

| అంశం | 2009-10 | 2010-11 | 2011-12 |
|---|---|---|---|
| పథకం నిధి ప్రారంభ నిల్వ | 1107.74 | 1169.51 | 3677.99 |
| భారత ప్రభుత్వం నుంచి అందిన నిధులు | 3781.60 | 7418.07 | 1477.58 |
| రాష్ట్ర ప్రభుత్వ నిధులు | 277.82 | 469.05 | 625.93 |
| ఇతర నిధులు | 142.34 | 51.53 | 0.00 |
| మొత్తం నిధులు | 5309.50 | 9108.16 | 5781.50 |
| మొత్తం ఖర్చు | 4139.99 | 5430.17 | 4331.64 |
| ముగింపు నిల్వ | 1169.51 | 3677.99 | 1449.86 |

*మూలం: కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వినియోగ ధ్రువపత్రాలు*

*పట్టిక 2 - 2009-10 నుంచి 2011-12 వరకు భౌతికపరమైన పనితీరు*

| అంశం | 2009-10 | 2010-11 | 2011-12 |
|---|---|---|---|
| సాలీనా ఉపాధి కల్పించిన మానవ పని దినాలు | 39,01,78,277 | 33,99,06,102 | 30,34,57,175 |
| సాలీనా కుటుంబానికి ఉపాధి కల్పించిన దినాలు | 63.78 | 54.73 | 60.62 |
| సాలీనా చేపట్టిన పనుల సంఖ్య | 5,25,370 | 13,93,318 | 16,00,497 |
| సాలీనా పూర్తి అయిన పనుల సంఖ్య | 4,51,134 | 7,47,984 | 4,56,868 |
| సాలీనా ఇంకా కొనసాగుతున్న పని దినాల సంఖ్య | 74,236 | 6,45,334 | 11,43,629 |
| సాలీనా ఒక మనిషికి సగటు వేతనాలు (₹) | 90.26 | 97.13 | 97.88 |

*మూలం: ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ వెబ్ నివేదికలు*

# 2 ఆడిట్ విధివిధానాలు

## 2.1 నేపథ్యం

ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఒకసారి ఎంజిఎన్ఆర్ఈజిఏ అమలును సమీక్షించి, 2007 మార్చి 31 తో ముగిసిన సంవత్సరానికి భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక (స్థానిక సంస్థలు)లోని పేరా 2.1 లో నివేదించడం జరిగింది. పనితీరు మీద చేసిన ఆ ఆడిట్ సమీక్షలో కనుగొన్న ప్రధాన అంశాలను ఈ కింద క్లుప్తంగా ఇవ్వడం జరిగింది:

- ₹ 38.08 కోట్ల మేర ఉపాధి హామీ పథకం నిధులను ఇతర పథకాల కోసం మళ్లించారు.

- 2006 ఫిబ్రవరి నుంచి 2007 మార్చి వరకు ఉపాధి పొందిన 23.39 లక్షల గ్రామీణ కుటుంబాలకు గాను, ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల ఉపాధి అన్న లక్ష్యాన్ని కేవలం 79,969 కుటుంబాల (3 శాతం) విషయంలో మాత్రమే సాధించడం జరిగింది.

- మచ్చుకు తనిఖీ చేసిన కూలీల విషయంలో 53 శాతం కేసుల్లో వేతనాల చెల్లింపులో 15 రోజులకు మించి జాప్యంఉన్నా పరిహారం చెల్లించడం జరగలేదు.

- పూర్తి అయినట్లుగా పేర్కొంటున్న పనుల్లో 45 శాతం పనులను అంచనా వ్యయంలో 50 శాతం కన్నా తక్కువగానే ఖర్చుపెట్టి ముగించేశారు. కొంత మేరకే పనులను చేసి మధ్యలో ముగించడం వల్ల పథకపు కీలకమైన ఉద్దేశ్యాల్లో ఒకటైన చిరకాలం మనగలిగే ఆస్తుల పరికల్పన మీద ప్రతికూల ప్రభావం ఉంటుంది.

- మండల/గ్రామ పంచాయితీల్లో నిర్వహించాల్సిన రికార్డులను నిర్వహించలేదు, లేదా అసంపూర్ణంగా నిర్వహించారు. ఫలితంగా, 100 రోజుల ఉపాధి అన్న చట్టబద్ధమైన హామీ కార్యరూపం దాల్చిందో లేదో ఆడిట్ తెలుసుకునే వీలులేకపోయింది.

- నియతకాలికంగా సామాజిక ఆడిట్‌లను నిర్వహించలేదు. కేవలం 19 శాతం గ్రామపంచాయితీలలో మాత్రమే సామాజిక ఆడిట్‌లు జరిగాయి.

పైన పేర్కొన్న అంశాల మీద రాష్ట్ర ప్రభుత్వం తన వివరణాత్మక వ్యాఖ్యలను సమర్పించలేదు.

## 2.2 ఆడిట్ ఉద్దేశ్యాలు

గత ఆడిట్‌లో చట్టాన్ని అమలు చేస్తున్న సంస్థల రికార్డు తనిఖీ వరకే పరిమితం కాగా ప్రస్తుత ఆడిట్ సమీక్షలో చట్టం అమలులో స్థూల, సూక్ష్మ అంశాల మీద దృష్టి సారించడం జరిగింది. ఈ ఆడిట్‌లో 1800 పనులను క్షేత్రస్థాయికి వెళ్లి భౌతికంగా పరిశీలించడం జరిగింది. 1789 మంది లబ్ధిదారులను సర్వే చేయడం జరిగింది. అంతే కాకుండా, ఎంపిక చేసుకున్న నాలుగు జిల్లాలకు సంబంధించి ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ ఎలక్ట్రానిక్ సమాచారాన్ని విశ్లేషించడం జరిగింది.

ఎంజిఎన్ఆర్ఈజిఏ అమలు తీరుపై జరిగిన ఈ ఆడిట్ సమీక్షలో ప్రధాన ఉద్దేశం కింది అంశాలను మదింపు వేయడం:

1. చట్టం అమలుకు నిర్మాణపరమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందా, సామర్థ్యాన్ని పెంపొందించే చర్యలు తగినంతగా ఉన్నాయా లేవా?

2. పనుల కోసం ఏర్పడనున్న డిమాండును అంచనా వేయడం కోసం వివిధ స్థాయుల్లో వార్షిక ప్రణాళికలు, భవిష్య దృక్పథ ప్రణాళిక తయారీకి, ప్రాజెక్టుల జాబితా తయారీకీ ఉన్న విధానాలు సరిపోతాయా, అవి ప్రభావవంతంగానే ఉన్నాయా?
3. చట్టం/నియమాల్లోని నిబంధనలకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసి, లెక్కల్లో చూపించి, వినియోగించిందా లేదా?
4. కుటుంబాలను నమోదు చేసుకోవడం, జాబ్ కార్డుల కేటాయింపు, ఉపాధి పని అప్పగింత వంటి ప్రక్రియలు చట్టం/నియమాలకు అనుగుణంగా, ప్రభావవంతంగా ఉన్నాయా లేదా?
5. లక్షించిన గ్రామీణ వర్గానికి నిర్దేశించిన వేతనాల రేట్ల ప్రకారం ఏడాదిలో 100 రోజుల ఉపాధి కల్పించడం ద్వారా జీవనోపాధి భద్రతను కల్పించడం అన్న ప్రధాన ఉద్దేశం ప్రభావవంతంగా సాధించడం జరిగిందా లేదా, డిమాండు చేసినప్పుడు పని ఇవ్వలేని పక్షంలో చట్టం, సంబంధిత నియమాల ప్రకారం నిరుద్యోగ భృతిని చెల్లించారా లేదా?
6. ఎంజిఎన్‌ఆర్‌ఈజిఏ పనులకు సక్రమంగా ప్రణాళికలు వేసుకున్నారా లేదా, ఆ పనులను చట్టం, నియమాల ప్రకారంగా చవకగా, సమర్థంగా, ప్రభావవంతంగా సమయంలోగానే అమలు చేశారా లేదా, చిరకాలం మనగలిగే ఆస్తులను కల్పించగలిగారా, కల్పించిన వాటిని నిర్వహించగలుగుతున్నారా, వాటిని లెక్కల్లో సక్రమంగా చూపిస్తున్నారా లేదా?
7. అనుబంధ లక్ష్యాలైన పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ మహిళల సాధికారత, గ్రామాల నుంచి పట్టణాలకు వలసల తగ్గింపు, సామాజిక సమానతను పాదుకొల్పడం వంటి వాటిని చట్టం, నియమాలకు అనుగుణంగా ప్రభావవంతంగా సాధించారా లేదా?
8. మొత్తంగా గ్రామీణ ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం, లక్షించిన గ్రామీణ వర్గాల జీ వనోపాధిని ధ్రువీకరించుకునే ప్రక్రియలలో ఈ పథకాన్ని ఆశించినట్లుగానే ఇతర గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలతో ప్రభావవంతంగా క్రోడీకరించగలిగారా లేదా?
9. వివిధ స్థాయుల్లో నిర్వహించాల్సిన రికార్డులను, సమాచారాన్ని నిర్వహించారా లేదా, ఎంజిఎన్‌ఆర్‌ఈజిఏ సమాచారాన్ని పూర్తిగా యాంత్రీకరణ చేశారా లేదా, అది విశ్వసనీయమైన, సమయోచితమైన ఎంఐఎస్‌గా ఉపయోగపడుతోందా లేదా?
10. ప్రణాళిక రచన దగ్గర్నుంచీ మొదలుకొని పరివీక్షణ, తులనాత్మక పరిశీలనల వరకు చట్టం అమలులో వివిధ భాగస్వామ్య పక్షాలైన వారందరినీ పరిగణనలోకి తీసుకుని సంపూర్ణమైన పారదర్శకత పాటించారా లేదా?
11. ఒక్కొక్క కుటుంబం మీద, స్థానిక మార్కెట్ల మీద, వలసల మీద, కల్పించిన ఆస్తుల వినియోగం మీద ఎంజిఎన్‌ఆర్‌ఈజిఏ ప్రభావాన్ని మదింపు వేసేందుకు ఒక యంత్రాంగం ఏదైనా ఉందా లేదా?

### 2.3 ఆడిట్ ప్రామాణికంగా తీసుకున్న అంశాలు

ఈ ఆడిట్ సమీక్షలో ఆడిట్ ప్రామాణికంగా తీసుకున్న ప్రధానమైన అంశాలు ఇవి:

- ఎంజిఎన్‌ఆర్‌ఈజిఏ, దాని సవరణలు, ఆ చట్టం కింద జారీ చేసిన నియమాలు;
- కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జారీ చేసిన కార్యనిర్వాహక మార్గనిర్దేశకాలు, సర్క్యులర్లు;
- గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జారీచేసిన ఎంజిఎన్‌ఆర్‌ఈజిఏ దార్శనిక, వ్యూహాత్మక విధివిధానాలు, కార్యాచరణ ప్రణాళిక (2010-11);

- ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఉపాధి హామీ పథకం - 2006 (రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా), రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, సర్క్యులర్లు, ఆదేశాలు.

## 2.4 ఆడిట్ పరిధి, అనుసరించిన పద్ధతి

2011 నవంబరు నుంచి 2012 ఆగస్టు నెలల మధ్య కాలంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామపంచాయితీల స్థాయిల్లో 2009-10 నుంచి 2011-12 వరకు సంబంధించిన రికార్డులు, పత్రాలను తనిఖీ చేయడం, పనులు జరుగుతున్న ప్రాంతాలను స్వయంగా పరిశీలించడం ద్వారా, లబ్ధిదారుల అభిప్రాయసేకరణ, సర్వేల ద్వారా క్షేత్రస్థాయి ఆడిట్‌ను నిర్వహించడం జరిగింది. అంతేగాకుండా ఎంపిక చేసుకున్న నాలుగు జిల్లాలకు[8] (అనంతపురం, రంగారెడ్డి, నల్గొండ, విజయనగరం) 2009-10 నుంచి 2011-12 వరకు ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఏ ఎంఐఎస్ సమాచారాన్ని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఉపకరణాల (మైక్రోసాఫ్ట్ ఎస్క్యూఎల్ సర్వర్ 2008 / 2000, మైక్రోసాఫ్ట్ ఎక్సెల్ 2007) సాయంతో విశ్లేషించడం జరిగింది.

గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శితో పాటు ఇతర శాఖాపరమైన అధికారులతో 2012 ఏప్రిల్‌లో ఒక సమీక్షారంభ సమావేశం జరిగింది. అందులో ఆడిట్ పరిధిని, ఉద్దేశ్యాలను, పద్ధతిని వివరించడం జరిగింది. 2012 జూలైలో రాష్ట్ర ప్రభుత్వానికి ముసాయిదా నివేదికను జారీ చేయడం జరిగింది. ప్రభుత్వం 2012 ఆగస్టులో వివరణాత్మక ప్రతిస్పందనను తెలియజేసింది. ఒక జిల్లా (అనంతపురం) కు సంబంధించి ఆడిట్ కనుగొన్న అంశాలను, ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ సమాచార పునర్విశ్లేషణలో వెల్లడైన అంశాలను ఒక అనుబంధ నివేదిక రూపంలో 2012 డిసెంబరులో రాష్ట్ర ప్రభుత్వానికి జారీ చేయడం జరిగింది. 2012 డిసెంబరులో జరిగిన సమీక్షానంతర సమావేశంలో ప్రధానమైన ఆడిట్ పరిశీలనలను గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, ఇతర శాఖాపరమైన అధికారులతో చర్చించడం జరిగింది. సమీక్షానంతర సమావేశం తరువాత 2012 డిసెంబరు, 2013 ఫిబ్రవరిలో అదనపు ప్రతిస్పందనలను కూడా అందుకోవడం జరిగింది. ఈ నివేదికను ఖరారు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిస్పందనలను పరిగణనలోకి తీసుకోవడం జరిగింది.

## 2.5 ఆడిట్ నమూనా

పథకాన్ని అమలు చేస్తున్న 22 జిల్లాలకు గాను ఆరు జిల్లాలు అంటే నల్గొండ, రంగారెడ్డి, కర్నూలు, అనంతపురం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాలను ఆడిట్ కోసం ఎంపిక చేయడం జరిగింది. ప్రతి జిల్లాలో మూడు మండలాలు, ప్రతి మండలంలో 10 గ్రామపంచాయితీలను వివరణాత్మకమైన తనిఖీ కోసం గుర్తించడం జరిగింది. జిల్లాలను మూడు ప్రాంతాలుగా అంటే తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమలుగా పరిగణిస్తూ, అటు తర్వాత స్థాయిలో మండలాలు, గ్రామ పంచాయితీలు, పనులు, లబ్ధిదారుల ఎంపికకు స్టాటిస్టికల్ శాంప్లింగ్ టెక్నిక్‌లను ఉపయోగిస్తూ[9] నమూనా ఎంపిక జరిగింది. గ్రామపంచాయితీల్లో 1800 పనులను స్వీయ పరిశీలన కోసం, క్షేత్ర సందర్శన కోసం, 1789 లబ్ధిదారులను సర్వే కోసం ఎంపిక చేయడమైంది. ఆడిట్ నమూనా వివరాలు ***అనుబంధం*** - 1 లో ఉన్నాయి.

[8] కేవలం ఈ జిల్లాలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ డేటాను మాత్రమే ఇచ్చారు

[9] సింపుల్ ర్యాండమ్ శాంప్లింగ్ విత్అవుట్ రీప్లేస్‌మెంట్ (ఎస్ఆర్ఎస్‌డబ్ల్యుఓఆర్), సిస్టమేటిక్ శాంప్లింగ్ మెథడ్స్

# 3 నిర్మాణపరమైన విధానాలు, సామర్థ్యాన్ని పెంపొందించే చర్యలు

## 3.1 నిర్దేశిత విధానాలు

- చట్టంలో పేర్కొన్న చట్టపరంగా చర్చాయోగ్యం కాని ప్రమాణాలకు అనుగుణంగా ఒక రాష్ట్ర ఉపాధి హామీ పథకాన్ని ప్రతి రాష్ట్రమూ రూపొందించుకోవాల్సి ఉంది. రాష్ట్ర స్థాయిలో చట్టం అమలును, పరిరీక్షణను సమీక్షించేందుకు, రాష్ట్ర శాసనసభకు సమర్పించేందుకు వార్షిక నివేదికను తయారు చేసేందుకు ఒక రాష్ట్ర ఉపాధి హామీ మండలిని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.

- రాష్ట్ర గ్రామీణ ఉపాధి హామీ కమీషనరును, జిల్లా స్థాయిలో జిల్లా సమన్వయకర్తలను, బ్లాక్ స్థాయిలో కార్యక్రమాధికారులను రాష్ట్ర ప్రభుత్వం నియమించాలి. పథకాన్ని ప్రభావవంతంగా అమలు చేయడం కోసం జిల్లా సమన్వయ కర్తలకు, కార్యక్రమాధికారులకు అవసరమైన సిబ్బందిని, సాంకేతిక మద్దతును రాష్ట్రప్రభుత్వం అందుబాటులో ఉంచడం తప్పని సరి అని చట్టం నిబంధిస్తోంది.

- ఈ చట్టం కింద తమ హక్కులను ప్రజలు గ్రహించేందుకు వీలుగా వారికి సమాచారం అందించడం ఎంతో అవసరం కనుక ఈ చట్టంలో ఉన్న కీలకమైన నిబంధనలకు, అనుసరిస్తున్న విధానాలకు ప్రాచుర్యం కల్పించే విధంగా సమాచార విద్య - కమ్యూనికేషన్ (ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్ - ఐఈసీ) కార్యక్రమాన్ని ప్రతి రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా చేపట్టాలని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జారీ చేసిన కార్యనిర్వహణ మార్గనిర్దేశకాలు నిబంధిస్తున్నాయి. పైగా, ఈ చట్టం కింద తమ తమ బాధ్యతలను నెరవేర్చడంలో అన్ని కీలక సంస్థలకు శిక్షణ ఇవ్వాలి.

నిర్మాణపరమైన విధానాలు, సామర్థ్యాన్ని పెంపొందించే చర్యల విషయంలో ఆడిట్ కనుగొన్న అంశాలను ఈ కింద సంగ్రహంగా ఇవ్వడం జరిగింది:

## 3.2 పథకరచన, నియమాలు ఇతర నిర్మాణపరమైన విధానాలు

- రాష్ట్ర ప్రభుత్వం 2006 జనవరిలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి (ఏపీఆర్ఈజీ ఎస్) పథక రచన చేసింది. 2006 మే లో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉపాధి హామీ మండలిని ఏర్పాటు చేసి గ్రామీణాభివృద్ధి కమీషనరును రాష్ట్ర ఉపాధి హామీ కమీషనరు (కమీషనరు) గా నియమించింది. ఆయనకు ఉపాధి హామీ పథకం డైరెక్టరు సాయపడతారు. ఒక్కో స్థాయిలో వివిధ కార్యనిర్వహాకుల పాత్రలను, బాధ్యతలను నిర్వచించడం జరిగింది.

- రాష్ట్ర ఉపాధి హామీ మండలికి ముఖ్యమంత్రి నేతృత్వం వహిస్తారు. ఇందులో 32 మంది సభ్యులు (17 మంది అధికారులు, 15 మంది అధికారులు కానివారు) ఉంటారు. ఈ పథకానికి సంబంధించిన ఏవి ప్రాథమ్యమివ్వాల్సిన పనులు, ఇబ్బందులను తొలగించే వ్యవస్థను, పరిరీక్షణ వ్యవస్థను సమీక్షించడం చట్టాన్ని గురించి, దాని అమలు గురించిన సమాచారానికి సాధ్యమైనంత విస్తృతమైన స్థాయిలో ప్రచారం కల్పించడం మొదలైన అన్ని అంశాల మీద ఈ మండలి రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇస్తుంది. ఐతే, ఆచరణలో మాత్రం ఈ మండలి పనితీరు అంతంత మాత్రమే. ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించాల్సి ఉన్నా[10] 2006 ఆగష్టు నుంచి 2012 ఆగష్టు వరకు కేవలం ఎనిమిది సమావేశాలు మాత్రమే జరిగాయి. రాష్ట్ర ఉపాధి హామీ మండలి ఏవైనా వార్షిక నివేదికలను తయారు చేసి రాష్ట్ర శాసనసభకు సమర్పించిందా లేదా అన్న

[10] రాష్ట్ర ఉపాధి హామీ మండలిని ఏర్పాటు చేస్తూ 2006 మే 9 న ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో నిర్దేశించిన విధంగా

విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సూచించలేదు లేదా స్పష్టీకరించలేదు[11].ఇక ముందు క్రమంతప్పకుండా సమావేశాలు జరపాలని నిర్ణయించినట్లు రాష్ట్రప్రభుత్వం తెల్పింది (2012 ఆగష్టు).

## 3.3 ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం రాగాస్[12] అనే సాఫ్ట్‌వేర్ ఆధారంగా ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ అనే ఇన్ఫర్మేషన్ టెక్నాలజి వ్యవస్థను రూపొందించింది. ఇది కేవలం ఒక ఎంఐస్ వ్యవస్థ మాత్రమే కాదు, ఈజీ ఎస్ లావాదేవీల వ్యవస్థ కూడా. దీని మూలంగా ఈజీ ఎస్ లావాదేవీలు ముగిసిన తరువాత చెల్లింపుల పద్ధతిని నివారించవచ్చు. ఈ ఎంఐఎస్‌లో కొన్ని కార్యనిర్వహాక మోడ్యుల్స్‌ను ఈ కింద వివరించడం జరిగింది.

| మోడ్యూల్ | పరిధి/విస్తృతి |
|---|---|
| వేజ్ - సీకర్ | గ్రామపంచాయితీల ద్వారా కుటుంబాల రిజిస్ట్రీకరణ, మండల కంప్యూటర్ సెంటర్ల ద్వారా జాబ్ కార్డుల జారీ, సభ్యులను చేర్చడం, తొలగించడం |
| వర్క్స్ ఎస్టిమేట్స్ | పనుల రిజిస్ట్రీకరణ, వివరణాత్మక డిజైన్లు - అంచనాల తయారీ, సాంకేతిక, పాలనపరమైన ఆమోదం |
| వర్క్ ఎగ్జిక్యూషన్ అండ్ పేమెంట్ | పని ప్రారంభించాలంటూ జారీ చేసే లేఖలు, మస్టర్ రోల్, పని పురోగతి సమాచారాన్ని మండల కంప్యూటర్ సెంటర్ల వద్ద డేటా ఎంట్రీ చేయడం, పే స్లిప్‌లను, వేతన చెల్లింపు ఉత్తర్వులను జారీ చేయడం, సామగ్రి సరఫరా, చెల్లింపు ఉత్తర్వులను తయారు చేయడం |
| మెటీరియల్ మేనేజ్‌మెంట్ | సామగ్రిని సరఫరా చేసేవారిని, నైపుణ్యం ఉన్న పనిని అభ్యర్థించేవారిని నమోదు చేసుకోవడం |
| ఫండ్ అండ్ అకౌంట్స్ | వేతనాలకు, సామగ్రి సరఫరాకు చెల్లింపులు |
| పాలన | వ్యవస్థ/పాలనకు సంబంధించిన అప్లికేషన్ |
| నివేదించడం, విశ్లేషణ | ఎంజిఎన్ఆర్ఈజిఎ అమలుకు సంబంధించిన అన్ని అంశాల మీద వివిధ నివేదికలను ఈ ఎంఐఎస్ నుంచి తయారు చేయవచ్చు. దీనితో పాటు, కుటుంబాలవారీగా వేతనం ఆర్జించే సామర్థ్య విశ్లేషణ, లింగ/కుల/స్వయం సహాయక బృందాల/వికలాంగుల పని - వేతన విశ్లేషణ చేసేందుకు, పని కేటగిరీ /అమలు చేసే సంస్థ/పరిధి యొక్క విశ్లేషణ, ఖర్చుల విశ్లేషణ కూడా ఉన్నాయి. |

మస్టర్లు లేకుండానే చెల్లింపులు చేయడం, చెల్లింపుల్లో జాప్యం, వేతనాలను కోరే బినామీలు, తప్పుడు మెజర్‌మెంట్లు, రెండోసారి పని చేయడం వంటి అవకతవకలను నిర్మూలించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్, మస్టర్ అండ్ మెజర్‌మెంట్ సిస్టమ్ (ఈ-ఎంఎంఎస్) ను కూడా దశల వారీగా ప్రవేశపెట్టింది.

ప్రధాన ఎంఐఎస్‌తో సమీకృతం చేసిన ఈ-ఎంఎంఎస్‌లో ముఖ్యమైన లక్షణాలను కింద సంగ్రహంగా వివరించడం జరిగింది:

- చట్టాన్ని అమలు చేస్తున్న కార్యనిర్వాహక సంస్థలన్నింటికీ[13] ఓన్ యువర్ మొబైల్ స్కీమ్ కింద జీపీఎస్‌తో కూడిన మొబైల్ ఫోన్‌లను ఇవ్వడం జరిగింది. వాటితో పాటు సీయుజి[14] - సిమ్ కార్డులను, వాటికి జీపీఆర్ఎస్ - ఇంటర్నెట్ కనెక్షన్‌ను కూడా ఇవ్వడం జరిగింది.
- ఈ కింది వాటి కోసం మొబైల్ ఆధారిత అప్లికేషన్‌లను రూపొందించారు:

[11] రాష్ట్ర ఎంజిఎన్ఆర్ఈజిఎ వెబ్‌సైట్‌లో ఈ పథకం అమలు మీద ఒకే ఒక వార్షిక నివేదిక (2006-07) మాత్రమే అందుబాటులో ఉంది. వార్షిక నివేదిక తయారీలో రాష్ట్ర ఉపాధి హామీ మండలి ప్రమేయాన్ని గురించి ఏ విధమైన సమాచారమూ ఆ వార్షిక నివేదికలో లేదు.

[12] రాగాస్ - రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సమాచారం

[13] క్షేత్ర స్థాయి సహాయకులకు మాత్రం జీపీఎస్ లేని మొబైల్ ఫోన్‌లను ఇవ్వడం జరిగింది.

[14] సీయూజి: క్లోజ్‌డ్ యూజర్ గ్రూప్ (ఒక బృందంలోని వారు అపరిమితంగా మాట్లాడుకోగలిగే వెసులుబాటు ఉన్న కనెక్షన్)

- **ఈ-మస్టర్** - బృందాల వారీగా, పని వారీగా హాజరు పట్టిని క్షేత్ర సహాయకులు తన మొబైల్ ఫోన్ మీద తీసుకుని, మస్టర్ రోల్స్‌లో అప్‌లోడ్ చేయడం;
- **ఈ-మెజర్‌మెంట్** - బృందాల వారీగా, పని కొలతలను (మెజర్‌మెంట్లను) సాంకేతిక సహాయకులు తన మొబైల్ ఫోన్ మీద తీసుకోవడం, వెంటనే ఆ కొలతలను (కొలతలు తీసుకున్న సమయం, తేదీతో సహా, జీపీఎస్ కో-ఆర్డినేట్లను) అప్‌లోడ్ చేయడం;
- **ఈ-మస్టర్ వెరిఫికేషన్** - పని చేసే స్థలంలో ఉన్న వారి హాజరును బృందాల ప్రకారం రోజూవారీగా యాదృచ్ఛికంగా (ర్యాండమ్) ఉత్పత్తి (తయారు) అయిన సమాచారం ఆధారంగా నియమితులైన మస్టర్ తనిఖీ అధికారులు తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా తనిఖీ చేయడం, తనిఖీ చేసిన సమాచారాన్ని వెంటనే అప్‌లోడ్ చేయడం;
- **ఈ-చెక్ మెజర్‌మెంట్** - రోజూవారీ ఆటోమేటిక్‌గా ఉత్పత్తి (తయారు) అయిన సమాచారం ఆధారంగా చెక్ మెజర్‌మెంట్ అధికారులు పని జరుగుతున్న స్థలం నుంచి తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా తనిఖీ చేయడం, తనిఖీ చేసిన సమాచారాన్ని వెంటనే అప్‌లోడ్ చేయడం (మెజర్‌మెంట్ నివేదికలకు, చెక్-మెజర్‌మెంట్ నివేదికలకు మధ్య తేడాలకు ఒక వ్యత్యాస నివేదిక (ఎక్సెప్షన్ రిపోర్టు) ను ఉత్పత్తి చేయడం కూడా ఇందులో ఉంది).

- సమాచారాన్ని అప్‌లోడ్ చేయకపోతే సముచితమైన కారణాలను సహాయక కార్యక్రమాధికారి / మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమర్పించాలని కూడా నిబంధించడం జరిగింది.

దీనికి తోడు, వేలి ముద్రల ఆధారంగా బయోమెట్రిక్, జీపీఎస్ ఆధారంగా ఈ-ఎంఎంఎస్ లను నిజామాబాదు జిల్లాలో అమలు చేశారు. దీనివల్ల మొబైల్ ఫోన్ ద్వారా కాకుండా వేలిముద్రలను గుర్తించగలిగే పీఓఎస్ పరికరాల ద్వారా మస్టరు హాజరును సేకరించవచ్చు.

## 3.4 సాంకేతిక వనరుల సహాయక వ్యవస్థ

పనులకు ప్రణాళికలు రచించుకోవడానికి ఉపయోగపడే సాంకేతిక సహాయక వ్యవస్థలో మనుషులు నియంత్రించేవి, స్వయంచోదకమైన వ్యవస్థలు రెండూ ఉంటాయి. ఎంఐఎస్ సాఫ్ట్‌వేర్ (రాగాస్) లో ఎంజిఎన్ఆర్ఈజిఏ కింద చేపట్టే 170 విభిన్న రకాల పనులకు సంబంధించిన పనులకు అంచనాలు వేసేందుకు వర్క్ ఎస్టిమేషన్ అనే సమగ్రమైన మాడ్యూల్ ఉంది. పని రకాన్ని, స్వభావాన్ని బట్టి ప్రతి పనిని కొన్ని చిన్న చిన్న కార్యాలుగా విభజించడం జరుగుతుంది. ఈ చిన్న చిన్న కార్యాల వారీగా ఒక పనికి సంబంధించిన అన్ని వివరాలను అంచనా వేసి, అందులో ఇమిడి ఉన్న మొత్తం ప్రయత్నాన్ని (మానవ పని దినాల రూపంలో), కావల్సిన సామగ్రిని ఈ ఎంఐఎస్‌లో గ్రహించడం జరుగుతుంది.

ఇక మనుష్యులు చేసే సంబంధిత ప్రక్రియల విషయానికి వస్తే, వివరణాత్మకమైన అంచనాలకు (డీటైల్డ్ ఎస్టిమేట్లు) కావల్సిన సాంకేతిక అంశాలను సాంకేతిక సహాయకులు డేటాషీట్‌లలో సేకరించి, వాటి ఆధారంగా ఎంఐఎస్ సాఫ్ట్‌వేర్ (రాగాస్)లో అంచనాలను తయారు చేస్తారు. ఆ అంచనాలను ఇంజనీరింగ్ సలహాదార్లు పరిశీలించి ₹ 2 లక్షల వరకు సాంకేతిక ఆమోదం ఇస్తారు. అంతకు మించిన మొత్తాలకు జిల్లా స్థాయిలో అదనపు ప్రాజెక్టు డైరెక్టరు సాంకేతిక ఆమోదం ఇస్తారు.

## 3.5 సమాచార విద్య - కమ్యూనికేషన్ (ఐఈసీ), శిక్షణ

ఎంజిఎన్ఆర్ఈజిఏకు సంబంధించిన ఐఈసీ అధికారిక ప్రణాళికను ఆడిట్‌కు అందజేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం విభిన్నమైన ఇతివృత్తాల మీద తొమ్మిది చలన చిత్రాలను (జాబ్ కార్డుల నమోదు, లబ్ధిదారుల మౌలిక హక్కులు,

పనుల ఎంపిక, కొలతల పట్ల అవగాహన, మేట్స్ మొదలైనవి) రూపొందించింది. అంతేకాకుండా క్షేత్ర సహాయకుల కోసం, సాంకేతిక సహాయకుల కోసం రెండు చిత్రాలను రూపొందించింది. వీటికి అదనంగా, పథకం పట్ల ప్రజల అవగాహన కల్పించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం కమ్యూనిటీ రీసోర్స్ పర్సన్‌ను నియమించింది.

ఇక శిక్షణ విషయానికి వస్తే, రాష్ట్ర ప్రభుత్వ ఏఎంఆర్ ఆంధ్రప్రదేశ్ అకాడెమీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (అపార్డ్) అనే సంస్థతో కలిసి మండల స్థాయిలో, గ్రామపంచాయితీ స్థాయిలో వివిధ స్థాయిల్లోని కార్యనిర్వాహకులకు బ్రోచర్లు, బుక్‌లెట్లు, పాంప్లెట్ల రూపంలో వివిధ శిక్షణ మాడ్యూళ్లను రూపొందించింది. ముఖ్యంగా ఎంజిఎన్ఆర్ఈజిఏ కింద గ్రామ పంచాయితీలు చేయిస్తున్న సాధారణ పనులలోని అంశాలకు అవసరమైన సమాచార సేకరణ, కొలతలు వేయడం వంటి ప్రాథమిక అంశాలను సాంకేతిక శిక్షకుల కరదీపికలో పొందు పర్చడం జరిగింది.

***ఎంజిఎన్ఆర్ఈజిఏ గురించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యకలాపాలు అంటే శిక్షణ మాడ్యూళ్లను, మెటీరియల్‌ను తయారు చేయడం, శిక్షణను ఇవ్వడం వంటివి చాలామటుకు సరిపడా ఉన్నాయి.***

## 3.6 లబ్ధిదారుల సర్వేలో కనుగొన్న విషయాలు - ఎంజిఎన్ఆర్ఈజిఏ గురించిన అవగాహన

ఈ పథకంలోని నిబంధనల పట్ల అవగాహన గురించి లబ్ధిదారుల సర్వేలో కనుగొన్న అంశాలను సంగ్రహంగా ఈ కింద ఇవ్వడం జరిగింది:

| ప్రామాణికాంశం | అవగాహన స్థాయి |
|---|---|
| కుటుంబానికి ఏడాదిలో కనీసం 100 పనిదినాల అర్హత | తమకు 100 పని దినాలు లేదా అంత కంటే ఎక్కువకు అర్హత ఉందని 61 శాతం మంది తెలిపారు[15]; తమకు 80-99 రోజులు అర్హత ఉందని 5 శాతం మంది తెలిపారు. మిగతా 34 శాతం మంది ఇతర సంఖ్యలను తెల్పారు. |
| కనీస వేతన రేటు | కనీస వేతన రేటు ₹120 లేదా అంత కన్నా ఎక్కువ అని 30 శాతం మంది తెలిపారు; ₹ 100 నుంచి ₹119 వరకు ఉందంటూ 35 శాతం మంది తెలుపగా, 35 శాతం మంది ఇతర రేట్లను తెలిపారు. పనిని బట్టి ధర అని 87 శాతం మంది తెలుపగా, రోజువారీ రేట్లు అంటూ 11 శాతం మంది భావించారు. 2 శాతం మంది ప్రతిస్పందించ లేదు. కనీస వేతన రేటును సంపాదించు కోవాలంటే ఎంత మేర మెత్తని మట్టిని తవ్వాలో 76 శాతం మంది లబ్ధిదారులకు తెలీదు. |
| వేతనాల చెల్లింపుకు గడువు | 15 రోజుల లోగా వేతనాలు చెల్లించాలని 68 శాతం మంది తెలిపారు. 16 రోజుల నుంచి 30 రోజుల గడువు ఉందంటూ 10 శాతం మంది సూచించారు. 22 శాతం మంది ఇతర గడువులను తెలిపారు. |
| కనీస వేతన రేటును ఆర్జించాలంటే చేయాల్సిన కనీస పని పట్ల అవగాహన | కనీస వేతన రేటును ఆర్జించాలంటే చేయాల్సిన కనీసపు పని పట్ల అవగాహన ఉందంటూ 53 శాతం మంది తెల్పగా, తెలియదంటూ 47 శాతం మంది బదులిచ్చారు. |

***లబ్ధిదారులకు తమకు అర్హమైన హక్కుల పట్ల అవగాహన లేదంటూ ముక్తాయించడం తేలికే అయినా బహుశా వారికి వాస్తవ పరిస్థితులు తెలిసే ఉండవచ్చు. ఉదాహరణకు ఒక బృందం చేసిన పని తక్కువగా ఉంటే కనీస రోజువారీ వేతన రేటును బట్టి కాకుండా పనిని బట్టి చెల్లింపు జరిగి ఉండవచ్చు, మరోవైపు వాస్తవానికి వేతనం చెల్లింపులో జాప్యం కారణంగా లబ్ధిదారుల ప్రతిస్పందన ప్రభావితం అయి ఉండవచ్చు.***

ప్రజల్లో అవగాహన పెంచే విధంగానే ఒక్కో కార్యనిర్వహాక వర్గానికి శిక్షణ మాడ్యుళ్లను తయారు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం సమాధానమిచ్చింది (ఆగస్టు 2012).

[15] ఎస్సీ/ఎస్టీ/ఓబీసీల కుటుంబాలకు 100 రోజులకు మించి పనిదినాలు లభించేందుకు రాష్ట్రప్రభుత్వం అనుమతిస్తుంది. కరువు పీడిత ప్రాంతాలుగా ప్రకటించిన మండలాలకు కూడా ఇది వర్తిస్తుంది.

# 4 ప్రణాళికారచన

## 4.1 నిర్దేశిత విధానాలు

- ఈ చట్టం ప్రకారం, గ్రామసభ లేదా వార్డు సభల సిఫార్సులను పరిగణనలోకి తీసుకున్నాక ప్రతీ గ్రామ పంచాయితీ ఒక అభివృద్ధి ప్రణాళికను తయారు చేసుకుని, డిమాండు వచ్చినప్పుడు చేపట్టేందుకు వీలుగా సాధ్యమయ్యే పనుల జాబితాను నిర్వహించాలి. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జారీచేసిన కార్యనిర్వాహక మార్గదర్శక సూత్రాల ప్రకారం ఈ అభివృద్ధి ప్రణాళికలో కూలీల డిమాండును, డిమాండు ఎదుర్కునేందుకు చేయాల్సిన పనులను, వాటి విలువను, వేతనాలను, ఆశించిన ప్రయోజనాలను (ఉపాధి కల్పన, వాస్తవ పరిస్థితుల్లో మెరుగుదల) మదింపు వేయాలి.

- ఒక్కో గ్రామ పంచాయితీకి సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలను కార్యక్రమాధికారి క్రోడీకరిస్తారు. ఇంటర్మీడియేట్/బ్లాక్ పంచాయితీలు వాటికి ఆమోదం తెలుపుతాయి. గ్రామ పంచాయితీలు సూచించిన పనుల ప్రాధాన్య క్రమాన్ని అలాగే మార్పులేకుండా ఉంచాలి. అవసరమనుకుంటే ఒకటి కన్నా ఎక్కువ గ్రామ పంచాయితీల ప్రమేయం ఉన్న పనులనుకూడా ఇంటర్మీడియేట్ పంచాయితీలు పొందుపర్చవచ్చు. ఇలాంటి ప్రహసనాన్ని జిల్లా స్థాయిలో కూడా అమలుచేస్తారు. పథకాన్ని అమలు చేసే ఇతర సంస్థల ప్రతిపాదనలను కూడా అందులో చేరుస్తారు. పనుల మొత్తం విలువలో కనీసం 50 శాతాన్ని గ్రామ పంచాయితీల ద్వారానే చేయించాలి. ఎంజిఎన్ఆర్ఈజిఎ కార్యనిర్వహాక మార్గదర్శకసూత్రాలలో ఈ క్రోడీకరణ/ఆమోదానికి నిర్దిష్టమైన గడువులను సూచించడం జరిగింది.

- ఆమోదం పొందిన జిల్లా ప్రణాళిక ఆధారంగా జిల్లా సమన్వయకర్త ఆమోదం పొందిన ప్రతి పనికీ పూర్తి స్థాయి సాంకేతిక అంచనాలను తయారు చేసి, మంజూరు చేయించడంలో సమన్వయం చేస్తారు. అంతేగాకుండా, అభివృద్ధి ప్రణాళిక ఆధారంగా జిల్లాకు సంబంధించిన వార్షిక కార్మిక బడ్జెట్ను జిల్లా సమన్వయకర్త తయారు చేస్తారు. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపితే కేంద్రం తన వాటా నిధులను విడుదల చేసేందుకు వీలౌతుంది.

- ఐదేళ్ల కాలానికి జిల్లా భవిష్య దృక్పథ ప్రణాళికలను రూపొందించాలని కూడా కార్యనిర్వాహక మార్గదర్శక సూత్రాలు సూచిస్తున్నాయి. దీని వల్ల ముందస్తుగా ప్రణాళిక వేసుకునే వీలు కలగడమే కాకుండా, కేవలం ఏవో కొన్ని కార్యకలాపాలు చేసే పంథాకు బదులుగా ఒక ప్రాజెక్టును అమలు చేసే విధంగా విస్తృతపంథాను అనుసరించేందుకు ఉపయోగ పడుతుంది.

ప్రణాళిక ప్రక్రియకు సంబంధించి ఆడిట్ కనుగొన్న అంశాలను ఈ కింద ఇవ్వడం జరిగింది:

## 4.2 గ్రామ పంచాయితీ స్థాయిలో అభివృద్ధి ప్రణాళిక, పనుల జాబితా తయారీ

డిమాండ్ ఏర్పడినప్పుడు చేపట్టేందుకు వీలుగా ఒక్కొక్క గ్రామ పంచాయితీకి సంబంధించి పనుల జాబితాను తయారు చేస్తున్నట్లు ఆడిట్ పరిశీలనలో వెల్లడైంది. ప్రతి అర్థ సంవత్సరానికి తగినన్ని మంజూరైన పనుల జాబితా[16] ఉన్నట్లు లెక్కించేందుకు ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్లో ఒక ఆటోమేటిక్ ఫీచరు ఉంది. 2012-13 తొలి అర్థభాగంలో 2012 జూన్ నాటికి రాష్ట్రం మొత్తానికి సంబంధించి, మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలకు సంబంధించి మంజూరై ఉన్న పనుల జాబితా చాలుబడి ఈ కింది విధంగా ఉంది.

[16] అందుబాటులో ఉన్న/మిగిలి ఉన్న మానవ పనిదినాలు - దానికి ప్రతిగా మానవపని దినాలకు ఉజ్జాయించిన డిమాండు (గత ఆర్థిక సంవత్సరంలో వాస్తవంగా పని జరిగిన మానవ పని దినాల ఆధారంగా) తో పోల్చి

*పట్టిక 3 - మంజూరై ఉన్న పనుల జాబితా చాలుబడి*

| జిల్లా | మొత్తం గ్రామ పంచాయితీలు | మానవ పని దినాల లెక్కల్లో 100 శాతం లేదా అంతకన్నా ఎక్కువగా మంజూరైన పనుల జాబితా ఉన్న గ్రామపంచాయితీల సంఖ్య | 50 నుంచి 99 శాతం వరకు మంజూరైన పనుల జాబితా ఉన్న గ్రామపంచాయితీల సంఖ్య | 10 నుంచి 49 శాతం వరకు మంజూరై ఉన్న పనుల జాబితా ఉన్న గ్రామ పంచాయితీల సంఖ్య | మంజూరైన పనుల జాబితా పెద్దగా లేని గ్రామ పంచాయితీల సంఖ్య (10 శాతం కన్నా తక్కువ) |
|---|---|---|---|---|---|
| రంగారెడ్డి | 704 | 480 | 1 | 0 | 223 |
| నల్గొండ | 1178 | 1118 | 12 | 1 | 47 |
| విశాఖపట్నం | 946 | 840 | 21 | 8 | 77 |
| విజయనగరం | 941 | 750 | 0 | 0 | 191 |
| కర్నూలు | 897 | 799 | 12 | 1 | 85 |
| అనంతపురం | 1006 | 946 | 3 | 1 | 56 |
| నమూనా జిల్లాలకు మొత్తం | **5672** | **4933** | **49** | **11** | **679** |
| రాష్ట్రం మొత్తం | **21861** | **19335** | **729** | **131** | **1666** |

*మూలం: ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ వెబ్ నివేదికలు*

రాష్ట్ర వ్యాప్తంగా 8 శాతం గ్రామపంచాయితీల్లో పనుల జాబితా లేదని, మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లో 12 శాతం గ్రామపంచాయితీల్లో పనుల జాబితా లేదని పై వివరాలను బట్టి తెలుస్తోంది.

అంతేకాకుండా,

- మచ్చుకు తనిఖీ చేసిన యూనిట్లలో పనులను గుర్తించడం, సిఫార్సు చేయడం గ్రామపంచాయితీ తీర్మానాల ద్వారా ఆమోదం పొందాయి. పనుల జాబితాను గ్రామసభ ఆమోదిస్తున్నట్లు ఋజువులున్నట్లు ఆడిట్ గమనించింది. ఐతే, విజయనగరం జిల్లాలో గ్రామసభ తీర్మానాలను బట్టి చూస్తే సమావేశాలకు హాజరు చాలా స్వల్పంగా ఉన్నట్లు కూడా గమనించడం జరిగింది. ఫలితంగా మౌలికమైన స్థాయిలో ప్రణాళికా ప్రక్రియలో గ్రామస్థుల ప్రమేయం పెద్దగానూ, ప్రభావవంతంగానూ లేదనే అనుమానాలు రేకెత్తుతాయి.

- అనంతపురం జిల్లాలోని రాప్తాడు, బుక్కరాయసముద్రం, గార్లదిన్నె మండలాల్లో మచ్చుకు తనిఖీ చేసిన గ్రామపంచాయితీల్లో గ్రామసభలు నిర్దిష్టమైన స్వభావం కల పనులను గుర్తించే బదులు భూమి అభివృద్ధి పనులు, నీటి పరిరక్షణ పనులు వంటి సాధారణ స్వభావం కల పనులకు తీర్మానాలను ఆమోదించారు. గ్రామసభ గుర్తించిన పనులు అనుమతించదగిన పనుల జాబితాలో ఉన్నవని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది (2013 ఫిబ్రవరి).

***మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లో, మండలాల్లో, గ్రామపంచాయితీల్లో పనుల జాబితా తగినంతగా లేకపోవడం పథకం అమలుకు, వేతనార్థులకు ఉపాధి కల్పనకు నిరోధకంగా మారింది. ఐతే, పేరా 8.3.2లో వివరించినట్లుగా పెద్ద సంఖ్యలో పనులు ఇంకా పురోగతిలోనే ఉన్నట్లు సమాచార విశ్లేషణలో ఆడిట్ గమనించింది.***

గ్రామసభ సమావేశాలను ఏర్పాటు చేయడం మీద చేసిన లబ్ధిదారుల సర్వేలో కనుగొన్న అంశాలను ఈ కింద సంగ్రహంగా ఇవ్వడం జరిగింది:

| ప్రామాణికాంశం | కనుగొన్న విషయం |
|---|---|
| గ్రామసభ సమావేశాలకు హాజరు | గ్రామసభ సమావేశాలకు హాజరైనట్లు 40 శాతం మంది మాత్రమే తెలిపారు. హాజరైన వారిలో మాట్లాడినట్లు 27 శాతం మంది మాత్రమే ప్రకటించారు |
| గ్రామసభ సమావేశాల్లో పనుల ఎంపిక చర్చ | గ్రామసభ సమావేశాల్లో పనుల ఎంపిక చర్చ జరిగినట్లు 32 శాతం మంది లబ్ధిదారులు మాత్రమే తెలిపారు. |


శ్రమ శక్తి సంఘాలు[17], స్వయంసహాయక బృందాలు, రైతులు హాజరు కావాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామనీ, పనుల గుర్తింపు కోసం గ్రామసభల సమావేశాలకు గరిష్ట స్థాయిలో హాజరు అయ్యేలా అన్ని ముందస్తు చర్యలను తీసుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వం తన ప్రతిస్పందన (2012 ఆగస్టు) లో తెల్పింది. అధిక సంఖ్యలో గ్రామసభ సమావేశాల్లో పాల్గొని, నాణ్యమైన చర్చలు జరిగేలా చూసేందుకు, పనుల జాబితాలను, పనులు జరిగే స్థలాలను మళ్లీ చూసి ఒక ప్రణాళికా బృందం ద్వారా పనుల జాబితాలను రూపొందించుకోవాలని ఆదేశాలను/ సర్క్యులర్లను జారీ చేయడం (2012 జూన్) జరిగిందని కూడా తెలియజేసింది. గ్రామసభలు, లేదా ఆవాసాల సభల తాలూకు ఫొటోలను సేకరించి ఎంఐఎస్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుందని కూడా తెలియజేసింది.

## 4.3 కార్మిక బడ్జెట్ తయారీ

రానున్న సంవత్సరానికి కార్మిక బడ్జెట్‌ను సమర్పించడానికి నిర్దిష్టమైన గడువు డిసెంబరుకాగా గత మూడు సంవత్సరాల్లో (2009-12) రాష్ట్ర ప్రభుత్వం 2 నుంచి 4 నెలల జాప్యంతో పంపించిందని ఆడిట్ పరిశీలనలో వెల్లడైంది. మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల రికార్డుల ప్రకారం చూస్తే అనంతపురం జిల్లాను మినహాయిస్తే ఇతర జిల్లాల్లో జిల్లాస్థాయిలో కార్మిక బడ్జెట్‌ను తయారు చేయలేదని, ఎంఐఎస్‌లో జిల్లా స్థాయిలోనూ, ఇంకా కింది స్థాయిలోనూ ఉన్న సమాచారం ఆధారంగా రాష్ట్రస్థాయిలోనే కార్మిక బడ్జెట్‌ను ఖరారు చేయడం జరిగిందని తెలుస్తోంది.

అంతేగాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కార్మిక బడ్జెట్ ప్రకారం అంచనా వేసిన ఖర్చును, కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన కార్మిక బడ్జెట్ ప్రకారం అంచనా వేసిన ఖర్చును, 2009-12 మధ్య కాలంలో వాస్తవంగా అయిన ఖర్చును పోల్చి చూడగా, కార్మిక బడ్జెట్‌లో (ప్రతిపాదనల్లో, ఆమోదాల్లో) అంచనా వేసుకున్న మొత్తాలు వాస్తవ ఖర్చుల కన్నా చాలా ఎక్కువగా ఉన్నాయని, ప్రతిపాదిత బడ్జెట్‌కు, వాస్తవ ఖర్చుకు మధ్య తేడా 2009-10 లో 85 శాతం, 2010-11లో 69శాతం, 2011-12లో 52 శాతం గా ఉందని వెల్లడైంది. వివరాలు ఇలా ఉన్నాయి:

*చార్టు 1*




[17] ఎంజిఎన్ఆర్ఈజిఏ కింద నైపుణ్యంతో సంబంధంలేని వేతన కార్యాలను చేపట్టేందుకు ఏర్పడిన స్వయం సహాయక బృందాల ఆధారంగా ఉన్న స్థిర కార్మిక బృందాలు

ఒక ఏడాదిలో వేతన ఉపాధికోసం హాజరు కాగలవని ఆశించిన గరిష్ఠ కార్మిక కుటుంబాల సంఖ్య ఆధారంగా గ్రామ పంచాయితీల కార్మిక బడ్జెట్‌ను తయారు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెల్పింది (2012 ఆగష్టు). ఐతే, ఈ గరిష్ఠ సంఖ్య కూడా గత సంవత్సరాల్లో వాస్తవంగా పనికి హాజరైన గరిష్ఠ కుటుంబాల సంఖ్యను తీసుకుని, దాన్ని 10 శాతం మేరకు పెంచి, దాన్ని కుటుంబానికి కేటాయించిన సగటు ఉపాధి దినాల సంఖ్యతోను, ఒక మానవ పనిదినం ఖరీదుతోను గుణించగా వచ్చిందే. 2009-10 లో ఆమోదించిన కార్మిక బడ్జెట్‌కు, వాస్తవిక ఖర్చుకు మధ్య వ్యత్యాసానికి సంబంధించి, పనులకు తక్కువ కుటుంబాలు హాజరు కావడం, తక్కువ సగటు వేతనాలు కారణమంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆపాదించింది గానీ, తక్కువ హాజరుకు గల నిర్దిష్టమైన కారణాలను మాత్రం తెలుపలేదు. 2010-11, 2011-12 సంవత్సరాలలో వ్యత్యాసం విషయంలో ఎలాంటి వ్యాఖ్యలూ చేయలేదు.

## 4.4 జిల్లా భవిష్య దృక్పథ ప్రణాళికలు

గ్రామ పంచాయితీ సహజ వనరుల నిర్వహణ సమగ్ర ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 2006 లో ప్రతి జిల్లాకు[18] భవిష్య దృక్పథ ప్రణాళికలను తయారు చేయడం కోసం పనులను గుర్తించే కార్యక్రమాన్ని చేపట్టింది. ఐతే, తొలుత ఈ పనుల గుర్తింపు కార్యక్రమాన్ని ఎంజిఎన్ఆర్ఈజిఏ అమలు తొలి దశ కోసం గుర్తించిన 13 జిల్లాలకు మాత్రమే పరిమితం చేయడం జరిగింది. తరువాత దశల్లో గుర్తించిన తొమ్మిది జిల్లాల విషయంలో భవిష్య దృక్పథ/సహజ వనరుల నిర్వహణ ప్రణాళికల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిర్ధారించుకోవడం వీలుకాలేదు. ప్రస్తుతం ఉన్న సహజ వనరుల నిర్వహణ ప్రణాళికల సమీక్ష/సవరణల పరిస్థితిని కూడా నిర్ధారించుకోవడం వీలుకాలేదు.

[18] కేంద్ర ప్రభుత్వం మీద 2008 లో భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ సమర్పించిన సమీక్షా నివేదిక సంఖ్య 11 లో పేర్కొన్న ప్రకారం సమీకృత సహజ వనరుల నిర్వహణ ప్రణాళికల తయారీ ప్రక్రియ సందర్భంగా రానున్న 5-6 ఏళ్లలో అమలు కోసం 7.5 లక్షల పనులను గుర్తించడం జరిగింది.

# 5 ఆర్థిక నిర్వహణ

## 5.1 నిర్దేశిత విధానాలు

- ఈ చట్టం ప్రకారం నైపుణ్యం లేని కార్మికుల వేతనాల మొత్తం ఖర్చును కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. నైపుణ్యం ఉన్న, పాక్షికంగా నైపుణ్యంకల కార్మికుల వేతనాల్లో, సామగ్రి ఖరీదులో 75 శాతాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. మిగతా 25 శాతం మొత్తాన్ని, నిరుద్యోగ భృతిని, రాష్ట్ర ఉపాధి హామీ మండలి ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది.

- ఒక రివాల్వింగ్ నిధి రూపంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక రాష్ట్ర ఉపాధి హామీ నిధిని ఏర్పాటు చేయవచ్చు. అలాగే జిల్లా స్థాయిలో, బ్లాక్ స్థాయిలో, గ్రామపంచాయితీ స్థాయిల్లో రివాల్వింగ్ నిధులను ఏర్పాటు చేసుకోవచ్చు. నిధుల బదిలీ, వినియోగం, పారదర్శకత, సమర్థత, జవాబుదారీతనం, తుది ఫలవంతపు వినియోగం కోసం నిధుల పోకడ మీద దృష్టి మొదలైన అంశాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక సమగ్రమైన ఆర్థిక నిర్వహణ వ్యవస్థకు రూపకల్పన చేసుకోవాలి. ఏ పరిస్థితుల్లోనైనా ఎంజిఎన్ఆర్ఈజిఏ కోసం కేటాయించిన నిధులను ఇతర ప్రయోజనాలకు వాడకూడదు.

- నిధులను రెండు విడతలుగా విడుదల చేయడం జరుగుతుంది. జిల్లా కార్మిక బడ్జెట్‌లో ఏడాదిలోని తొలి ఆరు నెలలకు అంచనా వేసిన మానవపని దినాల దామాషా ప్రకారం తొలి విడత ఉంటుంది. రెండో విడత, వినియోగ ధ్రువపత్రాలు సమర్పణ, రాష్ట్ర వాటా విడుదల/అందడం, వేతనాలు - సామగ్రి నిష్పత్తి 60:40 ఉండడం, వాస్తవంగా పనితీరు, ఇతర పాలనాపరమైన, పారదర్శకతకు సంబంధించిన, ప్రజలకు జవాబుదారీతనంగా ఉండడం వంటి అంశాల మీద ఆధార పడి ప్రారంభ నిల్వతో కలిపి నిధుల వినియోగంలో కనీసం 60 శాతంగా ఉంటుంది.

- ఎంజిఎన్ఆర్ఈజిఏ అకౌంట్ నుంచి నిధులను ఎంజిఎన్ఆర్ఈజిఏ పనులకు పాలనాపరమైన, సాంకేతికమైన మంజూరీల అందిన తరువాత ఆ పనుల మీదనే ఖర్చు చేయాలి. అంతేగాకుండా, అకౌంట్లను ప్రతి నెలా సరిచూసుకోవాలి. దాని వల్ల ఎంజిఎన్ఆర్ఈజిఏ కింద విడుదల చేసిన ధనమంతా మూడు పద్దుల కింద వివిధ స్థాయుల్లో బ్యాంకు పద్దుల్లో ఉన్న ధనం, అమలు చేస్తున్న సంస్థలు/చెల్లింపు సంస్థలకు ఇచ్చిన అడ్వాన్సులు, వాస్తవంగా జరిగిన ఖర్చుల వోచర్లుగా లెక్క చూసుకునే వీలు కలుగుతుంది.

- లోకల్ ఫండ్ ఆడిటర్ల ద్వారా గానీ, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన చార్టెర్డ్ అకౌంటెంట్ల ద్వారా ప్రతి ఏటా చివరిలో ఆర్థిక పరమైన ఆడిట్‌ను నిర్వహిస్తారు. చార్టెర్డ్ అకౌంటెంట్ ఆడిట్ నివేదికను, మునుపటి ఏడాది వినియోగ ధ్రువపత్రాలను తరువాతి సంవత్సరం సెప్టెంబరులోగా సమర్పించాలి. వినియోగ ధ్రువపత్రాల్లో, ఆడిట్ నివేదికల్లో పేర్కొన్న ప్రారంభ, ముగింపు నిల్వలు సరిపోలేటట్లు జిల్లా సమన్వయకర్త ధ్రువీకరించు కోవాలి.

ఎంజిఎన్ఆర్ఈజిఏ నిధుల విడుదల, అకౌంటింగు, వినియోగాల మీద ఆడిట్ కనుగొన్న అంశాలను ఈ కింద సంగ్రహంగా వివరించడం జరిగింది.

## 5.2 రాష్ట్ర ఉపాధి హామీ నిధి

2008 ఆగష్టులో రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధి హామీ నిధిని ఏర్పాటు చేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధి హామీ నిధి నియమాలు - 2008 ని ప్రకటించింది. అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం విడుదల

చేసిన మొత్తాలు ఈ నిధిలో కూడగడతారు. గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి నేతృత్వం వహించే ఒక మేనేజ్‌మెంట్ కమిటీ ఈ నిధిని నిర్వహిస్తుంది.

## 5.3 ఆర్థిక నిర్వహణ వ్యవస్థ

### 5.3.1 ఏర్పాట్లు

2010 వరకు, జిల్లా స్థాయిలో (జిల్లా వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ - డ్వామా), మండల స్థాయిలో (ఎంపిడీఓ) వేర్వేరు బ్యాంకు అకౌంట్లను నిర్వహించేవారు. మండల, గ్రామ పంచాయితీల స్థాయిల్లో పథకాన్ని అమలు చేసేందుకు డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు నిధులను ఎంపీడీఓలకు ముందస్తుగా విడుదల చేస్తారు. ఈ నిధులను పథకం కోసం తెరిచి, నిర్వహిస్తున్న ప్రత్యేక బ్యాంకు అకౌంట్లలో ఉంచుతారు.

2010 ఫిబ్రవరి 15 నుంచి కేంద్రీకృతంగా ఒక ఎలక్ట్రానిక్ ఫండ్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ (ఈ-ఎఫ్ఎంఎస్) ను ప్రవేశ పెట్టి, దాన్ని ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్‌తో సాఫ్ట్‌వేర్‌లో భాగంగా చేశారు:

- జిల్లాల వారీగా కొన్ని ఎంపిక చేసిన బ్యాంకులను[19] నోడల్ బ్యాంకులుగా గుర్తించారు. ఈ బ్యాంకులతో ఒప్పందాలు కుదుర్చుకుని, అవాంతారాలు లేకుండా నిధులు ఆన్‌లైన్‌లో బదిలీ అయ్యే వెసులుబాటు కల్పించారు.

- రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో నియమితులైన డ్రాయింగ్ ఆఫీసర్లు ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ ద్వారా ఎలక్ట్రానిక్ పే ఆర్డర్లను జారీ చేస్తారు. వాటిని ఫండ్ ట్రాన్స్‌ఫర్ రిక్విజిషన్లుగా (వీటినే ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు అని కూడా అంటారు - ఎఫ్‌టీఆర్ లేదా ఎఫ్‌టీఓ) వర్గీకరిస్తారు. వేతనాల చెల్లింపు విషయంలో స్మార్ట్‌కార్డ్ బ్యాంక్ లేదా చెల్లింపులు పోస్టాఫీసుల ద్వారా జరిగితే హెడ్ పోస్ట్ మాస్టర్‌లకు నిధుల బదిలీ కోసం ఎఫ్‌టీఆర్ లేదా ఎఫ్‌టీఓలను జారీ చేయడం జరుగుతుంది. సామగ్రి సరఫరా విషయంలో నిధులను నేరుగా సరఫరాదారు అకౌంట్లోకి[20] బదిలీచేయడం కోసం ఎఫ్‌టీఆర్ లేదా ఎఫ్‌టీఓలను తయారుచేయడం జరుగుతుంది.

- ఎఫ్‌టీఆర్‌లను కేంద్ర సర్వర్‌కు బదిలీ చేయడం జరుగుతుంది. అక్కడ వివిధ మండలాలకు బ్యాంకుల వారీగా అందిన ఎఫ్‌టీఆర్‌లను క్రోడీకరించి, మానవప్రమేయం లేని విధంగా నోడల్ బ్యాంక్ సర్వర్‌కు పంపించడం జరుగుతుంది. నోడల్ బ్యాంకు జిల్లా స్థాయి అకౌంట్లను నిర్వహిస్తుంది. వీటి ద్వారా డబ్బును వ్యాపార ప్రతినిధులకు[21]/పోస్ట్ ఆఫీసులకు (వేతనాల చెల్లింపుల కోసం), సామగ్రి చెల్లింపుల కోసం సరఫరా దారులకు బదిలీ చేయడం జరుగుతుంది.

### 5.3.2 ఆడిట్ కనుగొన్న అంశాలు

ఎఫ్‌టీఓలను పోల్చిచూసేందుకు, నెలవారీ ఎఫ్‌టీఓల రీకన్సిలియేషన్‌కు, తిరస్కరించిన ఎఫ్‌టీఓలు, ఎఫ్‌టీఓల పరిస్థితి, ఎఫ్‌టీఓల పరివీక్షణ, స్మార్ట్‌కార్డ్‌ల చెల్లింపులు వంటి వాటికి ఈ-ఎఫ్ఎంఎస్‌లో నివేదికలు తయారు చేసుకోవచ్చు. 2012 సెప్టెంబరు 12 నాటికి స్మార్ట్ కార్డ్ జాప్య విశ్లేషణ నివేదికను ఆడిట్ పరీక్షించగా 67774 మంది వేతనార్థులకు సంబంధించిన ₹ 10.56 కోట్లు మూడు నెలలకు పైగా పంపిణీ కాకుండా ఉండిపోయాయని

---

[19] ఎస్‌బీహెచ్, యాక్సిస్ బ్యాంక్, ఆంధ్రాబ్యాంకు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

[20] ఆడిట్ వ్యాఖ్యలు విడిగా ప్రతిబింబించే వర్క్ ఎగ్జిక్యూటింగ్ మెంబర్ల (పనిని అమలు చేస్తున్న సభ్యుల) ను మినహాయించి

[21] ఎంజిఎన్ఆర్ఈజిఏ లబ్ధిదారులకు వేతనాల చెల్లింపులకై ఆర్థిక సేవలను అందించడం కోసం నియమిత బ్యాంకులకు బదులుగా పనిచేస్తున్న సంస్థలు - బిజినెస్ కరస్పాండెంట్‌లు

తెలిసింది. ఇందుకు గల కారణాలు లభ్యం కాలేదు. అదే విధంగా ఎఫ్‌టీఓ రీకన్సిలియేషన్ నివేదికలో ఒక్కొక్క ఎఫ్‌టీఓలో డెబిట్ / క్రెడిట్ వ్యత్యాసాలకు గల కారణాలు లేవు.

పీఓఎస్ యంత్రాల సాయంతో చెల్లించిన వేతనాల తాలూకు సమాచారాన్ని పంచుకునేందుకు బ్యాంకులు ఫిఫో[22] పద్ధతిని అనుసరిస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది (2012 డిసెంబరు). ఐతే, ప్రస్తుతం ఉన్న వ్యవస్థను నిలుపు చేయాలంటూ బ్యాంకులను, సర్వీసు ప్రొవైడర్లను కోరడం జరిగింది. ఎందుకంటే ఈ విధానంలో సమాచారాన్ని మధ్యలో ఎవరైనా తప్పు దారి పట్టించగలిగే విధంగా మానవ ప్రమేయానికి ఇందులో అవకాశముంది. పీఓఎస్ పరికరాలతో క్షేత్రస్థాయిలోనే ఈ-పే ఆర్డర్ల సంఖ్య ఆధారంగా చెల్లింపుల వివరాలను సేకరించాలని, ఆ సమాచారాన్ని వెంటనే ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ సర్వర్‌తో పంచుకోవాలని బ్యాంకులను కోరడం జరిగింది. మానవప్రమేయం ఉన్న బ్యాంకులకు నోటీసులు జారీ చేయడం కూడా జరిగింది. అంతేకాకుండా, మానవప్రమేయం ఉన్న వాటిని గుర్తించి, వాటిని ఆటోమేటిక్ వ్యవస్థలతో మార్పిడి చేసేందుకు ఐటీ ఆడిట్ చేయించాలని కూడా ప్రతిపాదించడమైంది.

ఇంకా, ఆడిట్ పరిశీలనలో ఈ కింది అంశాలు వెల్లడి అయ్యాయి:

- విశాఖపట్నంలోని కోటఉరట్ల మండలం, అనంతపురంలోని రాప్తాడు, బుక్కరాయసముద్రం మండలాల్లో కొన్ని అక్విటెన్సులను పరిశీలించగా వాటిల్లో వాస్తవంగా చెల్లింపులు జరిగిన తేదీల సూచన లేదని, అందువల్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు జారీ చేసిన పే ఆర్డర్లను వీటితో పోల్చి సరిచూసుకునే వీలు ఆడిట్‌కు లేదు.

  బ్యాంకింగ్ కరెస్పాండెంట్ పే ఆర్డర్ అక్విటెన్సుల మీద వాస్తవ తేదీలను పొందుపర్చలేక పోయిన లోపాన్ని గుర్తించడం జరిగిందని, 2012 ఏప్రిల్ నుంచి పేఆర్డర్ల మీద తేదీలను పొందు పర్చాల్సిందిగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజి సేవలందించే సంస్థను కోరడం జరిగిందని తన ప్రతిస్పందనలో (2012 ఆగష్టు) రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

- ఒకే ఒక బ్యాంకు అకౌంటును నిర్వహించాలంటూ ఏపీఆర్ఈజిఎస్ అకౌంటింగ్ కరదీపికలో నిబంధనలు ఉన్నా, అందుకు విరుద్ధంగా రంగారెడ్డి జిల్లా సమన్వయకర్త 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న పలు బ్యాంకుల్లో (యాలాల, కరణకోటే, మొహమ్మదాబాద్), ఇతర మారుమూల ప్రాంతాల్లోని బ్యాంకుల్లో నిధులను ఉంచారు. 2008-09 సంవత్సరాంతానికి ఎస్‌బీహెచ్ బ్యాంకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ బ్రాంచ్ నుంచి జిల్లా కలెక్టరు ఉత్తర్వుల మీద 28 బ్యాంకు బ్రాంచ్‌లకు ₹ 10.80 కోట్లను బదిలీ చేశారు. అందులో ₹ 4.85 కోట్లను 16 పొదుపు ఖాతాలకు, ₹ 5.95 కోట్లను టర్మ్ డిపాజిట్లకు బదిలీ చేశారు. అదేవిధంగా, తన ఎన్ఆర్ఈజిఎస్ ఖాతా నుంచి ₹ 2 కోట్లను మేడ్చల్ ఎస్‌బీహెచ్ ప్రధాన బ్రాంచ్‌కు బదిలీ చేయాలని రంగారెడ్డి జిల్లా సమన్వయకర్త యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సికింద్రాబాదు శాఖను 2009 మార్చి 31 న కోరారు. ముందు/తర్వాతి లావాదేవీలను (అంటే సంబంధిత బ్యాంకు బ్రాంచ్‌లనుంచి ఉపసంహరణలను, వాటిలోకి జమలను) పర్యవేక్షించుకునేందుకు వీలుగా రంగారెడ్డి జిల్లా డ్వామా లెడ్జర్లను కూడా నిర్వహించలేదు.

  "గ్రామాలకు ఆర్థికంగా సహాయకారిగా ఉండేందుకు వీలుగా గ్రామీణ ప్రభుత్వ బ్యాంకులను ప్రోత్సహించడం" కోసం జిల్లా కలెక్టరు ఉత్తర్వుల మేరకు ఈ చర్య తీసుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం తన ప్రతిస్పందనలో (2012 ఆగష్టు) లో తెలిపింది. ఈ-ఎఫ్ఎంఎస్ ను ప్రవేశపెట్టడంతో జిల్లా, మండల స్థాయిల్లో నిధులను డిపాజిట్ల రూపంలో అట్టిపెట్టే ప్రమాదం తొలిగిపోయినట్లేనని కూడా రాష్ట్ర

[22] తొలుత లోపలికి - తొలుత బయటకు (ఫస్ట్ ఇన్ - ఫస్ట్ అవుట్)

ప్రభుత్వం తెలిపింది (2012 ఆగస్టు). ఈ సమాధానం అంగీకార యోగ్యం కాదు. ఎందుకంటే ఈ-ఎఫ్ఎంఎస్‌ను ప్రవేశపెట్టిన తరువాత కూడా రంగారెడ్డి జిల్లా వికారాబాదు పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎస్‌బీహెచ్‌లో ఉన్న తమ పొదుపు ఖాతా నుంచి 2011 మార్చి 31 న ₹ 50 లక్షలను ఉపసంహరించి గ్రామీణ బ్యాంకులో ఉంచారు. ఆడిట్ ఈ విషయాన్ని ఎత్తి చూపిన పిదప ఆ మొత్తాన్ని తిరిగి సాధారణ ఖాతాలో జమ చేశారు. ఐతే, ఆ సాధారణ ఖాతాలో మొత్తాన్ని ఉంచడానికి గల కారణాలను మాత్రం తెలియజేయలేదు.

- నల్గొండ జిల్లా చింతపల్లి మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బ్యాంకు ఖాతాతో బ్యాంకు రీకన్సిలియేషన్ పట్టిక ప్రకారం సరిపోల్చి చూసినప్పుడు 2011 ఆగస్టులో ₹ 34.88 లక్షల మేర తేడా ఉన్నట్లు వెల్లడి అయింది. ఆ మొత్తాన్ని 2012 ఆగస్టు వరకు సరిచేయలేదు.

  2012 జూలై 31 న ₹ 29.04 లక్షలను సరిపోల్చి చూసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఖాతాకు తిరిగి జమ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తన ప్రతిస్పందనలో (2012 ఆగస్టు/ 2013 ఫిబ్రవరి) లో తెలిపింది. ఇంకా ₹ 5.78 లక్షలను సరిపోల్చి చూడడం జరిగిందని వాటిని కూడా ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఖాతాకు తిరిగి జమ చేసే ప్రక్రియ కొనసాగుతోందని కూడా తెల్పింది. ఐతే, వివరాలను మాత్రం ఆడిట్‌కు సమర్పించలేదు.

- రంగారెడ్డి జిల్లా వికారాబాదు ఉద్యానశాఖ అసిస్టెంటు డైరెక్టరుకు వికారాబాదు ఎస్‌బీహెచ్‌లో ఉన్న బ్యాంకు ఖాతాలో 2012 మార్చి 15 నాటికి ₹ 14.74 లక్షల నిల్వ ఉంది. ఇందులో ₹ 9.24 లక్షలు 2011 అక్టోబరు 3 నాటికే ఈ ఖాతాలో ఉండగా, మరో ₹ 5.54 లక్షలను 85 ఎఫ్‌టీఓల ద్వారా ఈ ఖాతాలోకి జమచేశారు. ఈ ఖాతా నుంచి ఈ సమయంలో చెల్లింపులు ₹ 4,492 మాత్రమే.

  క్రమశిక్షణా చర్యలను చేపట్టాలని ఉద్యానశాఖను కోరినట్లు, తీసుకున్న చర్యల సమాచారాన్ని త్వరలోనే తెలియజేస్తామని ప్రభుత్వం తెలిపింది (2012 ఆగస్టు).

## 5.4 వ్యాపార సమన్వయకర్త నమూనా ద్వారా స్మార్ట్ కార్డ్ చెల్లింపులు

### 5.4.1 ఏర్పాట్లు

పలు పైలెట్ ప్రాజెక్టుల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కార్డ్ టెక్నాలజీని వినియోగించుకుంటూ ఎంజిఎన్ఆర్ఈజిఏ వేతనాలు (ఇంకా సామాజిక భద్రత పింఛనులు) చెల్లించేందుకు కొన్ని గుర్తించిన బ్యాంకులతో 2009 నవంబరులో అవగాహనను కుదుర్చుకుంది:

- బ్యాంకులు 'వ్యాపార ప్రతినిధుల'ను ఏర్పాటు చేసుకోవాలి. వారు సాంకేతిక సేవలను అందించే పాత్ర పోషిస్తారు. దానితో పాటే ప్రతి గ్రామపంచాయితీలో బ్యాంకు అకౌంట్లను తెరిపించి, నిర్వహిస్తూ, ప్రజలకు ఆర్థిక సేవలను అందిస్తూ బ్యాంకుల తరఫున బ్యాంకింగ్ ప్రతినిధులుగా కూడా వ్యవహరిస్తారు;
- గ్రామస్థాయిలో లబ్ధిదారులను నమోదు చేసుకుంటారు. లబ్ధిదారుల ఫొటోతో సహా వారి వేలి ముద్రలున్న స్మార్టు కార్డులను వారికి జారీ చేయడం జరుగుతుంది;
- వ్యాపార ప్రతినిధి సంస్థలు గ్రామస్థాయిలో 'వినియోగదారుల సేవా సంస్థల'ను[23] నియమించి, వాటికి శిక్షణ ఇవ్వాలి;

[23] గ్రామస్థాయిలోని వినియోగదారుల సేవాసంస్థలతో వ్యాపార ప్రతినిధుల సంప్రదింపుల కోసం సాధారణంగా మండల స్థాయి సమన్వయకర్తలు ఉంటారు.

- వినియోగదారుల సేవా సంస్థలు పాయింట్ ఆఫ్ సేల్/పాయింట్ ఆఫ్ టెర్మినల్ (పీఓఎస్/పీఓటీ) పరికరాల ద్వారా లబ్ధిదారులకు చెల్లింపులు చేస్తాయి. ఆ పరికరాల్లో వేలిముద్రలను గుర్తించగలిగే సాఫ్ట్‌వేర్, ప్రింటర్, మొబైల్ ఫోన్ వంటివి ఉంటాయి. అకౌంట్లలోని నిల్వల తాజా సమాచారాన్ని బ్యాంకు సర్వర్ నుంచి వినియోగదారుల సేవా సంస్థలు నేరుగా డౌన్‌లోడ్ చేసుకోగలగడం ద్వారా చెల్లింపులు సుగమం అవుతాయి. స్మార్టుకార్డులు, వేలిముద్రల ద్వారా లబ్ధిదారుల సాధికారతను తెలుసుకుంటారు. అత్యవసర సందర్భాల్లో మానవప్రమేయం ఉన్న చెల్లింపులు జరుగుతాయి;

- చెల్లింపులు/వితరణ సమాచారం వినియోగదారుల సేవా సంస్థలు/వ్యాపార ప్రతినిధుల ద్వారా రోజూవారీగా అప్‌లోడ్ అవుతుంది. ఆ విధంగా బ్యాంకుల డేటాబేస్ తాజా అవుతుంది. వితరణలకు సంబంధించిన పురోగతిని బ్యాంకులు ఎలక్ట్రానిక్ రూపంలో ఎంఐఎస్ నివేదికల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతాయి. చెల్లింపులకు సంబంధించిన అక్విటెన్సులను కూడా వినియోగదారుల సేవా సంస్థలు నిర్వహించి, మండల స్థాయిలో నియమిత రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు సమర్పించడం జరుగుతుంది;

- చెల్లించిన మొత్తం మీద రెండు శాతాన్ని సేవా చార్జీలుగా చెల్లించాలి. అందులో ఒక శాతం అక్విటెన్సులు, సంబంధిత రికార్డులను సమర్పించిన తర్వాత చెల్లించడం జరుగుతుంది.

ఐతే, గుర్తించిన గ్రామపంచాయితీలు/మండలాల విషయంలో, పాత ఏర్పాట్ల ప్రకారం చెల్లింపులు పోస్టాఫీసుల ద్వారానే జరుగుతాయి. వీటిలో వ్యాపార ప్రతినిధుల ప్రమేయం ఉండదు.

### 5.4.2 ఆడిట్ కనుగొన్న అంశాలు

రంగారెడ్డి జిల్లా వ్యాపార ప్రతినిధికి (ఫినో - ఫినోటెక్ ఫౌండేషన్) యాక్సిస్ బ్యాంకులో ఉన్న ఖాతా వివరాలను ఆడిట్ పరిశీలించగా 2009 జూలై నాటికి ₹ 2.54 లక్షలు ప్రారంభ నిల్వ కాగా, అది 2010 జూన్ నాటికి ₹ 2 కోట్లకు, 2012 మార్చి నాటికి ₹ 4 కోట్లకు పెరిగింది. దీన్ని బట్టి వ్యాపార ప్రతినిధి గణనీయమైన మొత్తంలో నిల్వను నిర్వహించారని తెలుస్తోంది. లబ్ధిదారులకు వెంటనే వేతనాలు చెల్లించాలన్న లక్ష్యానికి ఇది విరుద్ధం. వివిధ దశల్లో జాప్యపు సమాచారాన్ని సేకరించడం జరుగుతోందని, స్మార్ట్ కార్డ్ బ్యాంక్ ఖాతాకు చెల్లించాల్సిన తేది నుంచి ఐదు రోజుల తర్వాత చెల్లించిన బ్యాంకర్లకు జరిమానా విధించేందుకు వీలుగా పరిహార వ్యవస్థకు రూపకల్పన జరుగుతోందని రాష్ట్ర ప్రభుత్వం తన ప్రతిస్పందనలో తెలిపింది (2012 ఆగష్టు).

అనంతపురం జిల్లాలోని రాప్తాడు మండలంలో 24001 మంది జాబ్‌కార్డ్ హోల్డర్లు ఉండగా, కేవలం 4685 మంది (20 శాతం) వేతనార్థులకు మాత్రమే స్మార్ట్‌కార్డులను జారీ చేయడం జరిగింది. అదేవిధంగా, బుక్కరాయసముద్రం మండలంలో 15811 మంది జాబ్‌కార్డుదారులు ఉండగా, 4586 (29 శాతం) మందికి మాత్రమే స్మార్టు కార్డులను జారీచేశారు.

పూర్తిస్థాయి అక్విటెన్సులు/రికార్డులను సమర్పించిన తరువాత చెల్లించాల్సిన 2 శాతం సేవా కమీషన్‌ను, వాస్తవంగా చెల్లించిన సేవా కమీషన్‌ను పోల్చి చూసిన సమాచారాన్ని ఆడిట్‌కు సమర్పించలేదు. ఆడిట్ పరిశీలనను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తూ, వినియోగదారుల సేవా సంస్థల ఎంపికలో కొన్ని స్థానిక సమస్యల వల్ల స్మార్టు కార్డుల నమోదు తగ్గి ఉండవచ్చని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది (2013 ఫిబ్రవరి).

## 5.5 రాష్ట్ర వాటా విడుదల

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ వాటాను 10 శాతంగా నిర్ధారించడం జరిగింది (మిగతా 90 శాతం కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తుంది). అంతేగాకుండా కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసిన 15 రోజులలోగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను విడుదల చేయాలని

గ్రామీణ మంత్రిత్వ శాఖ కార్య నిర్వహాక మార్గదర్శక సూత్రాలు నిర్దేశిస్తున్నాయి. ఐతే 2009-10 నుంచి 2011-12 మధ్యకాలంలో చాలా సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసిన 15 రోజులలోగా రాష్ట్ర ప్రభుత్వం విడుదలలు లేవని ఆడిట్ పరిశీలనలో వెల్లడైంది. పైపెచ్చు 2009-10 నుంచి 2010-11 మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదలలో తగ్గుదల ఉండగా, ఈ మూడేళ్లలో (2009-10 నుంచి 2011-12) విడుదల తగ్గుదల మొత్తం ₹ 35.78 కోట్లు. వివరాలను సంగ్రహంగా ఈ కింద ఇవ్వడం జరిగింది:

*పట్టిక 4 - కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ వాటాల విడుదలలు*

(₹ కోట్లలో)

| సంవత్సరం | కేంద్రప్రభుత్వ విడుదల | | రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన సరివాటా (10 శాతం) | రాష్ట్రప్రభుత్వం నివేదించిన వాస్తవ విడుదల | | తగ్గుదల (-) / ఎక్కువ (+) |
|---|---|---|---|---|---|---|
| | విడుదల చేసిన తేది | మొత్తం | | విడుదల చేసిన తేది | మొత్తం | |
| 2009-10 | 01.05.09 | 914.38 | 101.60 | 17.04.09 | 3.78 | |
| | 14.07.09 | 50.00 | 5.55 | 17.04.09 | 6.63 | |
| | 28.07.09 | 453.77 | 50.42 | 17.04.09 | 3.07 | |
| | 06.08.09 | 413.95 | 46.00 | 23.04.09 | 42.82 | |
| | 16.09.09 | 151.21 | 16.80 | 02.05.09 | 8.64 | |
| | 07.12.09 | 1318.95 | 146.55 | 15.05.09 | 7.56 | |
| | 11.03.10 | 479.33 | 53.25 | 15.05.09 | 2.35 | |
| | | | | 03.07.09 | 75.00 | |
| | | | | 05.11.09 | 82.57 | |
| | | | | 16.12.09 | 43.96 | |
| | | | | 23.03.10 | 1.43 | |
| | | మొత్తం | **420.17** | | **277.81** | **(-)142.36** |
| 2010-11 | 15.04.10 | 1012.43 | 112.49 | 20.05.10 | 163.96 | |
| | 04.06.10 | 1118.91 | 124.32 | 03.06.10 | 165.75 | |
| | 04.08.10 | 1730.00 | 192.22 | 17.07.10 | 126.65 | |
| | 20.01.11 | 3556.73 | 395.19 | 18.09.10 | 12.69 | |
| | | మొత్తం | **824.22** | | **469.05** | **(-)355.17** |
| 2011-12 | 10.06.11 | 460.84 | 51.20 | 13.05.11 | 395.19 | |
| | 14.03.12 | 814.73 | 90.53 | 16.08.11 | 179.53 | |
| | 15.03.12 | 202.00 | 22.44 | 16.09.11 | 51.20 | |
| | | మొత్తం | **164.17** | | **625.92** | **(+)461.75** |
| | | పూర్తి మొత్తం | **1408.56** | | **1372.78** | **(-) 35.78** |

*మూలం: కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన వినియోగ ధ్రువపత్రాలు*

2007-08 నుంచి 2012-13 మధ్యకాలంలో అవసరానికి మించే విడుదల చేశామని, ఐతే 15 రోజులకు మించి జాప్యం ఉందని రాష్ట్ర ప్రభుత్వం తన ప్రతిస్పందనలో తెల్పింది (2012 ఆగస్టు). ఆడిట్ ఈ ప్రతిస్పందనను పరిగణిస్తోంది కానీ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఏడాదిలోనే రాష్ట్ర వాటా కూడా విడుదల కావాలి తప్ప అన్ని సంవత్సరాల మొత్తం విడుదలను ప్రాతిపదికగా తీసుకోకూడదు.

## 5.6 ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక్కో కుటుంబానికి 100 మించిన మానవ పనిదినాల మూల్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించడం

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి వారి కోరిక మేరకు ఒక ఆర్థిక సంవత్సరంలో నైపుణ్యంతో సంబంధం లేని కూలీ పనిని 100 రోజులకు తగ్గకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని చట్టం హామీ ఇస్తోంది. ఐతే, ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజులకు మించి ఉపాధి కల్పించే స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది కానీ 100 రోజులకు మించిన పనిదినాల మూల్యాన్ని మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి తప్ప కేంద్ర ప్రభుత్వం కాదు.

ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ నుంచి నాలుగు జిల్లాల (రంగారెడ్డి, నల్గొండ, అనంతపురం, విజయనగరం) ఎలక్ట్రానిక్ డేటాను ఆడిట్ విశ్లేషించగా ఈ కిందివి వెల్లడి అయ్యాయి:

*పట్టిక 5 - ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక కుటుంబానికి 100 రోజులకు మించిన మానవ పనిదినాలు*

| ఏడాది | కుటుంబాలు | వాస్తవ పని దినాలు | అర్హమైన పని దినాలు | అధికమైన పనిదినాలు |
|---|---|---|---|---|
| **2009-10** | 2,88,725 | 4,68,59,080 | 2,88,72,500 | 1,79,86,580 |
| **2010-11** | 2,25,823 | 3,26,79,181 | 2,25,82,300 | 1,00,96,881 |
| **2011-12** | 2,70,422 | 4,22,44,771 | 2,70,42,200 | 1,52,02,571 |
| మొత్తం | 7,84,970 | 12,17,83,032 | 7,84,97,000 | 4,32,86,032 |

*మూలం: డిపార్టుమెంటు అందించిన సమాచార విశ్లేషణ*

జిల్లాల వారీ వివరాలు ***అనుబంధం - 2*** లో ఉన్నాయి.

₹ 60 సగటు వేతన రేటు చొప్పున పరిగణిస్తే నాలుగు జిల్లాల్లోనే చట్ట ప్రకారం కల్పించాల్సిన దానికి మించి కల్పించిన 4.33 కోట్ల అధిక మానవ పని దినాలకుగాను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తం ₹ 259.72 కోట్లు.

దీనికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్పందిస్తూ (2012 ఆగష్టు), నిర్ధారిత 25 శాతం సామగ్రి మూల్యం, నైపుణ్యం గల/పాక్షికంగా నైపుణ్యం కల పనుల వేతనాలతోపాటు 100 శాతం నిరుద్యోగ భృతిలకు మించి రాష్ట్ర ప్రభుత్వం భరించిన వాటాను ₹ 1,226.50 కోట్లుగా లెక్కించడం జరిగిందని, 100 రోజులకు మించిన ఈ మానవ పనిదినాల మూల్యాన్ని ఈ అధిక వాటా నుంచి సర్దుబాటు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపింది.

## 5.7 పోస్టాఫీసులకు ఇచ్చిన అడ్వాన్సులు సర్దుబాటు కాలేదు

పోస్టల్ డిపార్టుమెంటుతో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న అవగాహన ప్రకారం, వేతనార్థుల అకౌంటుకు ₹ 50 చొప్పున రాష్ట్రప్రభుత్వం అడ్వాన్సుగా ఇచ్చింది. దీన్ని ₹ 10 చొప్పున ఐదు వాయిదాల్లో వేతన చెల్లింపుల నుంచి సర్దుబాటు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సర్దుబాటు వివరాల ప్రకారం రాష్ట్రం మొత్తం మీద సంబంధిత హెడ్ పోస్టాఫీసులు ఇంకా ₹ 40.89 కోట్లను సర్దుబాటు చేయాల్సి ఉండగా, 2011 మార్చి నాటికి సర్దుబాటు చేయాల్సిన మొత్తం ₹ 27.59 కోట్లు. హెడ్ పోస్టాఫీసుల నుంచి వినియోగ ధ్రువపత్రాలు అందిన తరువాత ఈ మొత్తాన్ని పోస్టాఫీసుల నుంచి కానీ వేతనార్థుల నుంచి కానీ తిరిగి వసూలు చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయం.

## 5.8 జిల్లా స్థాయి ఆడిట్ నివేదికలు

డ్వామా-పీడీ నిర్వహించే జిల్లా స్థాయి అకౌంట్లను ఆడిట్ పరిశీలించగా వాటిల్లో పీడీ డ్వామా తాలూకు ఆదాయ వ్యయాలు మాత్రమే ఉన్నాయని, పథకాన్ని అమలు చేస్తున్న ఇతర సంస్థల తాలూకు లావాదేవీలు అందులో లేవని వెల్లడి అయింది. జిల్లా స్థాయి అకౌంట్ల మీద ఆడిట్ నివేదికలు సమగ్రంగా లేకుండా వివిధ సంస్థలకు అంటే డ్వామా, ఐటిడిఏ వగైరాల వంటి వాటికి విడి విడిగా అకౌంట్లు, ఆడిట్ నివేదికలు ఉన్నాయి. జిల్లా స్థాయిలో పీడీ-డ్వామా నిర్వహించే అకౌంట్లు, వాటి మీద ఇచ్చే ఆడిట్ నివేదికలు పంచాయితీరాజ్ సంస్థలు లేదా అమలు చేస్తున్న ఇతర సంస్థల అన్ని లావాదేవీలను కలుపుకుని సమగ్రంగా ఉండాలి.

రాష్ట్ర ప్రభుత్వం ఆడిట్ సిఫార్సును అంగీకరించి (2012 ఆగష్టు), 2011-12 నుంచి చట్టబద్ధంగా తయారు చేయాల్సిన ఆడిట్ నివేదికలను క్రోడీకరించి జిల్లాస్థాయిలో సమగ్రంగా ఇస్తామని సూచించింది.

## 5.9 ఇతర అంశాలు

అంతేకాకుండా, ఆడిట్ పరిశీలనలో ఇంకా ఈ కిందివి వెల్లడి అయ్యాయి:

- రాష్ట్ర ప్రతిపాదిత పథకమైన ఇందిర జలప్రభ కార్యక్రమం ప్రారంభం కోసం 2011 అక్టోబరులో ముఖ్యమంత్రి సందర్శన కోసం అనంతపురం పీడీ-డ్వామా ఎంజిఎన్ఆర్ఈజిఏ నిధుల నుంచి ₹ 66.95 లక్షలను ఖర్చు చేశారు. ఈ ఖర్చు పబ్లిసిటీ, ఇందిర జలప్రభ కార్యక్రమాన్ని దీనితో మేళవించినట్లు లబ్ధి దారుల్లో అవగాహన పెంపొందించడం కోసం అని, కనుక ఎంజిఎన్ఆర్ఈజిఏ కార్యక్రమం నిధులనుంచి ఖర్చు చేసామనీ, ఇందులో నిధుల దారిమళ్లింపు లేదని ప్రభుత్వం తెలిపింది (2013 ఫిబ్రవరి). పైన పేర్కొన్న ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమం కనుక ఎంజిఎన్ఆర్ఈజిఏ కార్యక్రమ నిధుల నుంచి ఖర్చు చేయకూడదు కాబట్టి ప్రభుత్వ సమాధానం అంగీకారం కాదు.

- గతంలోని పథకాలైన జాతీయ పనికి ఆహారం పథకం, సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజనలను ఈ పథకం ప్రారంభమైన నాటి నుంచే ఈ పథకంలో కలిపినా అనంతపురం పీడీ-డ్వామా జాతీయ పనికి ఆహారం పథకం నిధుల్లో ₹ 54.67 లక్షలను బదిలీ చేయలేదు. ఆడిట్ పరిశీలనను ప్రభుత్వం అంగీకరిస్తూ ఎన్ఎఫ్ఎఫ్‌డబ్ల్యుపి నిధులకు సంబంధించిన మొత్తాలు సంబంధితుల వద్ద నుంచి తిరిగి వసూలు చేస్తామని తెలిపింది (2013 ఫిబ్రవరి).

- విశాఖపట్నం ఐటిడీఏ-పీడీకి జిల్లా సమన్వయకర్త నుంచి అందిన ధనం మీద ప్రాప్తించిన వడ్డీని (₹ 3.93 లక్షలు) తిరిగి జమ చేయలేదు. ఆ విధంగానే జమ చేయాలంటూ జిల్లా కలెక్టరుకు ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది (2012 ఆగష్టు).

# 6 కుటుంబాల నమోదు, జాబ్‌కార్డుల జారీ

## 6.1 నిర్దేశిత విధానాలు

కుటుంబాల నమోదు, జాబ్‌కార్డుల జారీ విషయమై ఎంజిఎన్ఆర్ఈజిఏ కార్యనిర్వాహక మార్గదర్శకసూత్రాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సమగ్రవిధానం ఈ కింది విధంగా ఉంది:

- తన కుటుంబంలోని సభ్యుల తరఫున ఆ కుటుంబంలోని వయోజనులెవరైనా తమ కుటుంబాన్ని నమోదు చేసుకుని జాబ్‌కార్డ్ జారీ చేయాలంటూ తాము నివసిస్తున్న పరిధికి సంబంధించిన గ్రామ పంచాయితీకి దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకోసం ముద్రిత దరఖాస్తునుగానీ, తెల్లకాగితాన్ని కాని ఉపయోగించవచ్చు. దరఖాస్తులో వయోజన సభ్యుల పేర్లు, వారి వయస్సు, కులం/తెగ, చిరునామా వివరాలు ఉండాలి.

- పంచాయితీ కార్యదర్శి ఈ దరఖాస్తులను అందుకుని తేదీతో సహా రసీదును జారీ చేస్తారు. ఈ వివరాలను ఈజీఎస్ రిజిస్ట్రేషన్‌లో, జాబ్‌కార్డ్ రిజిస్టరులో నమోదు చేస్తారు. విచారణ చేసుకున్న తర్వాత, జాబ్ కార్డ్ జారీ చేసేందుకు కార్యక్రమ అధికారికి సిఫార్సు చేస్తారు.

- జారీ అయిన జాబ్‌కార్డ్‌ల వివరాలను ఈజీఎస్ జాబ్‌కార్డ్ రిజిస్టర్‌లో పంచాయితీ కార్యదర్శి నిర్వహిస్తారు. జాబ్‌కార్డ్ జారీ చేసిన నాటి నుండి మూడు నెలలలోగా కుటుంబంలోని వయోజన సభ్యుల ఉమ్మడి ఫొటోను జాబ్‌కార్డ్ మీద అంటించాలి.

- ఆర్థిక సంవత్సరం ఆరంభంలో కానీ, అవసరమైనప్పుడుగానీ పనిని కోరుతున్న యోగ్య సభ్యుల పేర్లను చేర్చవచ్చు లేదా తొలగించవచ్చు. తాజా జాబితాను కార్యక్రమ అధికారికి పంపించాలి.

- వేతనాల చెల్లింపు సమయంలో పంచాయితీ కార్యదర్శిగానీ, క్షేత్రసహాయకుడుగానీ కుటుంబ జాబ్‌కార్డ్‌ను తాజా (అప్‌డేట్) చేయాలి. కల్పించిన వేతన పని దినాలు, పనివారికి చెల్లించిన వేతనాలు ఈ జాబ్‌కార్డ్‌లో ప్రతిబింబించాలి.

కుటుంబాల నమోదు, జాబ్‌కార్డుల జారీ ప్రక్రియలో ఆడిట్ కనుగొన్న ప్రధాన అంశాలను ఈ కింద వివరించడం జరిగింది.

## 6.2 కుటుంబాల నమోదు, జాబ్ కార్డులను జారీ చేయడం / అప్‌డేట్ చేయడం

2012 మార్చి నాటికి రాష్ట్రం మొత్తం మీద 291.88 లక్షల మంది వ్యక్తులకు సంబంధించి 124.24 లక్షల కుటుంబాలకు జాబ్ కార్డులను జారీ చేయడం జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం మొత్తం జనాభా 846.66 లక్షలలో ఇది 35 శాతం. మచ్చుకు తనిఖీ చేసిన ఆరు జిల్లాల్లో 2012 మార్చి నాటికి 84.05 లక్షల మంది వ్యక్తులకు సంబంధించి 35.19 లక్షల కుటుంబాలకు జాబ్ కార్డులు జారీ అయ్యాయి.

18 అంకెలు గల ఒక విశిష్ఠ నమోదు సంఖ్యను (ఇందులో జిల్లా, అసెంబ్లీ, మండలం, గ్రామపంచాయితీ, రెవెన్యూ గ్రామం, ఆవాసప్రాంతాలకు కోడ్‌లు ఉంటాయి) ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ ద్వారా కేటాయిస్తారు. ఈ సంఖ్యను ఏ టర్మినల్ నుంచి అయినా వెలికి తీయవచ్చు లేదా చూడవచ్చు.

## 6.3 అనవసరంగా పెద్ద కుటుంబాలుగా నమోదైన వాటిని విడి కుటుంబాలుగా వేరుచేయలేదు

గ్రామీణ మంత్రిత్వ శాఖ జారీ చేసిన కార్యనిర్వహక మార్గదర్శక సూత్రాలు - 2008 ప్రకారం.... 'ఒక కుటుంబం అంటే తల్లి, తండ్రి, పిల్లలు. కుటుంబ పెద్ద మీద పూర్తిగా గానీ, గణనీయంగా గానీ ఆధారపడిన వ్యక్తి ఎవరైనా కూడా అందులో ఉండవచ్చు'.

మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలకు సంబంధించిన ఎలక్ట్రానిక డేటాను విశ్లేషించగా మరీ పెద్ద కుటుంబాలు (20 లేదా అంత కంటే ఎక్కువ మంది సభ్యులున్న కుటుంబాలు), పెద్ద కుటుంబాలు (10 నుంచి 19 మంది సభ్యులున్న కుటుంబాలు) ఉన్నట్లు వెల్లడైంది. వివరాలు సంగ్రహం ఇలా ఉంది:

*పట్టిక 6 - "పెద్ద" కుటుంబాలు*

| కుటుంబ పరిమాణం | రంగారెడ్డి | అనంతపురం | విజయనగరం | నల్గొండ |
|---|---|---|---|---|
| | కుటుంబాల సంఖ్య | | | |
| 20 లేదా అంతకన్న ఎక్కువ మంది సభ్యులు | 40 | 6 | 8 | 10 |
| 10 లేదా అంతకన్న ఎక్కువ, కానీ 20 కన్న తక్కువ మంది సభ్యులు | 751 | 420 | 407 | 804 |
| గరిష్ట కుటుంబ పరిమాణం | 65 | 30 | 39 | 28 |

*మూలం: డిపార్టుమెంటు అందజేసిన సమాచార విశ్లేషణ*

పై ఉదంతాల్లోని కుటుంబాలను సరిగ్గా విడి కుటుంబాలుగా విభజించలేదని స్పష్టమౌతోంది. దీని మూలంగా కుటుంబానికి ఏడాదిలో 100 రోజుల పని అనే చట్టబద్ధమైన హక్కు మీద ప్రతికూల ప్రభావం పడింది. మరోవైపు, ఈ పెద్ద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఏటేటా100 రోజులకు మించి పనిని కల్పించి, అదనపు భారాన్ని సరికాని రీతిలో తన మీద వేసుకుంది.

కార్యక్రమం తొలిదశలో విడికుటుంబాలను కూడా పెద్ద కుటుంబాల్లో భాగంగా పరిగణించి జాబ్‌కార్డ్‌లను జారీ చేయడం జరిగిందని, ఫీడ్ బ్యాక్ వచ్చిన తరువాత జాబ్‌కార్డ్‌లను విభజించే విధానానికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది (2012 డిసెంబరు / 2013 ఫిబ్రవరి). పెద్ద కుటుంబాల జాబ్ కార్డులను విడి కుటుంబాలజాబ్ కార్డులుగా విభజించే పని మీద ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ఈ ఆర్థిక సంవత్సరం (2012-13) చివరకు ఆ పని పూర్తి అవుతుందని కూడా తెలిపింది.

## 6.4 జాబ్‌కార్డ్ దరఖాస్తు రిజిష్టరు, జాబ్ కార్డుల జారీ

మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లో ఆడిట్ పరిశీలనలో ఈ కింది అంశాలు వెల్లడి అయ్యాయి:

- జాబ్ కార్డ్ రిజిష్టర్లను మండల స్థాయిలో నిర్వహిస్తుండగా, గ్రామ పంచాయితీ స్థాయిలో సంబంధిత రిజిష్టర్లను నిర్వహించడం లేదు.
- రంగారెడ్డి జిల్లాలోని యాలాల, యాచారం మండలాల గ్రామ పంచాయితీల్లో జాబ్ కార్డు దరఖాస్తు రిజిష్టర్లను/ఫైళ్లను నిర్వహించలేదు.
- విజయనగరం జిల్లాలో మచ్చుకు తనిఖీ చేసిన గ్రామపంచాయితీల్లోని ఏడు ఉదంతాల్లో జాబ్ కార్డులు జారీ చేయలేదంటూ ఫిర్యాదులున్నట్లు పీడీ-డ్వామా తెలిపారు. ఈ ఫిర్యాదులను పరిష్కరించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ధ్రువీకరణ సంతకాలు లేవు. మచ్చుకు తనిఖీ చేసిన మండలాల్లో జాబ్ కార్డుల రిజిష్టరును నిర్వహించినా, దరఖాస్తు తేదీ, జాబ్‌కార్డు జారీ చేసిన తేదీల వివరాలను జాబ్‌కార్డు రిజిష్టరులో రాసుకోలేదు.

- కర్నూలు జిల్లా కృష్ణగిరి, తుగ్గలి మండలాల్లో లబ్ధిదారులకు జాబ్‌కార్డుల సంఖ్యలను తెలియజేసినా, ముద్రణ సమస్యలు వంటి వాటి వల్ల పలు కేసుల్లో జాబ్ కార్డులను ఇవ్వలేదు. లబ్ధిదారుల సర్వేలో కూడా ఈ విషయం రూఢి అయింది. చాలా కేసుల్లో ఫోటోలు చాలా పాతవి. విడికార్డులు ఇచ్చిన వాటిలో పిల్లల ఫోటోలు కూడా ఇందులో ఉన్నాయి. 2011 ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నలుగురు వయోజన సభ్యులకు మించి ఉన్న జాబ్ కార్డులను సమీక్షించలేదు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్పందిస్తూ (2012 ఆగష్టు) జాబ్‌కార్డ్ రిజిష్టర్ల నిర్వహణ అంశంపై దృష్టి సారిస్తామనీ, విజయనగరం జిల్లాలో జాబ్‌కార్డ్‌లను జారీ చేయడం జరిగిందని తెలిపింది. ఈ విషయాన్ని భవిష్యత్ ఆడిట్‌లలో పరిశీలించడం జరుగుతుంది.

### 6.5 జాబ్ కార్డుల మీద ఫొటోలను అంటించడం

మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలో లబ్ధిదారులను ఆడిట్ బృందాలు సర్వే చేయగా జాబ్‌కార్డుల మీద ఫొటోలు అంటించే విషయమై ఈ కింది అంశాలు వెల్లడి అయ్యాయి.

జాబ్ కార్డుల జారీ ప్రక్రియలో భాగంగా ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ సాఫ్ట్‌వేర్ కుటుంబాల ఫొటోలను సేకరించదు.

డిజిటల్ ఫొటోగ్రాఫులను అంటించే బయోమెట్రిక్ స్మార్ట్ కార్డు విధానం ద్వారా ఫొటోగ్రాఫుల సమస్య పరిష్కారమైనట్లేనని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది (2012 ఆగష్టు/2013 ఫిబ్రవరి). ప్రస్తుతం, పాత జాబ్ కార్డుల స్థానే ఫొటోలతో కూడిన వ్యక్తిగత ఫొటోలతో కొత్త జాబ్ కార్డులను జారీ చేయడం జరుగుతోంది.

*పట్టిక 7 - జాబ్ కార్డుల మీద ఫొటోలను అతికించకపోవడం*

| జిల్లా | ఆడిట్ తనిఖీ చేసిన జాబ్ కార్డులలో ఫొటోలు లేని వాటి శాతం |
|---|---|
| నల్గొండ | 33 |
| రంగారెడ్డి | 40 |
| కర్నూలు | 61 |
| అనంతపురం | 35 |
| విశాఖపట్నం | 38 |
| విజయనగరం | 25 |

*మూలం: లబ్ధిదారుల సర్వే*

### 6.6 పనుల వివరాలతో జాబ్ కార్డులను అప్‌డేట్ చేయడం

మచ్చుకు తనిఖీ చేసిన అన్ని జిల్లాల్లో, మండలాల్లో జాబ్ కార్డులు సమగ్రంగా లేవని, దరఖాస్తు వివరాలు, కేటాయించిన పని, చేసిన పని వంటి వివరాలతో వాటిని అప్‌డేట్ చేయడం లేదని, అడపాదడపా మాత్రమే ఎంట్రీలను వేస్తున్నారని ఆడిట్ పరిశీలనలో వెల్లడి అయింది. 2011-12 లో, రాష్ట్రంలోని 291.88 లక్షల మంది వ్యక్తులకు సంబంధించిన 50.06 లక్షల కుటుంబాలకు 3034.48 లక్షల మానవ పనిదినాల మేర ఉన్న లావాదేవీలను దృష్టిలో ఉంచుకుంటే అందుబాటులో ఉన్న సిబ్బంది / కాంట్రాక్టు కుదుర్చుకున్న సంస్థల సిబ్బందితో జాబ్‌కార్డ్‌లలో సమాచారాన్ని అప్‌డేట్ చేయించడం సందేహాస్పదమే.

జాబ్‌కార్డులకు సంబంధించి ఆడిట్ పరిశీలనల మీద చర్యలు తీసుకోవాలంటూ తగిన ఆదేశాలు 2012 జూలైలో జారీ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం బదులిచ్చింది (2012 ఆగష్టు).

## 6.7 లబ్ధిదారుల సర్వేలో కనుగొన్న అంశాలు

కుటుంబాల నమోదు, జాబ్ కార్డ్ల జారీ విషయంలో లబ్ధిదారుల ప్రతిస్పందనలను ఈ కింద సంగ్రహంగా ఇవ్వడం జరిగింది:

| ప్రమాణం | ప్రతిస్పందన |
|---|---|
| రిజస్ట్రేషన్ కోసం అభ్యర్థన | నమోదు కోసం మౌఖిక అభ్యర్థనలను స్వీకరించారని 72 శాతం మంది తెలిపారు; రాతపూర్వకమైన అభ్యర్థనలు ఇచ్చామని 28 శాతం మంది తెలిపారు. వీరిలో 34 శాతం మంది తమకు రసీదు ఇచ్చారని తెలిపారు. |
| ఏడాది పొడువునా రిజిస్ట్రేషన్ ప్రక్రియకు వీలుండడం | ఏడాది పొడువునా రిజస్ట్రేషన్ ప్రక్రియకు వీలు ఉందని 72 శాతం మంది తెలిపారు. |
| జాబ్‌కార్డుల అందుకోవడం | జాబ్ కార్డ్ అందలేదని 3 శాతం (47 మంది లబ్ధిదారులు) తెలిపారు; 15 రోజుల లోగా అందిందని 72 శాతం మంది తెలిపారు; 15 రోజుల నుంచి 4 నెలలలోగా అందిందని 7 శాతం మంది చెప్పారు; 18 శాతం మంది ప్రతిస్పందిచలేదు. జాబ్‌కార్డ్ కోసం ₹ 30 చెల్లించినట్లు ఒక లబ్ధిదారుడు తెలిపారు. |
| లబ్ధిదారుల వద్ద జాబ్‌కార్డులు | 94 శాతం మంది జాబ్‌కార్డులను చూపించగలిగారు; 6 శాతం మంది జాబ్ కార్డు పోయిందని లేదా దొరకడం లేదని చెప్పారు లేదా జాబ్‌కార్డులను చూపించలేక పోయారు. సర్పంచ్/మేట్/క్షేత్ర సహాయకుల వద్దనే ఉందని కేవలం 6 మంది లబ్ధిదారులు తెలిపారు. |
| జాబ్‌కార్డుల మీద ఫొటోలు | ఆడిట్ బృందానికి జాబ్ కార్డులు చూపించగలిగిన వారిలో 38 శాతం మంది తమ జాబ్ కార్డుల మీద ఫొటోలు లేవని తెలిపారు. వ్యక్తిగతమైన ఫొటోలు ఉన్నట్లు 6 శాతం మంది తెలిపారు. ఉమ్మడి ఫొటోలు ఉన్నట్లు 55 శాతం మంది తెలిపారు; 1 శాతం మంది ప్రతిస్పందించలేదు. |
| జాబ్‌కార్డుల్లో తేడాలు | ఆడిట్ బృందానికి సమర్పించిన జాబ్ కార్డులలో ఈ కింది లోపాలు గమనించడం జరిగింది.<br>• చెల్లింపులకు సంబంధించిన ఎంట్రీలలో తేడాలు ఉన్నట్లు 69 శాతం మంది చెప్పారు. 31 శాతం మంది లేదని చెప్పారు.<br>• చేసిన పనికి సంబంధించి ఎంట్రీలలో తేడాలున్నాయని 67 శాతం మంది చెప్పారు. లేవని 33 శాతం మంది తెలిపారు.<br>• జాబ్‌కార్డులో సంతకాలు ఉండాల్సిన చోట ఖాళీలు ఉన్నట్లు 75 శాతం మంది తెలిపారు. లేవని 25 శాతం మంది చెప్పారు. |

# 7 ఉపాధి - వేతనాలు

## 7.1 నిర్దేశిత విధానాలు / అవసరాలు

ఈ చట్టం, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జారీ చేసిన కార్యనిర్వాహక మార్గదర్శకసూత్రాలు ఈ కింది అంశాలను నిర్దేశించడం జరిగింది:

- నమోదైన కుటుంబాలలోని వయోజన సభ్యులు (కనీసం 14 రోజుల పాటు నిరవధికంగా పని కావాలంటూ) పని కోసం గ్రామ పంచాయితీకి రాతపూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు అందినట్లు దరఖాస్తు దారునికి తేదీతో కూడిన రసీదు ఇవ్వాలి. ఏడాదికి ఒక కుటుంబానికి ఉండే 100 రోజుల పని దినాలను ఆ కుటుంబంలోని వయోజన సభ్యుల మధ్య పంచుకోవచ్చు.
- పనికోసం దరఖాస్తు అందిన నాటి నుండి 15 రోజులలోగా నమోదు అయిన కుటుంబాలలోని వేతనార్థులకు పనిని కల్పించాలి. అలా కల్పించలేకపోతే నిరుద్యోగ భృతికి వారు అర్హులౌతారు. పని కోసం అభ్యర్థించిన దరఖాస్తుదారులకు అనుమతించదగిన ఏ పనినైనా చేయాలంటూ నిర్దేశించే వీలు కార్యక్రమాధికారికి, గ్రామపంచాయితీకి ఉంది.
- పనిని కేటాయించిన తరువాత దరఖాస్తుదారునికి గ్రామపంచాయితీ/కార్యక్రమాధికారి ఒక లేఖ ద్వారా తెలియజేస్తారు. ఆ మేరకు గ్రామ పంచాయితీ వద్ద లేదా కార్యక్రమాధికారి కార్యాలయం వద్ద బహిరంగంగా ఒక నోటీసును ప్రదర్శింపజేస్తారు.
- నమోదు చేసుకుని, ఈ పథకం కింద పనిని అభ్యర్థించిన లబ్ధిదారుల్లో కనీసం మూడో వంతు మంది మహిళలు ఉండేలా వారికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- ఏడు గంటల పాటు పని చేసే వ్యక్తి మామూలుగా సంపాదించే మొత్తానికి సమానంగా ఉండేట్లు నైపుణ్యం అవసరం లేని పని వేతనం రేట్లు ఉండాలి.
- పనివారికి వారానికి ఒకసారి చెల్లింపులు జరపాలి. ఏదైనా పక్షం రోజుల్లోగా చెల్లింపులు జరిగిపోవాలి. వేతన చెల్లింపులో జాప్యం ఉంటే వేతన చెల్లింపు చట్టం - 1936 నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించాల్సి ఉంటుంది.

పనికి దరఖాస్తులు, పని కేటాయింపు, వేతనాల చెల్లింపు/నిరుద్యోగ భృతి మొదలైన అంశాల మీద ఆడిట్ కనుగొన్న అంశాలను ఈ కింద సూచించడం జరిగింది.

## 7.2 పనికి దరఖాస్తులు

పనికి దరఖాస్తులు లేవని, జాబ్ కార్డులో గానీ, ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ వెబ్‌సైట్‌లో గానీ దరఖాస్తుల వివరాలు లేవని ఆడిట్ పరిశీలనలో వెల్లడి అయింది. ***ఎంఐఎస్‌లో పని కేటాయింపు సంఖ్యకు సమానమైన సంఖ్యనే పనికి దరఖాస్తు సంఖ్యగా చూపుతున్నారు.*** దరఖాస్తులను మౌఖికం రూపంలోనే సమర్పించారని మండల స్థాయి అధికారులు (సర్వేలో లబ్ధిదారులు కూడా) తెలిపారు. కొన్ని అరుదైన కేసుల్లో (కర్నూలు, విజయనగరం జిల్లాలు) పని కోసం దరఖాస్తులు ఇబ్బందుల రిజిస్టర్లో పొందుపరిచి ఉన్నాయి. అంటే వీటికి పనిని కేటాయించనట్లే లెక్క.

పని కోసం దరఖాస్తులు లేని కారణంగా, దరఖాస్తులు అందినట్లు తేదీతో ఉన్న రశీదులు, పనివారు డిమాండు చేసిన 15 రోజుల్లోగానే పనిని కేటాయించాలన్న చట్టపరమైన నిబంధన పాటింపులను ధ్రువీకరించడం వీలుపడలేదు. ఈ పత్రాలు లేని కారణంగా నిర్ధారిత 15 రోజుల్లోగా పనిని కేటాయించలేకపోతే నిరుద్యోగ భృతికి ఏర్పడే అర్హతను ధ్రువీకరించడం కూడా వీలుపడలేదు.

ఒక ఏడాదిలో వేతనార్థి పనిని కోరే వివరాలను సేకరించేందుకుగాను ప్రతి వేతనార్థికి సంబంధించిన పని ఉపాధి ప్రణాళి కకు రూపకల్పన చేయడం జరిగిందని, ఈ ప్రణాళిక ఆధారంగానే పనులను కేటాయించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్పందన (2012 ఆగష్టు)లో తెలిపింది. పైగా, 2012 అక్టోబరు 2 నుంచి మొబైల్ అప్లికేషన్ ద్వారా ఎలక్ట్రానిక్ రూపంలోనూ, వాస్తవంగానూ పనికి డిమాండును సేకరించేందుకు ఒక వ్యవస్థను అమలుచేస్తున్నారు.

***2012 డిసెంబరు నాటికి ఉన్న ఎంఐఎస్ నివేదికలను పరిశీలించగా పని కోసం డిమాండ్‌ను సేకరించడం జరుగుతోందని, దాన్ని ఎంఐఎస్ ద్వారా నివేదించడం జరుగుతోందని, ఇది కేటాయించిన పని కంటే భిన్నమైందని వెల్లడైంది.***

అంతేగాకుండా, ఆడిట్ పరిశీలనలో ఈ కింది విషయాలు కూడా వెల్లడయ్యాయి:

- విశాఖపట్నం జిల్లాలోని కోటఉరట్ల మండలంలో పాండూరు గ్రామపంచాయితీ లబ్ధిదారులు 15 రోజుల్లోగా పని కల్పించడం లేదంటూ తెలిపారు. క్షేత్ర సహాయకులను నియమించకపోవడం వల్ల, కొత్త పనులను చేపట్టేందుకు బృందంలో మేట్ పాత్రను పోషించడానికి ముందుకు రాకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని కార్యక్రమ అధికారి తెలిపారు.
- రంగారెడ్డి, కర్నూలు (కృష్ణగిరి, వెలుగోడు మండలాలు) జిల్లాల్లో పలుకేసుల్లో లబ్ధిదారుల బృందాలకు పని కేటాయింపు లేఖలను ఇవ్వడం లేదు, కేవలం మౌఖికంగా మాత్రమే తెలియపరుస్తున్నారు.

## 7.3 కల్పించిన ఉపాధి

2009-12 మధ్యకాలంలో పని చేసిన కుటుంబాల వివరాలు, ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ వెబ్ నివేదికల ప్రకారం రాష్ట్రం మొత్తం మీద పని జరిగిన రోజుల తాలూకు వివరాలను ఈ కింద సంగ్రహంగా ఇవ్వడం జరిగింది.

*పట్టిక 8 - రాష్ట్ర వ్యాప్తంగా కల్పించిన ఉపాధి తాలూకు వివరాలు*

| సంవత్సరం | పనిచేస్తున్న కుటుంబాలు | 100 రోజులు పూర్తి చేసిన కుటుంబాలు | 100 రోజుల కన్నా తక్కువ, 75 రోజులకు మించి పూర్తి చేసిన కుటుంబాలు | 75 రోజుల కన్నా తక్కువ, 50రోజులకు మించి పూర్తి చేసిన కుటుంబాలు | 50 కన్నా తక్కువ రోజులు పూర్తి చేసిన కుటుంబాలు | 100 రోజులు పూర్తి చేసిన కుటుంబాల శాతం | 100 రోజుల కన్నా తక్కువ, 75 రోజులకు మించి పూర్తి చేసిన కుటుంబాల శాతం | 75 రోజుల కన్నా తక్కువ, 50 రోజులకు మించి పూర్తి చేసిన కుటుంబాల శాతం | 50 కన్నా తక్కువ రోజులు పూర్తి చేసిన కుటుంబాల శాతం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 2009-10 | 60,78,121 | 13,21,149 | 5,77,644 | 8,44,335 | 33,34,993 | 22 | 9 | 14 | 55 |
| 2010-11 | 61,97,244 | 9,66,291 | 6,26,303 | 10,16,242 | 35,88,408 | 16 | 10 | 16 | 58 |
| 2011-12 | 49,98,709 | 9,74,256 | 4,81,539 | 7,33,844 | 28,09,070 | 19 | 10 | 15 | 56 |

*మూలం: ఏపి ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ వెబ్ నివేదికలు*

100 రోజులకు మించి పూర్తి చేసిన కుటుంబాల నిష్పత్తి కేవలం 16 నుంచి 22 శాతం వరకు మాత్రమే ఉందని పై పట్టిక సూచిస్తోంది. 55 నుంచి 58 శాతం కుటుంబాలు 50 రోజులకన్నా తక్కువ పూర్తి చేశాయి.

## 7.4 మస్టర్ రోల్స్‌కు సంబంధించి ఎలక్ట్రానిక్ డేటా విశ్లేషణ

ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ నుంచి నాలుగు జిల్లాలకు సంబంధించి సవరించిన డేటాను ఆడిట్ సమగ్రంగా విశ్లేషించింది. 2009-10 నుంచి 2011-12 వరకు మస్టర్ రోల్స్/వేతన చెల్లింపులకు సంబంధించి కనుగొన్న ముఖ్యమైన అంశాలను సంగ్రహంగా కింద ఇవ్వడం జరిగింది:

### 7.4.1 ఒకే వ్యక్తి పేరు ఒకే అవధిలో రెండు మస్టర్ రోల్స్‌లో నమోదు కావడం

పలు సందర్భాల్లో ఒకటి కన్నా ఎక్కువ మస్టర్ రోల్స్‌లలో నమోదులున్నట్లు ఆడిట్ పరిశీలనలో వెల్లడైంది. అంటే ఒక వ్యక్తి ఒకే అవధిలో రెండు మస్టర్ రోల్స్‌లో విభిన్న పనుల్లో నమోదు అయినట్లు ఉంది. వివరాలు సంగ్రహంగా ఇలా ఉన్నాయి:

*పట్టిక 9 -మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లో ఒకే వ్యక్తి వివిధ మస్టర్ రోల్స్ నమోదు కావడం*

| ఆర్థిక సంవత్సరం | రంగారెడ్డి | అనంతపురం | విజయనగరం | నల్గొండ |
|---|---|---|---|---|
| 2009-10 | 24,175 | 73,366 | 24,081 | 44,088 |
| 2010-11 | 17,832 | 1,04,592 | 80,997 | 49,320 |
| 2011-12 | 26,706 | 57,548 | 1,17,556 | 27,763 |
| మొత్తం | 68,713 | 2,35,506 | 2,22,634 | 121,171 |

*మూలం: డిపార్టుమెంటు ఇచ్చిన ఎలక్ట్రానిక్ డేటా విశ్లేషణ*

మస్టర్ రోల్స్‌లో ఉన్న ప్రకారం వాస్తవంగా పని చేసిన తేదీలను ఎంఐఎస్ సేకరించడం లేదు కనక రెండు చోట్ల ఉన్న తేదీలను ఆడిట్ పోల్చి చూడలేకపోయింది.

మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లో (విజయనగరంలో 138 ఉదంతాలు, రంగారెడ్డిలో 28 ఉదంతాలు, విశాఖపట్నంలో 10 ఉదంతాలు) లబ్ధిదారులతో, మండల అధికారులతో సంభాషణల్లోనూ ఇలా ఒకటి కన్న ఎక్కువ నమోదులు ఉన్న కొన్ని ఎంట్రీలను పరిశీలించడం జరిగింది. మస్టర్‌రోల్స్ అవధులు ఒకటే అయినా (ఉదాహరణకు 2011 మే 27 నుంచి 2011జూన్ 3 వరకు, అదేవిధంగా 2011 మే 20 నుంచి 2011 జూన్ 30), వాస్తవంగా పని చేసిన రోజుల్లో పని వారు రెండు చోట్ల ఉన్న సందర్భాలు లేవన్నది వీటికి సాధారణంగా ఇచ్చే వివరణ. ఐతే, ఎంజిఎన్ఆర్ఈజిఏ ఎంఐఎస్‌లో ఈ వివరాలను సేకరించక పోవడం గమనార్హం. ఇలా ఒకటి కన్నా ఎక్కువ మస్టర్‌రోల్స్‌లో నమోదుకు ఇతర కారణాలు ఇలా ఉన్నాయి.

- అంతకు ముందు చేస్తున్న పని వివిధ కారణాల వల్ల ఆగిపోయింది, అంతకు ముందు పని / కార్యం పూర్తి అయిపోయింది, సొంత పని వచ్చింది, క్షేత్ర సహాయకుల సూచనల మేరకు ఒక పని నుంచి మరో పనికి మారారు.
- కొన్ని ఉదంతాల్లో మస్టర్ రోల్స్‌లోని తేదీలు ఒకటిగానే ఉన్నాయి. మరి కొన్ని ఉదంతాల్లో తాము రెండో చోట పని చేయలేదని లబ్ధిదారులు అంగీకరించారు.
- మరికొన్ని కేసుల్లో, కంప్యూటర్ ఆపరేటర్లు తేదీలను తప్పుగా నమోదు చేశారు[24].

కొన్ని పనులకు అవసరమైన మానవ పని దినాలు చాలా తక్కువ అని, ఆ పని పూర్తి కాగానే అదే వేతానార్థులకు అదే వారంలో మరో పనిలో వేతనోపాధి కల్పించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం తన ప్రతిస్పందనలో తెలిపింది (2012 ఆగష్టు). కానీ వివరాలను మాత్రం సమర్పించలేదు. అనంతపురం జిల్లా విషయంలో, ప్రతి వేతనార్థికి ప్రతిగా రోజువారీ మస్టర్లను నమోదు చేసేట్లుగా వ్యవస్థను అప్‌డేట్ చేయడం జరిగిందని ప్రభుత్వం తెలిపింది (2013 ఫిబ్రవరి).

ఒకే అవధిలో ఒకే వ్యక్తిని ఒకటి కంటే ఎక్కువ మస్టర్ రోల్స్‌లో నమోదు చేయడానికి పేర్కొన్న వివిధ వివరణలు ఈ కింది కారణాల వల్ల అంగీకారయోగ్యం కావు:

[24] మస్టర్ రోల్ ఎండ్ డేట్ నుండి మస్టర్ రోల్‌ను నమోదు చేయడానికి కంప్యూటర్ ఆపరేటర్లకు గడువు ఉండడం "డేటా ఎంట్రీ ఎర్రర్‌ల "కు ఒక కారణం కావచ్చు. ఇలాంటి ఎర్రర్‌ల కారణంగా ఎంఐఎస్ వ్యవస్థలో మస్టర్ రోల్ సమాచారాన్ని ఆలస్యంగా నమోదు చేసుకోవచ్చు.

- గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యనిర్వాహక మార్గదర్శక సూత్రాల ప్రకారం వేతనార్థి కోరిన మీదటే పని కల్పించాలి. ఒకసారి వేతనార్థికి పనిని కేటాయించిన తరువాత అదే మస్టర్ రోల్ కాలానికి అదే వేతనార్థికి మరో పనిని కేటాయించ కూడదు.
- పనిని ముగించడం లేదా పూర్తి చేయడం అన్న వాదన కూడా సందేహాస్పదమే. ఎందుకంటే పని కొలతలు వారానికి ఒక సారి మాత్రమే తీసుకుంటారు. ఇలా వారానికి ఒకసారి కొలతలు తీసుకోవడం కూడా సాంకేతిక సహాయకులకు ఉన్న పని భారం దృష్ట్యా చాలా కష్టం. అందుచేత వారం మధ్యలో అత్యవసరంగా పని కొలతలు తీసుకుని పనివారికి వేరే పనిని వెంటనే కేటాయించడం వల్ల రెండు మస్టర్ రోల్స్‌లో నమోదు అయ్యే అవకాశాలు చాలా స్వల్పం.
- ఒక పని ఆగిపోయినా, లేదా పూర్తి అయినా ఆ పనిలోని బృందం మొత్తంగా వేరే పని మస్టర్ రోల్స్‌లో కూడా కనిపించాలి. ఐతే, చాలా సందర్భాల్లో అలా లేదు. కేవలం కొద్ది మంది పనివారు మాత్రమే ఒకే అవధిలో రెండు పనులను పొందారు.

***ఒకే మస్టర్ రోల్ అవధిలో పనివారు ఒక పని నుంచి మరో పనికి మారవచ్చుననే దృక్పథం చట్టంలోని స్ఫూర్తికి అనుగుణంగా లేదు. చట్టం ప్రకారం కనీసం 14 రోజులకు తక్కువ కాకుండా లబ్ధిదారులు పనిని కోరవచ్చు, ఆ విధంగా లబ్ధిదారులకు ఉపాధి కల్పించవచ్చు. ఒకసారి పనిని/కార్యాన్ని కేటాయించిన తరువాత ఆ పనిని మధ్యలోనే ఆపేసి, మరో పని కింద ఉపాధి కల్పించేందుకు నిబంధనలు లేవు.***

***వేతనార్థులు పని చాలా కష్టంగా ఉందని భావిస్తున్నారని మండల/గ్రామపంచాయితీ అధికారులు ఒక కారణంగా తెల్పారు. చట్టం ప్రకారం లబ్ధిదారులకు చాయిస్ అంటే నచ్చిన వాటిని ఎంచుకునే అవకాశం లేదు. పని పూర్తి వివరాలు, గడువు, పురోగతి అధ్యయనం వగైరాలకు సంబంధించి షెడ్యూల్ ఆఫ్ రేట్స్ నిర్ధారించిన నేపథ్యంలో ఇది గమనార్హం. నిజానికి పని మధ్యలో ఒక పని నుంచి మరో పనికి వేతనార్థులు మారిపోవడం చట్టంలోని అతికీలకమైన అంశమైన చిరకాలం మనగలిగే ఆస్తుల కల్పన అనే లక్ష్యానికి విరుద్ధం.***

### 7.4.2 వాస్తవంగా ఉన్న పని రోజుల కన్నా పని చేసిన మొత్తం రోజులు ఎక్కువగా ఉన్న సందర్భాల్లో ఒకటి కన్నా ఎక్కువ మస్టర్లలో నమోదు

పైన పేర్కొన్న ఒకటి కన్నా ఎక్కువ మస్టర్ల నమోదు ఘటనల్లో ఉప-ఉదంతాలుగా రెండు పనులకు కలిపి పని చేసిన రోజులు వాస్తవంగా ఉన్న రోజులకన్నా ఎక్కువగా ఉన్నట్లు ఆడిట్ పరిశీలనలో వెల్లడైంది. ఉదాహరణకు పెదముల్ మండలంలోని జనగాం గ్రామపంచాయితీలో ఒక వ్యక్తి పని సంఖ్య '...60054' కోసం 2008 ఏప్రిల్ 8 నుంచి 2008 ఏప్రిల్ 11 (4 రోజులు), పని సంఖ్య '...50013' కోసం 2008 ఏప్రిల్ 7 నుంచి 2008 ఏప్రిల్ 12 వరకు (6 రోజులు) పని చేసినట్లు నివేదించడం జరిగింది. ఏప్రిల్ 7 నుంచి 12 తేది వరకు 6 రోజులు ఉన్న దృష్ట్యా రెండు పనులకు కలిపి 10 రోజుల పాటు పని చేయడం అసాధ్యం. కనుక రెంటిలో ఒకటి (లేదా రెండూ) మిథ్యాపూరితమైన పని కావచ్చు. నాలుగు జిల్లాల్లో ఇలాంటి మస్టర్ల నమోదు వివరాలు ఇలా ఉన్నాయి:

*పట్టిక 10 - నమూనా జిల్లాల్లో ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ మస్టర్లలో పని చేసిన రోజులు సంఖ్య సరిపోలని కేసులు*

| ఆర్థిక సంవత్సరం | రంగారెడ్డి | అనంతపురం | విజయనగరం | నల్గొండ |
|---|---|---|---|---|
| 2009-10 | 128 | 1,012 | 623 | 195 |
| 2010-11 | 2,873 | 21,802 | 6,400 | 3,962 |
| 2011-12 | 2,418 | 2,914 | 8,249 | 2,718 |
| మొత్తం | 5,419 | 25,728 | 15,272 | 6,875 |

*మూలం: డిపార్టుమెంటు అందజేసిన ఎలక్ట్రానిక్ డేటా విశ్లేషణ*

దాదాపు అన్ని కేసుల్లో ఒకటి కన్న ఎక్కువ ఉన్న మస్టర్ల ఉదంతాల్లో ఒకటి మండలం/గ్రామపంచాయితీకి సంబంధించింది కాగా, మరోటి సహచర డిపార్టుమెంటులకు (అటవీ శాఖ, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, ఉద్యాన శాఖ) సంబంధించినవి. విజయనగరంలో 38 ఎంట్రీలను మచ్చుకు తనిఖీ చేయగా మస్టర్లలో మిథ్యాపూరితమైన నమోదు ధ్రువీకరణ అయింది.

మండలం/గ్రామపంచాయితీల మస్టర్లు, సహచర డిపార్టుమెంట్ల మస్టర్లలో సహచర డిపార్టమెంట్ల మస్టర్లే మిథ్యాపూరితమైనవి అయ్యే అవకాశాలు అధికం. పైపెచ్చు మండల లేదా గ్రామ పంచాయితీల మస్టర్లు ఆన్‌లైన్‌లో నమోదు కాగా, సహచర డిపార్టుమెంట్ల మస్టర్లు ముందు ఆఫ్‌లైన్‌లో నమోదై తరువాత ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ కావడం వల్ల మస్టర్ల నమోదును మిథ్యాపూరితం అయ్యేందుకు అవకాశాలను దీన్ని బలోపేతం చేస్తోంది. నిజానికి, ఇది కేవలం ఒకదాని కంటే ఎక్కువ మస్టర్లలో మిథ్యాపూరితమైన నమోదులు కావడం మాత్రమే కాదు. మొత్తంగా మస్టర్ల మాన్యతను సందేహాస్పదం చేస్తుంది.

సామాజిక ఆడిట్ ద్వారా ఇలాంటి ఉదంతాలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామనీ, జిల్లా కంప్యూటర్ సెంటర్లన్నింటినీ ఆన్‌లైన్ పద్ధతిలోకి తీసుకుని వచ్చే ప్రక్రియ కొనసాగుతోందని రాష్ట్రప్రభుత్వం తన ప్రతిస్పందనలో (2012 ఆగష్టు/2013 ఫిబ్రవరి) తెలిపింది. బాధ్యులైన వారి మీద క్రమశిక్షణ చర్యలు ప్రారంభించామని కూడా తెల్పింది.

## 7.5 మరీ తక్కువ వేతనాల చెల్లింపు

మరీ తక్కువ వేతనాలను (రోజుకు ₹ 20 లేదా అంతకన్నా తక్కువ) చెల్లించారని ఆడిట్ విశ్లేషణలో తేలింది. ఇవి రెండు రకాలు:

- ఆర్థిక సంవత్సరం మొత్తం మీద సగటు దినసరి వేతనం ₹ 20 లేదా అంతా కన్నా తక్కువ పొందిన కుటుంబాల ఉదంతాలను ఈ కింద సంగ్రహంగా ఇవ్వడం జరిగింది.;

*పట్టిక 11- ఒక ఆర్థిక సంవత్సరంలో ₹20 లేదా అంత కన్నా తక్కువ దినసరి వేతనం అందుకుంటున్న కుటుంబాలు*

| | రంగారెడ్డి | అనంతపురం | విజయనగరం | నల్గొండ |
|---|---|---|---|---|
| **2009-10** | **20** | **60** | **518** | **291** |
| **2010-11** | **12** | **90** | **38** | **352** |
| **2011-12** | **20** | **68** | **11** | **268** |
| మొత్తం | **52** | **218** | **567** | **911** |

*మూలం: డిపార్టుమెంటు అందజేసిన ఎలక్ట్రానిక్ డేటా విశ్లేషణ*

- 2009-12 మధ్య కాలంలో సగటు దినసరి వేతన చెల్లింపులు ₹ 20 అంతకన్నా తక్కువ ఉన్న వ్యక్తిగత ఉదంతాల సంగ్రహం ఇలా ఉంది:

*పట్టిక 12- సగటు దినసరి వేతన చెల్లింపులు ₹20 లేదా అంతకన్నా తక్కువ ఉన్న ఉదంతాలు*

| | రంగారెడ్డి | అనంతపురం | విజయనగరం | నల్గొండ |
|---|---|---|---|---|
| నమోదులు | 4236 | 14312 | 34104 | 30038 |
| పని జరిగిన రోజులు | 21214 | 59833 | 134180 | 113479 |
| మొత్తం | **317747** | **921170** | **2061561** | **1777214** |

*మూలం: డిపార్టుమెంటు అందజేసిన ఎలక్ట్రానిక్ డేటా విశ్లేషణ*

క్షేత్ర సహాయకులు సక్రమంగా కొలతలు తీసుకోని కారణంగా గానీ, చిన్న పనులను ఒక పెద్ద బృందానికి అప్పగించినందు వల్ల గానీ ఇలా మరీ తక్కువ దినసరి వేతనాలు వచ్చే అవకాశం మిక్కుటంగా ఉంది. లాభసాటిగా వేతనోపాధి కల్పించాలన్న ఈ చట్టం స్ఫూర్తికి ఇలా తక్కువ దినసరి వేతనాలు ఇవ్వడం అనేది విరుద్ధం.

అవసరమైన నియంత్రణలను ప్రవేశపెడుతున్నట్లు ప్రభుత్వం తెలిపింది (2013 ఫిబ్రవరి).

## 7.6 వేతనాల చెల్లింపులో జాప్యం

మస్టర్లను క్లోజ్ చేసిన నాటి నుంచి పే ఆర్డర్లను తయారు చేయడంలో, పే ఆర్డర్లు చేసిన తరువాత నిధులను బదిలీ చేయడంలో, నిధులను బదిలీ చేసిన నాటి నుంచి స్మార్డు కార్డులకు వితరణ చేయడంలో - ఇలా పలు స్థాయిల్లో వేతనాల చెల్లింపులో వివిధ స్థాయిల్లో జాప్యం ఉందని క్షేత్ర స్థాయి ఆడిట్ పరిశీలన వెల్లడి చేసింది. ఐతే వేతన చెల్లింపుల్లో మస్టర్ల చివరి రోజు నుంచి లబ్ధిదారునికి నగదు చెల్లింపు నాటి వరకు ఉన్న మొత్తం జాప్యం వివరాలను క్రోడీకరించిన పరిస్థితి లభ్యం కాలేదు.

రాష్ట్రం మొత్తం మీద స్మార్టు కార్డు చెల్లింపుల జాప్యపు పరిస్థితి ఈ కింద ఇవ్వడం జరిగింది:

*పట్టిక 13 - స్మార్టు కార్డు చెల్లింపుల్లో జాప్యపు పరిస్థితి*

| సంవత్సరం | ఎన్ని రోజుల్లోగా చెల్లింపులు జరిపారు (చెల్లింపుల శాతం) | | | | |
|---|---|---|---|---|---|
| | 4 రోజులు | 5 - 7 రోజులు | 8 - 14 రోజులు | 15 - 30 రోజులు | 30 రోజులకు మించి |
| 2009-10 | 53 | 18 | 8 | 5 | 16 |
| 2010-11 | 27 | 23 | 26 | 14 | 10 |
| 2011-12 | 24 | 22 | 27 | 18 | 9 |

*మూలం: ఏపి ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ వెబ్ నివేదికలు*

అంతే గాకుండా, సస్పెన్స్ అకౌంట్‌లో ఉన్న మొత్తానికి సంబంధించిన ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్‌లో ఒక నివేదిక ఉంది. 2013 ఫిబ్రవరి నాటికి 95,634 అకౌంట్లకు సంబంధించి ₹ 8.81 కోట్లు ఇంకా చెల్లింపు కాకుండా ఉందని, అందులో 83,338 (87 శాతం) 3 నెలలు లేదా అంతకన్నా ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్నవే.

క్షేత్ర స్థాయి ఆడిట్‌లో గమనించిన వేతన చెల్లింపుల్లో జాప్యం ఉన్న ఉదంతాలను ఈ కింద సూచించడం జరిగింది:

- రంగారెడ్డి జిల్లాలో,
  - కార్డులు లేని ఎంజిఎన్ఆర్ఈజిఏ లబ్ధిదారులకు చెల్లింపులు జరుపకుండా ఫినో మండల సమన్వయ కర్తలు వారాల తరబడి నిధులు అట్టిపెట్టుకున్నారు.
  - అటు ఎన్ఆర్ఈజి పూలింగ్ అకౌంటులోనూ, ఇటు యాక్సిస్ బ్యాంకు (వేతన చెల్లింపుల వితరణకు అధీకృత బ్యాంకు)లో ఉన్న ఫినో అకౌంటులోనూ (యాక్సిస్ బ్యాంక్ ప్రతినిధి) పేరుకుపోయిన నిల్వలు ₹ 2 కోట్ల నుంచి ₹ 8 కోట్ల వరకు ఉండడంవల్ల నిధుల వాస్తవ వితరణ మీద సందేహాలకు దారి తీసింది. యాలాల మండలంలో లబ్ధిదారులకు డబ్బును బదిలీ చేసే విషయంలో 3442 నిధుల బదిలీ ఉత్తర్వులకుగానూ 721 నిధుల బదిలీ ఉత్తర్వుల విషయంలో 2 వారాలు లేదా అంతకన్నా ఎక్కువ జాప్యం ఉన్నట్లు గమనించడం జరిగింది.

- ❖ వికారాబాదు పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తయారు చేసిన నిధుల బదిలీ ఉత్తర్వులను (2010-12) పరిశీలించగా ప్రధాన ఫండ్ అకౌంట్ నుంచి యాక్సిస్ బ్యాంకు జిల్లా పూలింగ్ అకౌంట్‌కు బదిలీ చేయడంలో అనావశ్యకమైన జాప్యం (74 నుంచి 116 రోజులు) ఉన్నట్లు వెల్లడి అయింది. ఒక బ్యాంకు నుంచి మరో బ్యాంకుకు బదిలీలో జాప్యం మాట ఎలా ఉన్నా లబ్ధిదారుల అకౌంట్లోకి డబ్బులు జమ చేయడంలో అదనపు జాప్యాలను తోసిపుచ్చలేము.

- ❖ ఫినో నియమించిన మండల సమన్వయ కర్తల ద్వారా, సామాజిక సేవా సంస్థల ద్వారా చేసిన వితరణలకు యాలాల ప్రాజెక్టు అధికారి వేతనాలను వితరణ చేసినట్లు చూపించే అక్విటెన్సు రిజిష్టర్లను నిర్వహించలేదు.

- విశాఖపట్నం జిల్లాలో,

- ❖ కోటఉరట్ల మండలంలో 2010 జూలై నుంచి నవంబరు కాలానికి చెందిన ₹ 1.20 లక్షల మేర వేతనాల మొత్తాన్ని 2012 జూన్ వరకు చెల్లించలేదు; సాఫ్ట్‌వేర్‌లో తేడా వల్ల ఇలా జరిగిందని తెల్పడం జరిగింది.

  వ్యాపార ప్రతినిధికి చెందిన మండల సమన్వయకర్త రాజీనామా చేయడంతో వేతన చెల్లింపులో జాప్యం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్పందించింది (2012 ఆగస్టు). ఐతే, వేతనాలను సమయానికి చెల్లించేట్లు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాల్సింది.

- ❖ స్మార్టు కార్డుతో సహా వివిధ మార్గాల ద్వారా వేతనాల చెల్లింపుల్లో జాప్యాలు ఉన్నట్లు బుచ్చయ్యపేట, కోటఉరట్ల మండలం రికార్డులను బట్టి వెల్లడి అయింది.

- ❖ 2012 ఏప్రిల్, మే నెలల్లో వితరణ చేయాల్సిన ₹ 2.86 లక్షల మేర వేతనాలను అక్విటెన్సులు, పే స్లిప్పులు రాలేదన్న మిషపై ఫినో సంస్థ ప్రతినిధి 10 రోజులకు మించి అట్టిపెట్టుకున్నట్లు కోటఉరట్ల మండలంలోని అక్షబ్‌పేటలో క్షేత్రస్థాయి సందర్శనలో గమనించడం జరిగింది.

- ❖ వీఆర్‌పి బోడపాలెం గ్రామపంచాయితీ గ్రామ రిసోర్స్ పర్సన్ రికార్డులను పరిశీలించగా, 2011 నవంబరు నుంచి 2012 ఫిబ్రవరి వరకు ₹ 8.62 లక్షల మేర వేతనాల చెల్లింపు 20 నుంచి 38 రోజుల పాటు జాప్యం అయ్యాయని వెల్లడైంది. పైగా, 2010 జూలై నుంచి నవంబరు వరకు వేతనాల చెల్లింపు ఇంకా పెండింగులోనే ఉంది. సాఫ్ట్‌వేర్‌లో తేడా ఇందుకు కారణమని తెల్పడం జరిగింది.

- విజయనగరం జిల్లాలో,

- ❖ గంట్యాడ మండలంలో 315 కేసులలో, స్మార్టు కార్డుల ద్వారా వేతనాల చెల్లింపులో 5 నుంచి 11 నెలల పాటు అనవసర జాప్యాలు ఉన్నాయి.

- ❖ ఎస్ఈఆర్‌పి ద్వారా చేసిన "వర్షాధారంతో చిరకాలం మనగలిగే వ్యవసాయం" అన్న పని విషయంలో పనివారి వేతనాలను వలసల కారణంగా 180 రోజులకు మించి జాప్యంతో చెల్లించారు.

- ❖ వేతనాల చెల్లింపులకు సంబంధించిన నిధులను సస్పెన్స్ అకౌంట్‌లో ఉంచిన (1100 రోజులు) సందర్భాలు కూడా ఉన్నాయి. ఇందు కోసం నిర్దిష్టంగా గల కారణాలను నమోదు చేయలేదు.

- నల్గొండ జిల్లాలో,

- ❖ నేరేడుచర్ల మండలంలో లబ్ధిదారుల వేలిముద్రలను బయోమెట్రిక్ వ్యవస్థ గుర్తించని కారణంగా పలు కేసుల్లో వేతనాలను చెల్లించలేదు. ఈ విషయమై చర్యలు తీసుకుంటామని మండల పరిషత్ అభివృద్ధి

అధికారి హామీ ఇచ్చారు. అదే విధంగా పోచంపల్లి మండలంలో మచ్చుకు తనిఖీ చేసిన రెండు కేసుల్లో ఇదే కారణంపై 5 నెలల నుంచి ఏడాది పాటు చెల్లించలేదు.

- ❖ పోస్టల్ అకౌంట్లు తెరవకుండానే వేతనాలను పోస్టల్ అధికారులు చెల్లించినట్లు చింతపల్లి మండలం రికార్డులు వెల్లడి చేశాయి.
- ❖ చింతపల్లి మండలంలో మూడు కేసుల విషయంలో ఏడాది పైగా చెల్లింపులు జరుగలేదని గమనించడం జరిగింది.

- అనంతపురం జిల్లాలో మచ్చుకు తనిఖీ చేసిన పనుల తాలూకు వేతన చెల్లింపుల్లో డివిజనల్ అటవీ అధికారి (సామాజిక వనీకరణ) (26 నుంచి 178 రోజులు), డివిజనల్ అటవీ అధికారి (టెరిటోరియల్) (16 నుంచి 63 రోజులు), ఉద్యాన శాఖ (16 నుంచి 38 రోజులు) జాప్యం చేసినట్లు గమనించడం జరిగింది.

వివిధ కారణాల వల్ల జాప్యం జరిగిందంటూ రాష్ట్ర ప్రభుత్వం తన ప్రతిస్పందనలో (2012 ఆగష్టు) ఆపాదించింది:

- పోస్టాఫీసుల ద్వారా చెల్లింపుల్లో జాప్యం విషయంలో లబ్ధిదారులకు పోస్టల్ అకౌంట్లు లేకపోవడం, అకౌంటు సంఖ్య, జాబ్ కార్డు వివరాల్లో తేడాలు ఉండడం వల్ల జాప్యం అయిందంటూ ఆపాదించడం జరిగింది.
- స్మార్టుకార్డు చెల్లింపుల విషయానికి వస్తే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి / మండల సమన్వయకర్తల నుంచి అక్విటెన్సు ప్రతులను సరఫరా చేయడంలో / సేకరించడంలో జాప్యం, బ్యాంకుల నుంచి డబ్బును ఉపసంహరించడంలో మండల సమన్వయకర్తలు గణనీయమైన సమయం తీసుకోవడం, క్షేత్ర సహాయకులు పేస్లిప్పులను పంపిణీ చేయడంలో జాప్యం, వ్యాపార ప్రతినిధి వినియోగదారుల సేవా సంస్థకు నిధులను బదిలీ చేయడంలో జాప్యం, వేలిముద్రల సేకరణ వ్యవస్థ వైఫల్యం, సెలవులో ఉన్నవారి స్థానంలో మరొకరిని భర్తీ చేయక పోవడం వంటి వాటి వల్ల జాప్యం జరిగిందంటూ ఆపాదించారు. విశాఖపట్నం జిల్లాలో అసెంబ్లీకి ఉపఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో నగదు రవాణా ఇబ్బందికరమైందని ఫలితంగా కూడా చెల్లింపులు జాప్యమయ్యాయి. అదేవిధంగా, ఇంటర్నెట్ కనెక్టివిటీ, విద్యుత్, నగదు రవాణా విషయాల్లో బ్యాంకుల సమస్యల కారణంగా కూడా వేతన చెల్లింపులు జాప్యమయ్యాయి.

జాప్యానికి పరిహారం అనే వ్యవస్థను ప్రవేశపెట్టడం ద్వారా చెల్లింపుల్లో జాప్యాన్ని గాడిలో పెట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది (2013 ఫిబ్రవరి).

## 7.7 నిరుద్యోగ భృతి చెల్లింపు

1789 మంది లబ్ధిదారులను ఆడిట్ సర్వే చేయగా కేవలం మూడు ఉదంతాల్లో మాత్రమే నిరుద్యోగ భృతిని చెల్లించడం జరిగింది. దరఖాస్తు రిజిస్టరులో గానీ, జాబ్ కార్డులో గానీ దరఖాస్తు వివరాలు లేనందున నిరుద్యోగ భృతి చెల్లింపుకు అర్హతను పరీక్షించడం అసాధ్యం. పనిని కోరుతూ పెట్టుకున్న దరఖాస్తును సేకరించేందుకు సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది (2012 ఆగష్టు).

## 7.8 లబ్ధిదారుల సర్వేలో కనుగొన్న అంశాలు

పని కేటాయింపు, కొలతలు, ఇతర అంశాలకు సంబంధించి లబ్ధిదారుల సర్వేలో కనుగొన్న ప్రధాన అంశాలను ఈ కింద సంగ్రహంగా వివరించడం జరిగింది:

| ప్రమాణం | కనుగొన్న అంశం |
|---|---|
| 15 రోజుల లోగా ఉపాధి కల్పించడం | 15 రోజుల్లోగా పని కేటాయించారని 91 శాతం మంది చెప్పారు. 15 రోజులు దాటిందని 1 శాతం తెలిపారు. 8 శాతం మంది తెలియదని చెప్పారు / ప్రతిస్పందించలేదు. |
| పనులు 5 కిలోమీటర్ల కన్నా ఎక్కువ దూరంలో ఉంటే అదనంగా చెల్లించాలి | 5 కిలోమీటర్ల కన్నా ఎక్కువ దూరంలో ఉన్న స్థలంలో పని చేశామని 107 మంది లబ్ధిదారులు తెలిపారు. అందులో 7 మంది తమకు 10 శాతం అదనపు వేతనాలు ఇవ్వలేదని చెప్పారు. |
| హాజరును నమోదు చేయడం | రోజూ హాజరు నమోదు చేస్తున్నారని 96 శాతం తెలిపారు. లేదంటూ 2 శాతం మంది చెప్పారు. 2 శాతం తెలియదని చెప్పారు లేదా ప్రతిస్పందించ లేదు. |
| పనులకు కొలతలు వేయడం | రోజు పనికి కొలతలు వేస్తున్నారని 14 శాతం మంది చెప్పారు. వారానికి ఒక సారి కొలతలు వేస్తున్నారని 84 శాతం మంది తెలిపారు. 2 శాతం తెలియదని చెప్పారు లేదా ప్రతిస్పందించ లేదు. |
| వేతనాలను గణించడం | వేతనాలు ఎలా లెక్కిస్తారో తమకు తెలుసు అని 43 శాతం మంది తెలిపారు. తెలియదంటూ 55 శాతం చెప్పారు. 2 శాతం మంది ప్రతిస్పందించ లేదు. |
| ఎస్సీ/ఎస్టీ/బీపీఎల్ భూముల్లో అభివృద్ధి పనులు | అలాంటి భూముల మీద అభివృద్ధి పనులు ఉన్నాయంటూ 86 శాతం తెల్పగా, లేదంటూ 2 శాతం మంది చెప్పారు. 12 శాతం తెలియదని చెప్పారు లేదా ప్రతిస్పందించ లేదు. |
| కాంట్రాక్టర్లు / యంత్రాల వాడకం | జెసీబీలను ఉపయోగించారంటూ ఇద్దరు లబ్ధిదారులు చెప్పారు. 26 మంది ప్రతిస్పందించ లేదు లేదా యంత్రాలు/కాంట్రాక్టర్ల వాడకం ఉన్న విషయం తెలియదంటూ చెప్పారు. |
| పని చేసే స్థలంలో వసతులు | • నిలువనీడ వసతి ఉందంటూ 10 శాతం తెల్పారు. లేదని 88 శాతం మంది చెప్పారు. 2 శాతం తెలియదని చెప్పారు లేదా ప్రతిస్పందించలేదు.<br>• తాగునీటి వసతులు[25] ఉన్నాయంటూ 47 శాతం తెల్పారు. వసతులు లేవంటూ 51 శాతం మంది చెప్పారు. 2 శాతం తెలియదని చెప్పారు లేదా ప్రతిస్పందించలేదు.<br>• ఫస్ట్ ఎయిడ్- బాక్స్ వసతి ఉందంటూ 17 శాతం తెల్పారు. లేదని 81 శాతం చెప్పారు. 2 శాతం తెలియదని చెప్పారు లేదా ప్రతిస్పందించలేదు.<br>• శిశుకేంద్రాలు ఉన్నాయంటూ 1 శాతం చెప్పారు. లేవని 96 శాతం మంది చెప్పారు. 3 శాతం తెలియదని చెప్పారు లేదా ప్రతిస్పందించలేదు. |

మండల కొనుగోలు కమిటీల ద్వారా ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌ల వసతి కల్పించాలని ప్రతి క్షేత్ర సహాయకులకు ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది (2012 ఆగస్టు).

వేతనాల చెల్లింపు విషయమై ప్రతిస్పందనలు ఇలా ఉన్నాయి:

| ప్రమాణం | కనుగొన్న అంశాలు |
|---|---|
| చెల్లింపు విధానం | చెల్లింపు నగదు రూపంలో జరిగిందని 17 శాతం మంది తెలిపారు. పోస్టాఫీసుల ద్వారా జరిగిందని 45 శాతం మంది చెప్పారు. బ్యాంకింగ్ ప్రతినిధి లేదా ఇతరుల ద్వారా జరిగిందని (స్మార్టు కార్డులు) 38 శాతం మంది తెలిపారు. |
| జాప్యంతో కూడిన చెల్లింపు | 15 రోజుల్లోగా చెల్లింపు జరుగ లేదని 33 శాతం మంది చెప్పారు. నెల రోజుల్లోగా జరిగిందని 48 శాతం మంది తెలిపారు. 1-2 నెలలలోగా జరిగిందని 41 శాతం మంది చెప్పారు. 2-3 నెలలలోగా జరిగిందని 2 శాతం మంది, 3 నెలలు దాటిందని 8 కేసుల్లో తెలిపారు. |
| చెల్లింపు వివరాలను బిగ్గరగా చదివి వినిపించడం | చెల్లింపు వివరాలు బిగ్గరగా చదివి వినిపించారని 84 శాతం మంది సూచించారు |
| లబ్ధిదారుని ఎదుటే చెల్లింపు వివరాలను నమోదు చేయడం | జాబ్‌కార్డు మీద చెల్లింపు నమోదు తమ ముందే జరిగిందని కేవలం 42 శాతం మందే చెప్పారు. లేదంటూ 56 శాతం మంది సూచించారు. 2 శాతం తెలియదని చెప్పారు లేదా ప్రతిస్పందించలేదు. |

[25] రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తాగునీటి వసతికి బదులుగా ₹ 5.50 చొప్పున రోజువారీ చెల్లింపు విధానం ప్రవేశపెట్టింది. వేతనార్థులు బృందాల వారీగా మినరల్ వాటర్ క్యాన్‌లను తెప్పించుకోవడం గమనార్హం

# 8 పనుల అమలు

## 8.1 నిర్దేశిత విధానాలు/అవసరాలు

పనులకు పథక రచన, అమలు విషయంలో చట్టం, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జారీ చేసిన కార్యనిర్వాహక మార్గదర్శక సూత్రాలు/సర్క్యులర్లు ఈ కింది ప్రమాణాలను నిర్దేశిస్తున్నాయి:

- ప్రాధాన్యతాక్రమంలో అనుమతించదగిన పనుల జాబితాను షెడ్యూలు - I సూచిస్తుంది, అంటే నీటి సంరక్షణ - నీటి పొదుపు, వనీకరణ, మొక్కల పెంపకంతో సహా వర్షాభావాన్ని నివారించడం, సాగునీటిపారుదల వసతి కల్పించడం[26], మొక్కలు నాటడం, ఉద్యానకృషి, భూముల అభివృద్ధి[27], సాంప్రదాయికమైన నీటి వనరుల నవీకరణ, చెరువుల్లో పూడిక తీయడం, వరద నియంత్రణ, నీరు నిలిచిపోయే ప్రాంతాలతో సహా రక్షణ చర్యలు, అన్ని రకాల వాతావరణాల్లో గ్రామాలకు చేరుకునే వసతులను కల్పించడం వగైరా. ఈ పథకం కింద ఏర్పరిచిన/పై రంగాలకు చెందిన ఆస్తుల నిర్వహణ అనుమతించదగిన పనులు.

- ప్రాజెక్టుల్లో సామగ్రి వాటా (నైపుణ్యం/పాక్షిక నైపుణ్యం గల పనుల వేతనాలతో సహా) మొత్తం ప్రాజెక్టు మూల్యంలో 40 శాతానికి మించకూడదు. గుత్తేదార్లను పెట్టుకోకూడదు. సాధ్యమైనంత వరకు యంత్రాల ద్వారా కాకుండా మానవ శ్రమ ద్వారానే పథకం కింద పనులను పూర్తి చేయాలి.

- అన్ని పనులకు ముందుగానే పాలనాపరమైన, సాంకేతిక పరమైన మంజూరీ పొందాలి.

- పనులను సులువుగా పూర్తి చేసేందుకు, పనుల కొలతలకు, వేతనాలను సరిగ్గా లెక్కించేందుకు వీలుగా పనివారిని 4-6 మంది గల బృందాలుగా విభజించవచ్చు. పని జరిగే స్థలంలో బాధ్యత వహించే అర్హులైన సాంకేతిక సిబ్బంది నిర్వహించే కొలతల పుస్తకంలో కొలతలను నమోదు చేయాలి. కొలతల కోసం రాష్ట్రాలు ప్రమాణాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం ఒక సమగ్రమైన కార్యాన్ని చేపట్టి కాల, గతి అధ్యయనం చేయవచ్చు.

- పని జరిగే స్థలంలో వైద్య సాయం, తాగు నీరు, నిలువ నీడ, శిశు కేంద్రం[28] వంటి వసతులను ఉండేట్లుగా అమలు చేసే సంస్థలు ధ్రువీకరించుకోవాలి.

- ప్రతి ప్రాజెక్టు పూర్తి కాగానే, నిర్దేశిత రూపంలో ప్రాజెక్టు సంపూర్తి నివేదికను తయారు చేయాలి. ఆ వివరాలను ఒక సీనియర్ అధికారి పరీక్షించాలి.

పనుల అమలు విషయంలో ఆడిట్ కనుగొన్న ప్రధాన అంశాలను ఈ కింద సంగ్రహంగా వివరించడం జరిగింది.

## 8.2 చేపట్టిన పనుల వివరాలు

ఉపాధి హామీ పథకం డైరెక్టరు ఆడిట్‌కు సమర్పించిన సమాచారం ప్రకారం రాష్ట్రం మొత్తం మీద, అదే విధంగా మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లో 2009-10 నుంచి 2011-12 వరకు చేపట్టిన పనుల వివరాలు ఇలా ఉన్నాయి:

---

[26] ఎస్‌సీ / ఎస్‌టీ కుటుంబాలకు స్వంతమైన భూములు, భూసంస్కరణల లబ్ధిదారుల భూములు, ఇందిరా ఆవాస్ యోజన లబ్ధిదారుల భూములు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల భూముల మీద

[27] ఎస్‌సీ / ఎస్‌టీ కుటుంబాలకు స్వంతమైన భూములు, చిన్న, సన్నకారు రైతుల భూములు

[28] ఆరు సంవత్సరాల కన్నా తక్కువ వయస్సున్న పిల్లలు 5 మంది కన్నా ఎక్కువ ఉంటే

*పట్టిక 14 - రాష్ట్రం మొత్తం మీద పనుల వివరాలు*

| పనుల తరహా | 2009-10 | 2010-11 | 2011-12 | మొత్తం | మొత్తం పనుల్లో శాతం |
|---|---|---|---|---|---|
| నీటి సంరక్షణ - నీటి పొదుపు | 3,14,011 | 4,21,804 | 9,13,736 | 16,49,551 | 43 |
| వర్షాభావ పరిస్థితుల నివారణ - మొక్కల పెంపకం | 39,873 | 27,356 | 2,70,385 | 3,37,614 | 9 |
| నీటిపారుదల కాలువలు (మైక్రో, చిన్నతరహా నీటిపారుదలపనులు) | 1,20,517 | 1,59,616 | 2,69,419 | 5,49,552 | 15 |
| ఎస్సీ/ఎస్టీ/ఇందిరా ఆవాస్ యోజన/ భూ సంస్కరణల లబ్ధిదారులకు నీటిపారుదల వసతులు | 1,12,774 | 1,97,036 | 1,68,794 | 4,78,604 | 13 |
| సాంప్రదాయికమైన నీటి వనరుల నవీకరణ | 76,224 | 88,993 | 16,598 | 1,81,815 | 5 |
| భూముల అభివృద్ధి | 2,12,877 | 1,44,838 | 18,500 | 3,76,215 | 10 |
| వరదల నియంత్రణ | 6,220 | 4,694 | 2,004 | 12,918 | - |
| గ్రామాలను కలపడం | 43,996 | 92,620 | 64,468 | 2,01,084 | 5 |
| మొత్తం | **9,26,492** | **11,36,957** | **17,23,904** | **37,87,353** | |

*మూలం: ఏపి ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ వెబ్ నివేదికలు*

పై సమాచారాన్ని బట్టి చూస్తే అన్నింటి కన్నా ఎక్కువగా నీటి సంరక్షణ - నీటి పొదుపు పనులను చేపట్టారని, తరువాత నీటిపారుదల కాలువ పనులు (మైక్రో, చిన్న తరహా నీటిపారుదల పనులతో సహా), ఎస్సీ/ఎస్టీ/ఇందిరా ఆవాస్ యోజన/భూ సంస్కరణ లబ్ధిదారులకు సాగునీటి వసతులు, భూముల అభివృద్ధి, వర్షాభావ పరిస్థితుల నివారణ వంటివి ఉన్నాయి.

## 8.3 పనులకు సంబంధించి ఎలక్ట్రానిక్ డేటా విశ్లేషణ

2009-10 నుంచి 2011-12 వరకు నాలుగు జిల్లాలలో (రంగారెడ్డి, నల్గొండ, విజయనగరం, అనంతపురం) పనులకు సంబంధించి ఎలక్ట్రానిక్ డేటాను ఆడిట్ విశ్లేషణ చేయగా ఈ కింది అంశాలు వెల్లడి అయ్యాయి:

### 8.3.1 అసాధారణ స్వభావం గల పనులు

కేవలం ఒకే వ్యక్తి చేసిన పనులు, 10 లేదా అంత కన్నా తక్కువ రోజుల్లో పూర్తి అయిన పనులు చాలానే ఉన్నట్లు ఆడిట్ విశ్లేషణలో తేలింది. ఇలాంటి పనులను చేపట్టే అవసరమూ, వాటిని వాస్తవంగా అమలు చేసిన విషయమూ రెండూ సందేహాతీతం కాదు.

*పట్టిక 15 - ఒకే వ్యక్తి చేసిన పనులు*

| | రంగారెడ్డి | అనంతపురం | విజయనగరం | నల్గొండ |
|---|---|---|---|---|
| పనుల సంఖ్య | 2338 | 2384 | 7765 | 11313 |
| పని జరిగిన రోజులు | 15559 | 24663 | 47763 | 97579 |

*మూలం: డిపార్టుమెంటు అందజేసిన ఎలక్ట్రానిక్ డేటా విశ్లేషణ*

*పట్టిక 16 - 10 లేదా అంతకన్నా తక్కువ మానవ పనిదినాలు గల పనులు*

| | రంగారెడ్డి | అనంతపురం | విజయనగరం | నల్గొండ |
|---|---|---|---|---|
| పనుల సంఖ్య | 3391 | 4031 | 11174 | 12118 |
| పని జరిగిన రోజులు | 19533 | 27218 | 66090 | 69683 |

*మూలం: డిపార్టుమెంటు అందజేసిన ఎలక్ట్రానిక్ డేటా విశ్లేషణ*

ఆడిట్ పరిశీలనను ప్రభుత్వం అంగీకరిస్తూ ఇలాంటి పనులకు మస్టర్లను పరీక్షించే విధానాన్ని ప్రవేశపెడతామని పేర్కొంది (2013 ఫిబ్రవరి).

### 8.3.2 పురోగతిలో ఉన్న పనులు

2005-06 నుండి 2012-13 వరకు పురోగతిలో ఉన్న పనుల స్వరూపం ఈ కింది విధంగా ఉంది:

*పట్టిక 17 - పురోగతిలో ఉన్న పనుల పరిస్థితి*

| జిల్లా | పనుల సంఖ్య | సంబంధిత గ్రామపంచాయితీల సంఖ్య | ఒక గ్రామపంచాయితీకి సగటున పురోగతిలో ఉన్న పనుల సంఖ్య |
|---|---|---|---|
| రంగారెడ్డి | 77315 | 651 | 119 |
| అనంతపురం | 94909 | 1001 | 95 |
| విజయనగరం | 80045 | 927 | 86 |
| నల్గొండ | 143833 | 1175 | 122 |

*మూలం: డిపార్టుమెంటు అందజేసిన ఎలక్ట్రానిక్ డేటా విశ్లేషణ*

నాలుగు జిల్లాల్లో పనుల పరిస్థితి సంగ్రహంగా ఈ కింద ఇవ్వడం జరిగింది:

*పట్టిక 18 - పనుల పరిస్థితి*

| | అనంతపురం | రంగారెడ్డి | విజయనగరం | నల్గొండ | మొత్తం |
|---|---|---|---|---|---|
| పూర్తి అయినవి | 83,243 | 23,115 | 84,524 | 66,988 | 2,57,870 |
| ముగించినవి | 60,150 | 12,662 | 38,912 | 39,695 | 1,51,419 |
| పురోగతిలో ఉన్నవి | 94,909 | 77,315 | 80,045 | 1,43,833 | 3,96,102 |
| ఇతరాలు | 126 | 294 | 43 | 161 | 624 |
| మొత్తం | 2,38,428 | 1,13,386 | 2,03,524 | 2,50,677 | 8,06,015 |

*మూలం: డిపార్టుమెంటు అందజేసిన ఎలక్ట్రానిక్ డేటా విశ్లేషణ*

***మనుష్యులు చేయాల్సిన అంశాలున్న పనిని చేపట్టిన వాటిలో సగం ఇంకా పురోగతిలో ఉన్నట్లు దీన్ని బట్టి తెలుస్తోంది.***

నాలుగు జిల్లాల్లో తొలుత పని ఆరంభించిన ఏడాది నుంచి పురోగతిలో ఉన్న పనుల పరిస్థితి ఇలా ఉంది:

*పట్టిక 19 - ఆరంభించిన సంవత్సరాల వారీగా పురోగతిలో ఉన్న పనుల పరిస్థితి*

| | అనంతపురం | రంగారెడ్డి | విజయనగరం | నల్గొండ | మొత్తం |
|---|---|---|---|---|---|
| **2005-06** | శూన్యం | 12 | శూన్యం | శూన్యం | 12 |
| **2006-07** | శూన్యం | 214 | శూన్యం | 1 | 215 |
| **2007-08** | 16 | 323 | 11 | 21 | 371 |
| **2008-09** | 181 | 90 | 47 | 97 | 415 |
| **2009-10** | 3,251 | 418 | 665 | 442 | 4,776 |
| **2010-11** | 21,173 | 6,681 | 13,385 | 10,621 | 51,860 |
| **2011-12** | 42,720 | 44,896 | 38,051 | 70,857 | 1,96,524 |
| **2012-13 (2012 అక్టోబరు వరకు)** | 27,568 | 24,681 | 27,886 | 61,794 | 1,41,929 |
| మొత్తం | **94,909** | **77,315** | **80,045** | **1,43,833** | **3,96,102** |

*మూలం: డిపార్టుమెంటు అందజేసిన ఎలక్ట్రానిక్ డేటా విశ్లేషణ*

సాధారణంగా పనులను చేపడితే ఒక నిర్ధారిత గడువులోగా అమలు చేసి, పూర్తి చేయాలి. ఏడాది లేక అంతకంటే ఎక్కువ కాలం కొనసాగితే (చాలా కేసుల్లో నిరంతరాయంగా అమలు చేయని కారణంగా) ఆ సామాజిక వర్గానికి చిరకాలం మనగలిగే ఆస్తులు ఏర్పడవు. పైపెచ్చు కాలక్రమంలో కొంత సమయం గడిచాక తప్పుడు మస్టర్లను తయారు చేసే అవకాశాలను తోసిపుచ్చలేము.

ఎంజిఎన్ఆర్ఈజిఏ అమలులో ఒక ముఖ్యమైన ఇబ్బంది ఒక గ్రామపంచాయితీలో పురోగతిలో ఉన్న పనుల సంఖ్య చాలా ఎక్కువ కావడం (దాదాపు 100). ఇలాంటి వాటిలో చాలావరకు పనులు నిరంతరాయంగా కొనసాగుతూ ఉండక మధ్య మధ్యలో మాత్రం ఎక్కువ మానవ పని దినాల అవసరం కలిగి ఉంటాయి. అంటే ఈ పనుల్లో ఎక్కువ భాగం చాలా వరకు స్తబ్దుగానే ఉంటాయన్నమాట. ప్రస్తుతం నిజంగా పనిని కల్పిస్తున్న పనుల సంఖ్య తక్కువగానే ఉంటుంది.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న పాలనాపరమైన మౌలిక సదుపాయాల దృష్ట్యా ఒక గ్రామ పంచాయితీలో ఇన్ని పనులను నిర్వహించడం, పర్యవేక్షించడం క్షేత్ర సహాయకులకు, సాంకేతిక సహాయకులకు అసాధ్యం. ఇన్ని పనులు పురోగతిలో ఉన్నప్పుడు కేవలం పనిని కల్పించడం మీదనే దృష్టి సారించగలుగుతారే కానీ చిరకాలం మనగలిగే ఆస్తుల పరికల్పన మీద దృష్టి కేంద్రీకరించడం కష్టమౌతుంది. మరో పనిని చేపట్టే ముందు పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేయడం (ఆస్తులను సృష్టించడం) మీద దృష్టి సారించడం కోసం కూడా ప్రమాణాలను వినియోగించాలి.

దీని భావన పురోగతిలో ఉన్న పనులను మూకుమ్మడిగా పూర్తి అయి పోయినట్లుగా పరిగణించాలని కాదు. అలాంటి పరిస్థితుల్లో పనులను తులనాత్మకంగా పరిశీలించి (బహుశా కేటగిరీల ప్రకారంగా) సదరు పనులను ఆపివేయాలా లేక కొంత కాలం పాటు స్తబ్దుగా ఉంచే (ప్రస్తుతం చేతిలో ఉన్న పనులు పూర్తి చేసిన తరువాత మళ్లీ మొదలుపెట్టేందుకు వీలుగా) పనులుగా వర్గీకరించాలా అన్న విషయాన్ని పరిగణించాలి.

కొన్ని పనులను మధ్యలోనే వదిలి పెట్టడం వల్ల పురోగతిలో ఉన్న పనుల సంఖ్య చాలా ఎక్కువగా కనిపిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తూ ఒక బ్లాకులో ఉన్న రైతులందరి పనులను ఒకే పని సంఖ్యకు తీసుకుని వస్తూ తద్వారా ఒక గ్రామపంచాయితీలోని డిమాండు మొత్తాన్ని తీర్చేలా ఒక ప్రాజెక్టు తరహా ప్రణాళికను చేపడతామని బదులిచ్చింది (2012 ఆగష్టు).

## 8.4 సహ డిపార్టుమెంటులు ఎక్కువ సామగ్రితో పనులను అమలు చేయడం

పంచాయితీ రాజ్ డిపార్టుమెంటు (గ్రామపంచాయితీ కాకుండా అమలు చేస్తున్న సంస్థలో ఒకటి) ఎంజిఎన్ఆర్ఈజిఎ అమలు చేస్తున్న పనుల్లో (63307) ప్రధానభాగం రోడ్లలో గ్రేడ్ II వాటర్ బౌండ్ మెకడం పనులు, గ్రామ పంచాయితీ కార్యలయ భవనం పనులు. ఈ పనుల్లో అధిక స్థాయిలో సామగ్రి అవసరం అవుతుంది (90 శాతం నుంచి 100 శాతం వరకు) కనుక మస్టర్ల నిర్వహణలో తీవ్రమైన ఇతర లోపాల దృష్ట్యా ఆ పనులలో చాలావరకు ఈ కింద పేర్కొన్న విధంగా చట్టంలోని షెడ్యూలు I పేర్కొన్న అర్హమైన పనుల వర్గీకరణ కిందకు రావు.

> *"...9. నైపుణ్యం అవసరమైన పనివారి వేతనాలు, పాక్షికంగా నైపుణ్యం అవసరమైన పనివారి వేతనాలతో సహా ప్రాజెక్టుల్లోని సామగ్రి భాగం మొత్తం ప్రాజెక్టు మూల్యంలో 40 శాతానికి మించకూడదు..."*

ఈ నివేదికలోని 10వ అధ్యాయంలో చెప్పినట్లుగా వర్క్ ఎగ్జిక్యూటింగ్ మెంబర్ (డబ్ల్యూఈఎం) నమూనా ద్వారా పనులను అమలు చేయడం వల్ల నిబంధనలను మరింతగా అతిక్రమించినట్లవుతుంది.

గ్రామపంచాయితీ స్థాయి వద్ద వేతనాలు - సామగ్రి నిష్పత్తి 60:40 గా ఉండాలంటూ కేంద్ర ప్రభుత్వం 2012 మే నెలలో ఉత్తర్వులు జారీ చేసిన దరిమిలా గ్రామీణ ప్రాంతాలకు సంబంధాల ప్రాజెక్టు (రూరల్ కనెక్టివిటీ ప్రాజెక్ట్ -

ఆర్‌సీపీ) విషయంలో డబ్ల్యూఈఎం ద్వారా పని చేయించే విధానాన్ని 2012 జూన్‌లో మానివేసింది. అంతే గాకుండా గ్రామ పంచాయితీ స్థాయి వద్ద సామగ్రి వాటా 40 శాతం మించకుండా ఉండేలా ధ్రువీకరించు కోవాలంటూ తగిన మార్గదర్శక సూత్రాలను జారీచేసినట్లు, సాఫ్ట్‌వేర్‌ను సవరించినట్లు ప్రభుత్వం తెలిపింది (2012 ఆగష్టు).

## 8.5 పని కేటగిరీని బట్టి కీలకమైన ఆడిట్ అంశాలు

2012 జనవరి నుంచి 2012 ఆగష్టు వరకు ఎంపిక చేసిన ఆరు జిల్లాల్లో క్షేత్రస్థాయికి వెళ్లి భౌతికంగా పరిశీలించిన పనుల వివరాలు ఇలా ఉన్నాయి.

*పట్టిక 20 - నమూనాకు ఎంపిక చేసిన పనుల వివరాలు*

(పనుల సంఖ్య)

| పని కేటగిరి | మొత్తం | పూర్తి అయినవి | పురోగతిలో ఉన్నవి |
|---|---|---|---|
| భూమి అభివృద్ధి | 419 | 139 | 280 |
| నీటి సంరక్షణ - పొదుపు[29] | 871 | 508 | 363 |
| తోటల పెంపకం | 321 | 141 | 180 |
| రోడ్లను వేయడం | 187 | 88 | 99 |
| భారత్ నిర్మాణ్ రాజీవ్ గాంధీ సేవా కేంద్ర భవనాల నిర్మాణం | 18 | 1 | 17 |
| మొత్తం | **1816** | **877** | **939** |

*మూలం: నమూనాకు ఎంపిక చేసిన పనులు*

జిల్లాల వారీ వివరాలను ***అనుబంధం-3***లో ఇవ్వడం జరిగింది.

నమూనాకి ఎంపిక చేసిన 1816 పనులలో ఆడిట్ ప్రధానంగా కనుగొన్న అంశాలను కేటగిరీల వారీగా వర్గీకరించి ఈ కింద వివరించడం జరిగింది:

### 8.5.1 భూమి అభివృద్ధి పనులు

నిర్దేశిత కేటగిరీల కుటుంబాలకు (ఎస్సీ/ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులకు) చెందిన బీడు భూముల మీద వివిధ రకాల అంశాలను చేపట్టడం భూముల అభివృద్ధి పనుల కిందకు వస్తాయి. వాటిలో జాలిఫ్లోరాను తొలగించడం, పొదలను నిర్మూలించడం, పెద్ద కాండాలను తీసివేయడం, బండలను, రాళ్లను ఏరివేయడం, సమతల కందకాలను తవ్వడం వంటివి ఉంటాయి. ఈ కేటగిరి కిందకు వచ్చే వాటిలో 419 పనులను ఆడిట్ ఎంపిక చేసుకుని పత్రాలను పరీక్షించడం, పని జరిగే స్థలాన్ని భౌతికంగా పరిశీలించడం జరిగింది.

- పనులు జరిగే స్థలాలను భౌతికంగా పరీక్షించినప్పుడు 60 పనుల (₹ 1.12 కోట్ల ఖర్చుతో కూడుకున్న పనులు) విషయంలో జాలిఫ్లోరా, పొదలను తొలగించినా, రాళ్లను, బండలను, పెద్ద కాండాలను తొలగించకుండా అలాగే ఉంచేయడం వల్ల కూడా ఆ భూముల్లో ఇంకా వ్యవసాయం జరగడం లేదు, వాటిని సాగుయోగ్యం చేయాలన్న ఉద్దేశం నెరవేరలేదు. పైగా ఒక కేసులో ప్రజాసంస్థలు / ఉన్నత పాఠశాలల వంటి అర్హత లేని భూముల్లో కూడా భూముల అభివృద్ధి పనులను (ఖర్చు₹ 2.18 లక్షలు) చేశారు. మరో రెండు కేసుల్లో అప్పటికే సాగుయోగ్యంగా ఉన్న భూముల్లో ఈ పనులను చేశారు (ఖర్చు ₹ 0.22 లక్షలు).

[29] చిన్న తరహా చెరువులను, ఊటచెరువులను, పొలంకుంటలను తవ్వడం, కాలువల్లో, ఫీడర్ కాలువల్లో, పొలంకాల్వల్లో, చెక్‌డ్యామ్‌లలో పూడిక తీయడం వంటివి



పని సంఖ్య: 1318050050004061615
గ్రామపంచాయితీ / మండలం / జిల్లా :పెండేకల్లు / తుగ్గలి / కర్నూలు
పెట్టిన ఖర్చు: ₹ 49,501
రాళ్లను తొలగించని కారణంగా పని పూర్తి కాలేదు



పని సంఖ్య: 121723209007011086
గ్రామపంచాయితీ / మండలం / జిల్లా : భోగినేపల్లే / రాప్తాడు / అనంతపురం
పెట్టిన ఖర్చు: ₹ 11,166
భూమి గులకరాళ్లతో నిండిపోయింది. సాగుయోగ్యం కాదు.



పని సంఖ్య: 152053603002040156
గ్రామ పంచాయితీ/మండలం/ జిల్లా : గడ్డమల్లయ్య గుడా/ యాచారం / రంగారెడ్డి
పెట్టిన ఖర్చు: ₹ 5,29,897
జూలీఫ్లోరాను తొలగించని కారణంగా భూమి సాగు కాకుండా ఉండిపోయింది.



పని సంఖ్య: 232864922020010672
గ్రామపంచాయితీ / మండలం / జిల్లా : బెట్టతాండ/ నేరేడుచెర్ల/ నల్గొండ
పెట్టిన ఖర్చు: ₹ 49,195
రాళ్లను, గులకరాళ్లను తొలగించని కారణంగా భూమి సాగు కాకుండా ఉండిపోయింది.

ఆడిట్ కనుగొన్న అంశాలను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తూ వేతనార్థుల డిమాండును తీర్చేందుకై, భారీ సంఖ్యలో భూమి అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ఐతే కొన్ని పనులను మధ్యలోనే ఆపివేయడం వల్ల చాలా పనులు ఇంకా పురోగతిలో ఉన్నట్లుగా చూపించడం జరిగిందని తెలిపింది (2012 ఆగస్టు/2013 ఫిబ్రవరి). నీటి సౌకర్యం లేకపోవడం వల్ల, కొన్ని మండలాల్లో వర్షాభావ పరిస్థితుల వల్ల భూములను సాగు చేయలేకపోయామని, నీటి సౌకర్యం ఉన్నా కూడా సాగు లేని చోట్ల రైతులను ప్రోత్సహించడం జరుగుతోందని కూడా ప్రభుత్వం తెల్పింది. పెద్ద బండలను, రాళ్లను, మోడులను తీయకపోవడం వల్ల పని చేయడం కష్టమై వేతనార్థులు ఉత్సాహం చూపించడం లేదని ఆపాదించడం జరిగింది. ప్రాంతమంతా గులక రాళ్లమయంగా ఉండడం, ఒకే చోట రెండోసారి గులక రాళ్లను ఏరే పనికి సాఫ్ట్‌వేర్ అనుమతించకపోవడం వల్ల గులకరాళ్లను తీయడం, నదీ ప్రవాహం కారణంగా నేలను చదును చేయడం కష్టంగా ఉందని పేర్కొనడం జరిగింది.

- 23 సమతల కంటూరు కందకాల పనుల విషయానికి వస్తే (ఖర్చు ₹ 39.80 లక్షలు) తవ్విన మట్టిని వేయాల్సినంత దూరంలో వేయలేదని, మట్టిపెళ్లలను కొట్టకుండా అలాగే ఉంచేశారని, అవసరమైన మేరకు

కాలువ పక్క భాగాలను వంపు చేయలేదని, ఫలితంగా తవ్విన మట్టి మళ్లీ కాలువలోకి పడిపోయే (ముఖ్యంగా వానలొస్తే) ప్రమాదం ఉందని ఆడిట్ గమనించింది.



పని సంఖ్య: **152053601001010164**

గ్రామపంచాయితీ / మండలం / జిల్లా: తూలేకుర్ద్ / యాచారం /రంగారెడ్డి

పెట్టిన ఖర్చు: **₹ 3,90,046**

**నిరంత ర సమతల కందకాలను భారీ మూల్యంతో అంచనా వేయడం జరిగింది కానీ లబ్ధిదారులైన రైతులకు గరిష్ట లబ్ధి జరిగేలా పని అమలు కాలేదు.**



పని సంఖ్య: **030312033040060966**

గ్రామపంచాయితీ / మండలం / జిల్లా: మల్లాం /బుచ్చయ్యపేట / విశాఖపట్నం

పెట్టిన ఖర్చు: **₹ 63,922**

**వాన నీటి నిల్వ నిర్మాణాల కోసం కందకాలను తవ్వడం జరిగింది. కానీ మట్టిపెళ్లలను కొట్టకుండా అలాగే ఉంచేశారు.**

సమతల కందకాల విషయంలో ఆడిట్ కనుగొన్న అంశాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్పందిస్తూ (2012 ఆగష్టు) రాతినేల అయిన దృష్ట్యా వాలు చేయాల్సిన అవసరం లేదని బదులిచ్చింది. ఫొటోల నేపథ్యంలో ఈ సమాధానం సమంజసం అనిపించడం లేదు. నేల గట్టిగా ఉన్నందువల్ల, చేతితో పగులకొట్టిన రాళ్లు (హ్యాండ్ బ్రోకెన్ గ్రానేట్) దొరకని కారణంగా కొన్ని చోట్ల వాలుకు మెరుగులు దిద్దే పని (డ్రెస్సింగ్) చేసేందుకు లబ్ధిదారులు సుముఖంగా లేరు. అంతేకాకుండా కందకాలను నిర్వహించేందుకు కేటాయింపులు లేవని కూడా ప్రభుత్వం పేర్కొంది.

భూమి అభివృద్ధికి సంబంధించిన పలు పనులు ఉపయోగకరంగా ఉన్నాయని ఆడిట్ గమనించింది. ఈ కింది ఫొటోలను బట్టి ఆ విషయం రూఢి అవుతోంది.



పని సంఖ్య: **152020214017010125**

గ్రామపంచాయితీ /మండలం /జిల్లా: వెల్చాల / మోమిన్‌పేట / రంగారెడ్డి

పెట్టిన ఖర్చు: **₹ 6,97,246**

భూమి సాగులోకి వచ్చింది



పని సంఖ్య: **152020208010060211**

గ్రామపంచాయితీ / మండలం / జిల్లా:మోమిన్‌పేట/మోమిన్‌పేట / రంగారెడ్డి

పెట్టిన ఖర్చు: **₹ 5,57,747**

భూమిసాగులోకి వచ్చింది

### 8.5.2 నీటి సంరక్షణ / వర్షాభావ పరిస్థితులను నివారించడం

ఈ పనుల్లో చిన్నతరహా నీటిపారుదల చెరువులు, ఊట చెరువులు, పొలం చెరువులు, చెక్‌డ్యాములు, కాలువల్లో, ఫీడర్ కాలువల్లో, పొలం కాలువల్లో, కందకాల్లో పూడిక తీయడం ఉన్నాయి. ఈ కేటగిరీ కింద 871 పనులను మచ్చుకు తనిఖీ చేయడం జరిగింది. వాటిల్లో 508 పనులు పూర్తి కాగా, 363 పురోగతిలో ఉన్నాయి.

- చిన్న తరహా నీటిపారుదల చెరువులు, ఊటచెరువులు, పొలం చెరువులకు సంబంధించిన 51 పనుల విషయంలో (ఖర్చు ₹ 3.13 కోట్లు) కట్ట/కరకట్ట ఏర్పాటు ఏకరూపకంగా లేదని ఆడిట్ పరిశీలనలో వెల్లడైంది. కట్టలనుగట్టిపరచలేదు. పైగా కొన్ని చోట్ల కట్ట ఎత్తు అసాధారణంగా ఎక్కువగా ఉంది. కట్ట పై భాగం వెడల్పు సమంగా లేదు. ఫలితంగా వానాకాలంలో మట్టి జారిపడే అవకాశం ఉంది. పైగా రాతి అద్దుడు (రివెట్‌మెంట్) పని చేయలేదు లేదా దెబ్బతినింది. తూములను మూసేశారు లేదా ఆ పనులను అసలు చేయలేదు.



పని సంఖ్య: **131812802002012770**
గ్రామపంచాయితీ /మండలం/జిల్లా: పోతుగల్/కృష్ణగిరి/కర్నూలు
పెట్టిన ఖర్చు: **₹ 8,71,582**
రాతి అద్దుడు (రివెట్‌మెంట్) లేకుండానే కట్టను పూర్తి చేశారు



పని సంఖ్య: **232935613011050110**
గ్రామపంచాయితీ/మండలం/జిల్లా: వర్కాల/చింతపల్లి/నల్గొండ
పెట్టిన ఖర్చు: **₹ 16,61,684**
తూము కట్టలేదు. ఆ ఖాళీని గోడకట్టి మూసేశారు.



పని సంఖ్య: **030312020024050029**
గ్రామపంచాయితీ/మండలం/జిల్లా: గున్నెంపూడి/బుచ్చయ్యపేట /విశాఖపట్నం
పెట్టిన ఖర్చు: **₹ 24,49,785**
నేలకోత కారణంగా తూము పూడుకుపోవడంతో ఆయకట్టు సాగునీరు అందించాలన్న లక్ష్యమే దెబ్బతినింది.



పని సంఖ్య: **121712613012010417**
గ్రామపంచాయితీ/మండలం/జిల్లా: కేకే అగ్రహారం/ బుక్కరాయసముద్రం/అనంతపురం
పెట్టిన ఖర్చు: **₹ 44,984**
నేల కోత కారణంగా కట్ట బలహీనపడడం

ఈ వ్యాఖ్యలకు ప్రతిస్పందిస్తూ చిన్నతరహా నీటిపారుదల చెరువలకు రాతి అద్దుడు పనిలో మిగిలి ఉన్న దాన్ని పూర్తి చేస్తామని, సరైన జ్ఞానం లేని కారణంగా ఇంజనీర్లు తూములను, మిగులు జలాల నీటిదోవలను అంచనాల్లో పొందుపర్చడం మర్చిపోయారని రాష్ట్రప్రభుత్వం బదులిచ్చింది (2012 ఆగస్టు / 2013 ఫిబ్రవరి). పొలంచెరువుల్లో రాతి అద్దుడు పని చేయకపోవడానికి కారణాలను వివరిస్తూ ఖర్చు బాగా ఎక్కువైన దృష్ట్యా రైతులు ఆ పనిని చేయించుకోవడానికి సుముఖంగా లేరని తెల్పింది. ఐతే, ఖర్చును లబ్ధిదారుడు భరించడు కనుక ఈ సమాధానం అంగీకారం కాదు. గట్టినేల కారణంగా పొలం చెరువులకు రాతికట్టలు అవసరంలేదని చెప్పింది. ఐతే, అంచనాల్లో ఈ అంశాన్ని చేర్చిన దృష్ట్యా సమాధానం సమంజసంగా తోచడం లేదు.

క్షేత్రస్థాయిలో ఆడిట్ సందర్శన సందర్భంగా గమనించిన రెండు పొలం చెరువుల పనులు సంతృప్తికరంగా ఉన్నాయి.



పని సంఖ్య: **40331 (చివరి 5 అంకెలు)**
గ్రామపంచాయితీ/మండలం/జిల్లా: పోతుగల్/కృష్ణగిరి/కర్నూలు
పెట్టిన ఖర్చు: **₹ 7,95,495**



పని సంఖ్య: **40372 (చివరి 5 అంకెలు)**
గ్రామపంచాయితీ/మండలం/జిల్లా:కంబాలపాడు/కృష్ణగిరి/కర్నూలు
పెట్టిన ఖర్చు: **₹ 3,81,036**

- కాలువలు, ఫీడర్, పొలం కాల్వలలో పూడికతీత వర్గానికి చెందిన 84 పనులకు (ఖర్చు: ₹ 1.85 కోట్లు) సంబంధించి పొదలు మళ్లీ పెరిగాయని, పూడిక మళ్లీ వచ్చి చేరిందనీ ఆడిట్ గమనించింది. కాల్వలను అటు నీటి వనరు వరకు తీసుకుపోకుండానో, లేదా ఇటు పొలాలకు చేర్చకుండానో ఉన్న సందర్భాలు, గత 15 ఏళ్లుగా నీటి ప్రవాహమే లేని కాలువల్లో పూడిక తీత పనులను చేయడమో చూస్తే పనుల ప్రణాళిక లోపభూయిష్టంగా ఉందని అవగతమౌతుంది. పక్కల వెంబడి తగినంత వాలు లేకపోవడం, కట్టలను తగినంతగా గట్టి చేయకపోవడం, నీరు చేరాల్సిన చెరువులు ఎక్కువ ఎత్తులో, చేర్చే కాల్వలు తక్కువ ఎత్తులో ఉండడం పనులకు సరిగ్గా రూపకల్పన చేయలేదని సూచిస్తున్నాయి. పూడికతీత సమ స్థాయిలో లేక పోవడం, ఫీడర్ కాల్వలు లేకపోవడం, పిల్ల కాల్వలు రోడ్డు స్థాయికి ఉండడంతో నీటివనరు నుంచి పొలాలకు నీటి ప్రవహం ఆటంకాలు లేకుండా స్వేచ్ఛగా సాగే అవకాశాలు చాలా తక్కువ.

| పొలం / ఫీడర్ కాల్వలు | |
|---|---|
|  |  |
| పని సంఖ్య: **020212922029010273**<br>గ్రామపంచాయితీ /మండలం /జిల్లా: బుడతానపల్లె / గంట్యాడ / విజయనగరం<br>పెట్టిన ఖర్చు: **₹ 2,37,519**<br>పూడిక పూర్తి అయ్యాక కూడా ఈ పని నిరుపయోగమే ఎందుకంటే కాలువకు లోతు లేదు, రోడ్డులా కనిపిస్తోంది. | పని సంఖ్య: **121723202001030081**<br>గ్రామపంచాయితీ /మండలం /జిల్లా: ప్రసన్నాయపల్లె / రాప్తాడు / అనంతపురం<br>పెట్టిన ఖర్చు: **₹ 1,63,340**<br>నీటి వనరు, నిర్వహణ లేక ఎండిపోయిన పిల్ల కాల్వ (పొలం కాల్వ) |
|  |  |
| పని సంఖ్య: **121723210008020822**<br>గ్రామపంచాయితీ /మండలం/జిల్లా: గండ్లపర్తి / రాప్తాడు / అనంతపురం<br>పెట్టిన ఖర్చు: **₹ 17,711**<br>సెక్షనింగ్, కాంపాక్టింగ్ (గట్టిచేయడం) జరుగలేదు | పని సంఖ్య: **232864922020030205**<br>గ్రామపంచాయితీ /మండలం /జిల్లా: బెట్టతాండ / నేరేడుచెర్ల / నల్గొండ<br>పెట్టిన ఖర్చు: **₹ 16,402**<br>ఫీడర్ కాల్వలో మళ్లీ పెరిగిన పొదలు, మళ్లీ చేరిన పూడిక |

మట్టిబెడ్డలను చితకగొట్టే అంశానికి తొలి అంచనాలో వీలు కల్పించలేదని, వీటిని ప్రత్యేకించి జత చేసి పనిని అన్ని విధాలుగా పూర్తిచేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్పందించింది (2012 ఆగష్టు / 2013 ఫిబ్రవరి). పశువుల రాకపోకల వల్ల, భారీ వర్షాల కారణంగా పూడిక తీసిన మట్టి కాల్వల్లో మళ్లీ చేరిందని, గట్టినేల ఉన్నందువల్ల వేతనార్థులు పనిని చేపట్టకపోవడం వల్ల పూడికతీత పని అస్తవ్యస్తంగా ఉందని కూడా తెల్పింది. 15 ఏళ్లుగా నీరు ప్రవహించని కాల్వలో పని చేపట్టిన విషయానికి వస్తే ఆయా సంవత్సరాల్లో మంచి వానలు వస్తాయని ఆశించి గ్రామసభల్లో ఈ పనులను ప్రతిపాదించడం జరిగింది. తమకు శాశ్వతమైన నీటి వనరు ఉన్నదని రైతులు నిర్ణయించడం వల్ల కొన్ని ఫీడర్ కాల్వలు అవసరం పడలేదు. నీటి లభ్యత లేని కారణంగా చిన్న తరహా నీటి పారుదల చెరువు అరుదుగా వినియోగమవుతోంది. పనుల ఎంపిక సరిగ్గా లేదని ఇవి సూచిస్తున్నాయి.

అనంతపురంలోని రాప్తాడు మండలంలో సెక్షనింగు, కట్టను గట్టిపర్చడం వంటి విషయానికి వస్తే ఆడిట్ ఎత్తి చూపిన అంశాలను సరిదిద్దుతామని ప్రభుత్వం తెలిపింది (2013 ఫిబ్రవరి)

- చెక్ డ్యాముల కింద 3 పనుల (ఖర్చు ₹10.32 లక్షలు) విషయంలో, దెబ్బతినకుండా వాటిని పరిరక్షించె మత్తడి (వీర్) లను ఏర్పాటు చేయలేదు. ఫలితంగా చెక్‌డ్యామ్‌లకు కొట్టుకుపోయే ప్రమాదం ఉంది.

| చెక్‌డ్యాములు | |
|---|---|
|  |  |
| పని సంఖ్య: **027050311034010001**<br>గ్రామపంచాయితీ/మండలం/జిల్లా:తిట్టిరి/కురుపాం/విజయనగరం<br>పెట్టిన ఖర్చు: **₹ 7,56,754**<br>తలాన్ని పరిరక్షించి, నీరు ఆటంకాలు లేకుండా ప్రవహించే విధంగా యాప్రాన్‌కు ఒక వైపున ఫ్లోరింగ్ గానీ లైనింగ్‌ను గానీ చేయలేదు. | పని సంఖ్య: **232935616016010072**<br>గ్రామపంచాయితీ/మండలం/జిల్లా: తీడిదు /చింతపల్లి / నల్గొండ<br>పెట్టిన ఖర్చు: **₹ 1,68,076**<br>చెక్‌డ్యాములను పరిరక్షించే మత్తడిలను నిర్మించలేదు. |

తూము గేట్లకు అంచనాల్లో కేటాయింపులు లేవని రాష్ట్ర ప్రభుత్వం సమాధానమిచ్చింది (2012 ఆగష్టు). ప్రణాళికరచన సరిగ్గా లేదని ఇది సూచిస్తోంది.

### 8.5.3 తోటల పెంపకం

తోటల పెంపకం పనులను ఉద్యానశాఖ, అటవీ శాఖల సమ్మేళనంతో ప్రధానంగా అమలు చేశారు. ఈ కోవలోకి వచ్చే మహాత్మాగాంధీ బండ్ అండ్ ప్లాంటేషన్ (కట్టల నిర్మాణం, మొక్కలు నాటడం), పండ్లనిచ్చే మొక్కలు నాటడం, టేకు చెట్ల పెంపకం, చెరువు దాపుల్లో మొక్కలు నాటడం, మేతమొక్కజొన్నల పెంపకం, పశుగ్రాసం కోసం జొన్నల పెంపకం, పళ్ల చెట్లు, టేకు బెడ్లు, ప్రైమరీ బెడ్, బ్యాగుల్లో మొక్కలను పెంచే నర్సరీలు మొదలైన వాటిని మచ్చుకు తనిఖీ కోసం, సంబంధిత శాఖ రికార్డులతో పోల్చి చూసేందుకు భౌతికంగా సందర్శన కోసం ఎంపిక చేసుకోవడం జరిగింది. 321 పనులను ఎంపిక చేయగా అందులో 141 పూర్తి అయ్యాయి, 180 పురోగతిలో ఉన్నాయి.

- *బతికిన మొక్కలు స్వల్పం*

  భౌతికంగా చేసిన తనిఖీ సందర్భంగా 32 పనుల (ఖర్చు ₹ 29.94 లక్షలు) విషయంలో కాలం కాని కాలంలో వేయడం వల్ల, లేదా నీటి వనరును గుర్తించకపోవడం వల్ల మొక్కలు బతకలేదని లేదా చాలా స్వల్పంగా మాత్రమే బతికాయని గమనించడం జరిగింది. 4 పనుల్లో (ఖర్చు ₹ 17.59 లక్షలు) కట్టల మీద వేసిన మొక్కలను రక్షించి నిర్వహించేందుకు (ఇనుప కంచెలను వేయడం వంటి) చర్యలు తీసుకోలేదని లేదాచాలా స్వల్పంగా తీసుకున్నారని, దీని వల్లా, ఎరువులు, క్రిమిసంహారక మందులు వేయడం వంటివి చేపట్టకపోవడం వల్లా మొక్కలు బతకడం తగ్గిపోయింది.



పని సంఖ్య: **131805013008040189**

గ్రామపంచాయితీ/మండలం/జిల్లా: శభాష్‌పురం/తుగ్గలి/కర్నూలు

పెట్టిన ఖర్చు: **₹ 4,20,738**

ఉద్యానకృషి కింద పెంచిన మొక్కలు క్షేత్ర సందర్శనలో సదరు స్థలం వద్ద కనబడలేదు.



పని సంఖ్య: **037012022026020011**

గ్రామపంచాయితీ/మండలం/జిల్లా:తురకలపూడి/బుచ్చయ్యపేట / విశాఖపట్నం

పెట్టిన ఖర్చు: **₹ 1,38,000**

టేక్ బెడ్‌లో బతికిన మొక్కలు **25** శాతం



పని సంఖ్య: **121722617014040459**

గ్రామపంచాయితీ/మండలం/జిల్లా: సిద్ధరామాపురం/ బుక్కరాయసముద్రం/అనంతపురం

పెట్టిన ఖర్చు: **₹ 90,164**

బతికిన మొక్కలు చాలా స్వల్పం



పని సంఖ్య: **121712607004042158**

గ్రామపంచాయితీ/మండలం/జిల్లా: కొర్రపాడు/ బుక్కరాయసముద్రం/అనంతపురం

పెట్టిన ఖర్చు: **₹ 1,63,564**

బతికిన మొక్కలు చాలా స్వల్పం.

వర్షాభావ పరిస్థితుల కారణంగా మొక్కలు చనిపోయాయని రాష్ట్రప్రభుత్వం తన ప్రతిస్పందనలో తెల్పింది (2012 ఆగష్టు / 2013 ఫిబ్రవరి); ఐతే, తాజా ఋతుపవనాల వానలతో ఎండిపోయిన 30 శాతం మొక్కలు బతికాయని, చనిపోయిన వాటి స్థానే కొత్త వాటిని 2012 లో పూర్తి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయనీ తెలిపింది. అనువైన నేల స్వభావం, తగిన వాతావరణాన్ని పట్టించుకోకుండా మొక్కలను ఎంచుకున్నందున ఈ సమాధానం అంగీకారం కాదు. నిర్వహణ కోసం రైతులకు ఇచ్చే మొత్తాలను విడుదల చేసినా నేల స్వభావం కారణంగా మొక్కలు ఎండిపోయాయని, రైతులు నిర్వహణ పట్ల శ్రద్ధ చూపించలేదని, తరువాతి సంవత్సరాల్లో నిర్వహణ గ్రాంటును విడుదల చేయలేదని కూడా తెలిపింది. మొక్కలను నాటే ముందు నేలస్వభావాన్ని సర్వే చేయలేదని ఇది సూచిస్తోంది.

రైతుల వద్ద శాశ్వతమైన నీటి వనరుగా బోర్‌వెల్స్ ఉన్నాయని ధ్రువీకరించుకున్న తరువాతనే ఫలాలనిచ్చే మొక్కలను పెంచడం చేపట్టడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల కారణంగా 2011-13 సంవత్సరంలో మొక్కలు ఎండిపోయాయి. శాశ్వతమైన నీటి వనరు ఉన్న ప్రాంతాల్లోనే

ఫలాలను ఇచ్చే మొక్కలను పెంచాలి కనుక ఈ సమాధానం సమంజసం కాదు. శాశ్వతమైన నీటి వనరును గుర్తించడంలో డిపార్టుమెంటు వైఫల్యం వల్ల మొక్కలు ఎండిపోయాయి.

మొక్కలను కాపాడేందుకు తగిన చర్యలు చేపట్టకపోవడం విషయానికి వస్తే రక్షణ కంచెలకు రిపేర్లకు, తదనంతర సంవత్సరాల్లో నిర్వహణ కోసం తరువాతి రిపేర్లకు అంచనాల్లో కేటాయింపులు చేయడం జరిగింది. మొక్కలు బతికినప్పుడే కంచెలకు నిర్వహణ లేదా రిపేర్లు అన్న అంశం తలెత్తుతుంది కనుక డిపార్టుమెంటు సమాధానం సరి కాదు.

అంతేకాకుండా, పశువులు టేకు మొక్కలను తినవు కనుక వాటికి పశువులనుంచి ప్రమాదం లేదని కూడా తెల్పింది. ప్రతి నర్సరీని సంరక్షించేందుకు అటవీ శాఖ ఒక వనసేనక్‌ను నియమించిందని కూడా తెల్పింది. ఐతే, ఈ విషయాన్ని నిరూపించే ఋజువులను మాత్రం సమర్పించలేదు.

- *నర్సరీలను నిర్వహించేందుకు స్థలం ఎంపిక అసమంజసం*

విజయనగరం జిల్లాలోని గంట్యాడ మండలంలో ఒక పనిని తనిఖీ చేయగా (ఖర్చు ₹ 1.14 లక్షలు)నర్సరీల నిర్వహణకు, బెక్‌బెడ్‌లకు ప్రభుత్వ భూములకు బదులుగా ప్రేవేటు భూముల్లో చేపట్టడం వల్ల భూమి ఎంపిక సహేతుకంగా లేదని వెల్లడి అయింది. ఈ నర్సరీలను ప్రభుత్వ భూములలో లేదా లబ్ధిదారుల భూములలో నిర్వహించినట్లైతే, సింటెక్స్ ట్యాంకు, నీటి సరఫరా వగైరా వంటి మౌలిక సదుపాయాల వల్ల కలిగే ప్రయోజనం ప్రభుత్వానికి గానీ, లబ్ధిదారులకు గానీ సహజంగానే లభించేవి.

నీటి సదుపాయంతో పాటు ఉన్న ప్రభుత్వ భూములు అందుబాటులో లేని కారణంగా ప్రైవేటు భూముల్లో నర్సరీలను నిర్వహించాల్సిన వచ్చిందని రాష్ట్ర ప్రభుత్వం (2012 ఆగష్టు) పేర్కొంది. ప్రైవేటు భూముల్లో నిర్వహించడం వల్ల ఏర్పడే ప్రతికూల పర్యవసానాల విషయంలో బదులివ్వని దృష్ట్యా ఈ సమాధానం అంగీకారం కాదు.

పశుగ్రాసాన్ని పెంచడం, ఎవెన్యూ ప్లాంటేషన్, కట్టల మీద మొక్కల పెంపకం సంతృప్తికరంగా ఉన్నాయని ఆడిట్ గమనించింది.

### 8.5.4 ఇతర అంశాలు

#### *8.5.4.1 రోడ్ల నిర్మాణం*

ఈ కోవ కింద ఎస్‌సీ /ఎస్‌టీ జనావాస ప్రాంతాలకు లేదా సమతల ప్రాంతాలకు రాకపోకల కోసం క్రాస్ డ్రైనేజి పనులతో సహా డబ్ల్యూబీఎం గ్రేడ్ II వరకు రోడ్ల నిర్మాణం, అదే విధంగా వ్యవసాయ భూములకు, ఎస్‌టీ కాలనీలకు రాకపోకలకు క్రాస్ డ్రైనేజి పనులతో సహా గ్రావెల్ రోడ్ల నిర్మాణం, వ్యవసాయ భూములకు సింగిల్ రోడ్ల నిర్మాణ, స్మశానాలకు గ్రావెల్ రోడ్ల నిర్మాణం వంటి పనులను ఎంపిక చేసి, క్షేత్ర స్థాయిలో భౌతిక సందర్శన కూడా నిర్వహించారు. మచ్చుకు తనిఖీ చేసిన పనులన్నీ జిల్లా స్థాయిలో పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అమలు చేసింది. 187 పనులను ఎంపిక చేయగా అందులో 88 పనులు పూర్తి అయ్యాయి, 99 పనులు పురోగతిలో ఉన్నాయి.

క్షేత్ర స్థాయిలో చేసిన భౌతిక సందర్శనలో 9 పనుల (ఖర్చు₹ 49.79 లక్షలు) విషయంలో కట్టను గట్టిపరచడం జరుగలేదని, కొన్ని చోట్ల బెర్ములను అమలు చేయలేదని, ఇంకొన్ని చోట్ల క్యాంబర్‌ను సరిగ్గా చేయలేదని అందువల్ల గుంటలు, పాట్ హోల్స్ ఏర్పడ్డాయని గమనించడం జరిగింది. 6 పనుల్లో (ఖర్చు ₹ 93.60 లక్షలు) రోడ్లు నిర్మాణం వల్ల ఒక చిన్న తరహా నీటిపారుదల చెరువుకు దారి తీసే ఫీడర్ కాలువ మూసుకుపోయింది, మరికొన్ని చోట్ల రోడ్డును దాటుతున్న వాగుకోసం కట్టిన కల్వర్టును కట్టలేదు, ఇంకొన్ని కేసుల్లో రోడ్లను సమీపంలో ఉన్న

జనావాసాలకు కలుపలేదు. ఎంజిఎన్ఆర్ఈజిఏ మార్గదర్శక సూత్రాలకు విరుద్ధంగా విజయనగరం జిల్లాలో సిమెంటు కాంక్రీటు పనిని ఒకదానిని (ఖర్చు ₹ 15.43 లక్షలు) గమనించడం జరిగింది.



పని సంఖ్య: **127043210008080001**
గ్రామపంచాయితీ/మండలం/జిల్లా: గాండ్లపర్తి/రాప్తాడు/అనంతపురం
పెట్టిన ఖర్చు: **₹ 3,12,222**
తుప్పలను కొట్టడం పూర్తి అయింది కానీ రోడ్డును వేసే ప్రధాన పని వదిలి వేయడం జరిగింది



పని సంఖ్య: **232935616480066**
గ్రామపంచాయితీ/మండలం/జిల్లా: మేల్వాళ్లపల్లి/చింతపల్లి/నల్గొండ
పెట్టిన ఖర్చు: **₹ 2,69,099**
లోపభూయిష్టంగా ఉన్న సింగిల్ లేయర్ మెటల్ రోడ్డు



పని సంఖ్య: **037072024029080001**
గ్రామపంచాయితీ/మండలం/జిల్లా: కొడంపాలెం/బుచ్చయ్యపేట/విశాఖపట్నం
పెట్టిన ఖర్చు: **₹ 13,86,498**
ఈ రోడ్డు మీద కల్వర్టు డ్రైనుకు కేటాయింపు లేదు. కల్వర్టు లేకపోతే రోడ్డును వేసిన ఉద్దేశమే నెరవేరదు. ఎందుకంటే ఆ ప్రాంతం వానాకాలంలో నీట మునుగుతుంది.



పని సంఖ్య: **270503110820800001**
గ్రామపంచాయితీ/మండలం/జిల్లా: తిట్టిరి/కురుపాం/విజయనగరం
పెట్టిన ఖర్చు: **₹ 15,42,892**
ఎంజీ ఎన్ఆర్ఈజిఎస్ మార్గదర్శక సూత్రాల ప్రకారం, సిమెంటు కాంక్రీటు రోడ్లను చేపట్టకూడదు. ఐతే, చట్టానికి విరుద్ధంగా ఈ పని కింద రోడ్డులో సీసీ ప్యాచ్ పనులను అమలు చేశారు.

ఆడిట్ ఎత్తి చూపిన పొరపాట్లను సరిదిద్దుతామని, వదిలి వేసిన పనులను పూర్తి చేస్తామని ప్రభుత్వం బదులిచ్చింది (2012 ఆగస్టు/2013 ఫిబ్రవరి). ఇక రోడ్డు నిర్వహణ సరిగ్గా లేని విషయానికి వస్తే, రాష్ట్ర స్థాయిలో ముఖ్య నాణ్యత నియంత్రణ అధికారిని ఒక నివేదికను సమర్పించాలని కోరనున్నట్లు పేర్కొనడం జరిగింది.

### *8.5.4.2 భారత్ నిర్మాణ్ రాజీవ్ గాంధీ సేవా కేంద్రాలు - మండల, గ్రామపంచాయితీ భవనాలు*

ఎంపిక చేసిన ఆరు జిల్లాల్లో 14 పనులను క్షేత్ర స్థాయిలో భౌతికంగా సందర్శించగా 2010, 2011 మధ్య కాలంలో చేపట్టిన పనుల్లో ఒక్కటి కూడా 2012 జూన్ నాటికి పూర్తికాలేదని వెల్లడి అయింది. కొన్ని ఉదంతాల్లో కేవలం స్లాబు మాత్రమే వేశారు. మరికొన్ని కేసుల్లో ఇటుక పని, ప్లాస్టరింగు, తలుపులు, కిటికీలకు షట్టర్లు

బిగించడం, వైరింగు, శానిటరీ పనులు ఇంకా చేయాల్సి ఉంది. ఒక నిర్మాణం ముందు భారీ స్థాయిలో వాడకుండా పడవేసిన ఇసుకను గమనించడం జరిగింది. ఇలా పూర్తి కాని భవనాల మీద ₹ 1.06 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఆడిట్ సందర్శించిన గ్రామపంచాయితీ భవనాల్లో పూర్తి కాకుండా మిగిలి ఉన్న భవనాలు - వాటి పని సంఖ్య, గ్రామ పంచాయితీ, మండలం పేర్లు, ఖర్చుల వివరాలు ఇలా ఉన్నాయి.



పని సంఖ్య: **037072020024090004**

గ్రామపంచాయితీ / మండలం / జిల్లా : గున్నెంపూడి/ బుచ్చయ్యపేట / విశాఖపట్నం

పెట్టిన ఖర్చు: **₹ 9,83,266**

అంచనా వేసిన మొత్తం ఖర్చు చేసినా గ్రామ పంచాయితీ భవనం పూర్తి కాలేదు



పని సంఖ్య : **037072315017090003**

గ్రామపంచాయితీ/మండలం/జిల్లా: అరిపాక/సబ్బవరం/ విశాఖపట్నం

పెట్టిన ఖర్చు : **₹ 7,34,292**

అంచనా వేసిన మొత్తం ఖర్చు చేసినా గ్రామ పంచాయితీ భవనం పూర్తి కాలేదు



పని సంఖ్య: **127041305004090006**

గ్రామపంచాయితీ/మండలం/జిల్లా: ముంతిమడుగు/గార్లదిన్నే/ అనంతపురం

పెట్టిన ఖర్చు: **₹ 9,91,528**

అంచనాల్లో ఎలక్ట్రికల్ ఫిట్టింగులు, లోపలి తలుపులు, ప్లంబింగు, శానిటరీ అంశాలు పొందుపరిచి ఉన్నాయి. కేవలం భవన సివిల్ నిర్మాణం పూర్తి అయింది.



పని సంఖ్య: ఇవ్వలేదు

గ్రామపంచాయితీ/మండలం/జిల్లా: మద్నాపూర్/చింతపల్లి/ నల్గొండ

పెట్టిన ఖర్చు: **₹ 4,68,786**

కేవలం స్లాబు వేశారు. ఇటుక పనికి ప్లాస్టరింగు కాలేదు. తలుపులు, కిటకీలకు షట్టర్లు ఇంకా ఫిక్స్ చేయలేదు.

పెండింగులో ఉన్న పనులను పూర్తి చేస్తామని, ఆ మేరకు ఒక పూర్తి నివేదికను సమర్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం బదులిచ్చింది (2012 ఆగస్టు / 2013 ఫిబ్రవరి ).

## 8.6 కొనుగోలు కార్యకలాపాలు / సరఫరాదారులకు చెల్లింపు

ఈ పథకం కింద సామగ్రి కొనుగోలుకు అనుసరించాల్సిన విధానానికి సంబంధించిన ఆదేశాలను జారీ చేస్తూ (2010 నవంబరు) ప్రజాధనంతో చేసే సామగ్రి కొనుగోలుకు అధికారాలు ఉన్న ప్రతి అధికారి పోటీతత్వానికి

ప్రోత్సాహం, సరఫరాదారులందరికీ సమానమైన అవకాశం ఇవ్వడం ద్వారా పారదర్శకతను పాటించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్దేశించింది. సామాగ్రిని కొనుగోలు చేసేప్పుడు ఆర్థిక నియమావళిని క్షుణ్ణంగా పాటించాలని కూడా పేర్కొంది. సంబంధిత రికార్డులన్నిటినీ పరిశీలనకోసం జాగ్రత్తగా నిర్వహించాలని కూడా తెలిపింది. ఈ ఆదేశాలను కింది స్థాయి అధికారులకు పంపుతూ వివిధ కోవలకు చెందిన పనులకు సామగ్రి కొనుగోలు అంశం మీద తదనంతరం పలు ఉత్తర్వులను జారీ చేసింది.

కొనుగోలుకు సంబంధించి ఆడిట్ కనుగొన్న ముఖ్యమైన అంశాలను ఈ కింద సంగ్రహంగా వివరించడం జరిగింది.

- గ్రామీణ మంత్రిత్వ శాఖ జారీ చేసిన కార్యనిర్వాహక మార్గదర్శక సూత్రాలలోని పేరా 6.3.3 ప్రకారం గ్రామ పంచాయితీల ద్వారా వర్క్ ఎగ్జిక్యూటింగ్ మెంబర్లుగా నియమితులైనాక సామగ్రి కొనుగోలు కోసం వివిధ అధికారుల (సర్పంచులు, మండల పరిషత్ టెరిటోరియల్ సభ్యులు) బ్యాంకు ఖాతాల్లో భారీగా సొమ్ము ఉంటోంది. వెలుగోడు[30] మండలంలో 8 గ్రామ పంచాయితీలకు సంబంధించి సర్పంచి / క్షేత్ర సహాయకులకు సంబంధించిన ఎనిమిది ఉమ్మడి ఖాతాలకు పూడికమట్టి రవాణా కోసం ₹ 3.05 కోట్లను చెల్లించారు. ఈ మొత్తాలకు రికార్డులు లేవు లేదా తప్పుడు/మిథ్యా రికార్డులను సృష్టించారు. ఇలాంటి చెల్లింపులు వంచనాత్మక చెల్లింపులు లేదా నగదు దుర్వినియోగం కిందకు వస్తాయి. సామాజిక ఆడిట్ బృందాలు ఈ దుర్వినియోగాన్ని పట్టుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం బదులిచ్చింది (2012ఆగస్టు). బాధ్యులైన క్షేత్ర స్థాయి సిబ్బందిని సస్పెండు చేసి, ఉద్యోగ పరిసమాప్తి చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు, దుర్వినియోగమైన మొత్తాన్ని ఆర్-ఆర్ చట్టం కింద వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నట్లు కూడా తెల్పింది. రైతు లేదా లబ్ధిదారునికి ఖాతాకే సామగ్రి చెల్లింపులు చేస్తున్నట్లు కూడా వివరించింది.

- నామినేషన్ కోవలో నియమితులైన గుత్తేదార్ల మాదిరిగా వ్యవహరిస్తున్న డబ్ల్యుఈఎంలకే పనులను నేరుగా అప్పగిస్తున్నందున, సామగ్రి కొనుగోలు ప్రక్రియలో టెండరింగ్ పూర్తిగా మృగ్యమైంది. 2012 జూన్ నుంచి డబ్ల్యుఈఎం వ్యవస్థను పూర్తిగా రద్దు చేసినట్లు ప్రభుత్వం తెలిపింది (2012 ఆగస్టు). 2012 ఫిబ్రవరి నుంచి టెండరింగ్ ప్రక్రియను ప్రవేశపెట్టినట్లు కూడా తెల్పింది.

- 2009 జనవరిలో ముఖ్యమంత్రి సమావేశం ఏర్పాట్ల కోసం అస్తిత్వంలో లేని సంస్థలకు (సేవా పన్ను రిజిస్ట్రీకరణ లేదు) సేవా పన్నుతో సహా ₹ 33 లక్షలను చెల్లించారు. స్థలానికి వచ్చిన సామగ్రిని పరిక్షించుకోలేదు / లెక్కించుకోలేదు. అప్పటి అధికారులు సామగ్రిని పరీక్షించారని, అప్పటి ప్రాజెక్టు డైరెక్టరు బిల్లులను పరిశీలించాకే చెల్లింపులు జరిగాయనీ ప్రభుత్వం బదులిచ్చింది (ఆగస్టు 2012). ***సంస్థలు అస్తిత్వంలో లేని దృష్ట్యా, తగినన్ని పత్రాలు లేని దృష్ట్యా ఈ చెల్లింపును ఆడిట్‌లో ధ్రువీకరించడం సాధ్యంకాదు.***

- వార్తాపత్రికల్లో టెండరు నోటీసును ప్రకటించడం ద్వారా బిడ్లను పిలిచి సరఫరాదారులను ఎంపిక చేసే విధానాన్ని రంగారెడ్డి డీఎఫ్ఓ (ఎస్ఎఫ్) పాటించలేదు. సామగ్రిని ఒకే చోట కేంద్రీకృతంగా కొనుగోలు చేసే బదులు టేకు మొద్దులు, విత్తనాలు, నీటిని సరఫరా చేసే సేవలు వంటి వాటి విషయంలో విడివిడిగా ఆర్డర్లు జారీ చేసుకునేందుకు అనుమతించారు. ఇది కూడా ఒక్కో సంస్థకే ఆర్డర్లు ఇచ్చినట్లుగా ఉన్నాయి. ఈ సరఫరాల లావాదేవీల మొత్తం 2010-12 (రెండేళ్లు) కాలంలో ₹ 3.37 కోట్లు. కేంద్రీకృతంగా కొనుగోళ్లు జరిపి ఉంటే పోటీ తత్వం పెరిగి ఉండేది. ప్రభుత్వానికి ఆదా అయ్యేది.అంతే కాకుండా, ఒకే సంస్థ విషయంలో కూడా ₹ 30 లక్షల విలువైన ప్లాస్టిక్ వాటర్ కంటైనర్ల కొనుగోలు విషయంలో నిర్దేశిత ప్రమాణాలను, విధానాన్ని అవలంబించలేదు.

[30] ఎంజిఎన్ఆర్ఈజిఏ నమూనా అధ్యయనంలో భాగంగా ఉంది

- స్టాకు వాస్తవంగా వచ్చిందో లేదో, ముందస్తుగా వచ్చిందో లేదో ధ్రువీకరించుకోకుండానే డీఎఫ్ఓ (హైదరాబాదు) విత్తనాలు , మొక్కలు కోసం సరఫరాదారులకు ₹ 94.55 లక్షల మేర చెల్లింపులు జరిపారు (2011).

- రంగారెడ్డి జిల్లాలోని వికారాబాదు పంచాయితీరాజ్ డివిజను అమలు చేస్తున్న గ్రామీణ రాకపోకల సదుపాయం ప్రాజెక్టు (రూరల్ కనెక్టివిటీ ప్రాజెక్టు - ఆర్‌సీపీ) కు సంబంధించి నర్సరీ, ఆర్‌సీపీల విషయంలో సైన్ బోర్డుల సరఫరా కోసం సరఫరాదారులు, డబ్ల్యుఈఎంలకు కాకుండా ఇతరులకు చెల్లింపులు జరిపారు. అధీకృతంకాని అకౌంటు ఖాతాదార్లకు కూడా చెల్లింపులు జరిపిన దాఖలాలు ఉన్నాయి. బాధ్యులైన వ్యక్తుల మీద పూర్తి స్థాయి దర్యాప్తు జరిపేందుకు ఆదేశాలు జారీచేసినట్లు ప్రభుత్వం తెలియజేసింది (2012 ఆగష్టు).

# 9 అనుబంధ లక్ష్యాల సాధన

## 9.1 అవసరాలు

ఈ పథకం ముఖ్య ఉద్దేశాలు రెండు - (1) హామీతో వేతనోపాధి కల్పించడం ద్వారా జీవనోపాధి భద్రతను పెంపొందించడం (2) చిరకాలం మనగలిగే ఆస్తులను సృష్టించడం. ఈ పథకం కింద అనుబంధ లక్ష్యాలు ఇలా ఉన్నాయి.

- **పర్యావరణ పరిరక్షణ** - చట్టంలోని షెడ్యూలు I కింద పేర్కొన్న ప్రాధాన్యపు పనుల జాబితాలో నీటి సంరక్షణ, నీటి పొదుపు, వర్షాభావ పరిస్థితులను నివారించడం (వనీకరణ, చెట్ల పెంపకంతో సహా), సాంప్రదాయికమైన నీటి వనరులను నవీకరించడం (చెరువుల పూడిక తీతతో సహా), వరదల నియంత్రణ, రక్షణ పనులు (నీరు నిలిచిపోయే ప్రాంతాలలో డ్రైనేజి పనులతో సహా). ఈ కోవకు చెందిన పనులను పర్యావరణ సహాయ కారులుగా పరిగణించవచ్చు.

- **గ్రామీణ మహిళాసాధికారత** - చట్టంలోని షెడ్యూలు - II ప్రకారం ఈ పథకం కింద నమోదు చేసుకుని, పనిని కోరిన వారిలో కనీసం మూడో వంతు మంది లబ్ధిదారులు మహిళలై ఉండాలి.

- **సామాజిక సమానత్వాన్ని పాదుకొల్పడం** - షెడ్యూలు - I కింద రెండు కేటగిరీలకు చెందిన పనులు ఉన్నాయి. అవి - కుటుంబాల అధీనంలో ఉన్న భూములకు నీటిపారుదల వసతులు కల్పించడం, భూమి అభివృద్ధి పనులు. వీటిల్లో ఎస్సీ/ఎస్టీ కుటుంబాలకు, ఇబ్బందులను ఎదుర్కుంటున్న ఇతర వర్గాలకు (భూ సంస్కరణల లబ్ధిదారుల భూములు, ఇందిరా ఆవాస్ యోజన, దారిద్య్రరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు నీటిపారుదల వసతులు, చిన్న, సన్నకారు రైతులకు భూమి అభివృద్ధి పనులు) ప్రాధాన్యం ఇవ్వాలి. నమోదు చేసుకునేటప్పుడే ఎస్సీ/ఎస్టీ వివరాలను సేకరించాలి. తద్వారా ఈ చట్టం కింద ఉపాధి కల్పించేప్పుడు ఆ కుటుంబాలు సముచితమైన వాటా పొందగలుగుతాయి.

- **గ్రామాలనుంచి పట్నాలకు వలసల తగ్గింపు** - ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించడం ద్వారా గ్రామాల నుంచి పట్నాలకు వలస వెళ్ళే ధోరణి, మరీ ముఖ్యంగా నిస్పృహతో పట్నాలకు వలస వెళ్ళే పంథా కొంత తగ్గుతుందని ఆశించడం జరిగింది.

## 9.2 ఆడిట్ కనుగొన్న అంశాలు

### 9.2.1 పర్యావరణ పరిరక్షణ

పర్యావరణహితమైన పనులుగా పరిగణించిన వాటికి అత్యధిక ప్రాధాన్యమిచ్చినట్లు కనబడుతోంది. ఉదాహరణకు నీటి సంరక్షణ, నీట పొదుపు, వనీకరణ, చెట్ల పెంపకంతో సహా వర్షాభావ పరిస్థితులను నివారించడం వంటివి.

### 9.2.2 గ్రామీణ మహిళాసాధికారత

ఈ పథకం కింద లబ్ధి పొందిన వారిలో స్త్రీ-పురుష వివరాలు ఇలా ఉన్నాయి:

*పట్టిక 21 - రాష్ట్రం మొత్తానికి స్త్రీ, పురుషుల వారీగా లబ్ధిదారుల వివరాలు*

| ఆర్థిక సంవత్సరం | ఉపాధి పొందిన మొత్తం లబ్ధిదారుల సంఖ్య | లబ్ధిదారుల్లో మగవారి సంఖ్య | లబ్ధిదారుల్లో స్త్రీల సంఖ్య | మొత్తం లబ్ధిదారుల్లో స్త్రీల శాతం |
|---|---|---|---|---|
| 2009-10 | 1,15,14,361 | 52,90,557 | 62,23,804 | 54 |
| 2010-11 | 1,18,96,383 | 54,44,190 | 64,52,193 | 54 |
| 2011-12 | 91,24,569 | 41,14,368 | 50,10,201 | 55 |

*మూలం: ఏపీ ఎంజిఎన్ఆర్ఈజీఎస్ ఎంఐఎస్ సమాచారం*

పైగా, క్షేత్ర సహాయకులుగా, సాంకేతికసహాయకులుగా, సహాయక కార్యక్రమాధికారులుగా, కార్యక్రమాధికారులుగా, మండల పరిషత్ అభివృద్ధి అధికారులుగా కూడా మహిళలు ఉన్నారు. కుటుంబ పెద్ద పేరిట మాత్రమే కాకుండా కుటుంబంలోని సభ్యులందరి పేర్ల మీద (మహిళలతో సహా) విడిగా బ్యాంకు ఖాతాలను తెరిపించడం జరిగింది.

ఉపాధి పొందిన వారిలో దాదాపు సగం మంది మహిళలు కనుక మహిళా కూలీల పట్ల ఎలాంటి వివక్ష చూపడం లేదని దీన్ని బట్టి తెలుస్తోంది.

### 9.2.3 సామాజిక సమానత్వాన్ని పాదుకొల్పడం

ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి:

*పట్టిక 22 - రాష్ట్రంలో ఎస్సీ / ఎస్టీ లబ్ధిదారుల వివరాలు*

| సంవత్సరం | ఉపాధి పొందిన మొత్తం లబ్ధిదారుల సంఖ్యం | ఎస్సీ కేటగిరీ కింద లబ్ధిదారుల సంఖ్య | ఎస్టీ కేటగిరీ కింద లబ్ధిదారుల సంఖ్య | మొత్తం లబ్ధిదారుల్లో ఎస్సీ లబ్ధిదారుల శాతం | మొత్తం లబ్ధిదారుల్లో ఎస్టీ లబ్ధిదారుల శాతం |
|---|---|---|---|---|---|
| **2009-10** | 1,15,14,361 | 29,05,153 | 16,64,021 | 25 | 14 |
| **2010-11** | 1,18,96,383 | 29,78,827 | 17,85,986 | 25 | 15 |
| **2011-12** | 91,24,569 | 24,00,800 | 14,19,645 | 26 | 16 |

*మూలం: ఏపీ ఎంజిఎన్ఆర్ఈజీఎస్ ఎంఐఎస్ సమాచారం*

ఎంజిఎన్ఆర్ఈజిఏ కింద ఉపాధి పొందిన వారిలో ప్రధాన భాగం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ లబ్ధిదారులు పనిచేసిన పనిదినాల ఎక్కువగా ఉండడం వల్ల ఉపాధి కల్పనలో సామాజికంగా ఇబ్బందులకు గురి అవుతున్న వర్గాలపై ప్రత్యేకంగా ఎలాంటి వివక్ష చూపించలేదని తెలుస్తోంది.

### 9.2.4 గ్రామాల నుంచి పట్నాలకు వలసల తగ్గింపు

పనివారి జీవితాల్లో (ఆదాయం, ఖర్చుల ధోరణిలో మార్పు, బేరమాడే సామర్థ్యం వంటి విషయాల్లో) మెరుగుదల కనిపించిందని, దానితో పాటే పట్టణ ప్రాంతాలకు వలసలు తగ్గాయని ఆడిట్ నిర్వహించిన లబ్ధిదారుల సర్వే, పథకం ప్రభావం మీద రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అధ్యయనాలు రూఢి చేస్తున్నాయి.

# 10 ఇతర కార్యక్రమాలతో మేళవింపు

## 10.1 నిర్దేశిత విధానాలు

వివిధ ఇతర కార్యక్రమాలతో ఎంజిఎన్ఆర్ఈజిఏను మేళవించేందుకు గ్రామీణ మంత్రిత్వ శాఖ వివరణాత్మక మార్గదర్శకూత్రాలను జారీ చేసింది. ఉదాహరణకు ;

- **సమీకృత జలఛాయ నిర్వహణ పథకం (ఇంటిగ్రేటేడ్ వాటర్షెడ్ మేనేజ్మెంట్ ప్రోగ్రాం - ఐడబ్ల్యుఎంపీ)** - ఎంజిఎన్ఆర్ఈజిఏతో మేళవింపుకు ఈ పథకాన్ని ముఖ్యమైందిగా గుర్తించారు. ఎందుకంటే 50 శాతం ఎంజిఎన్ఆర్ఈజిఏ పనులు నేలసంరక్షణ, నీటి సంరక్షణలకు చెందినవే. దాదాపు జలఛాయ కార్యక్రమాలన్నీ ఎంజిఎన్ఆర్ఈజిఏ అనమతి ఉన్నవే. ప్రాజెక్టుల్లో సామగ్రి వాటా (నైపుణ్యం గల, పాక్షికంగా నైపుణ్యం గల పని వేతనాలతో సహా) 40 శాతానికి మించకుండా ఉండాలి; గుత్తేదార్లను ఏర్పాటు చేయరాదు; సాధ్యమైనంత వరకు మానవ కార్మికులను ఉపయోగించాలి తప్ప యంత్రాలను వాడకూడదు.

- **ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన (పీఎంజిఎస్వై)** - పీఎంజిఎస్వై పరిధి కిందకు రాని జనావాసాలను ఎంజిఎన్ఆర్ఈజిఏ కింద మేళవించవచ్చు. పీఎంజిఎస్వై కోర్నెట్వర్క్ పరిధి దాటి బహుళమార్గాల్లో రాకపోకల వసతి, గ్రామాల్లో అంతర్గత దారులు/వీధుల నిర్మాణం, మెరుగుదల, పీఎంజిఎస్వై రోడ్ల వెంబడి ఫలాలనిచ్చే చెట్లు, ఇతర చెట్లు నాటడం వగైరాలు.

- **నీటివనరుల మంత్రిత్వ శాఖ పథకాలు** - నీటివనరుల మంత్రిత్వ శాఖకు చెందిన ఏడు రకాల పనులు ఇందులో ఉన్నాయి - ఆయకట్టు అభివృద్ధి - నీటి నిర్వహణ; నీటి వనరుల మరమ్మతు, నవీకరణ, పునరుద్ధరణ; తవ్వకం బావుల రీచార్జ్ పథకం; భూగర్భజల నిర్వహణ - నియంత్రణ పథకం; వరదల నియంత్రణ - నదీ నిర్వహణ పథకం; సత్వర నీటిపారుదల ప్రయోజన కార్యక్రమం; రైతుల భాగస్వామ్యంతో పరిశోధన కార్యక్రమం. ఈ పథకంలో వెలితి ఉండిపోయిన చోట్ల ఎంజిఎన్ఆర్ఈజిఏ ద్వారా భర్తీ చేయడం, నాణ్యతా విలువలు పెంచడం, ఇన్పుట్లన్నింటిని ఒక ఉమ్మడి పథకం కిందకు తీసుకుని రావడం, ప్రాంత విధానం, ఎంజిఎన్ఆర్ఈజిఏ పనులకు సాంకేతిక సహాయం అందించడం వంటివి మేళవింపు కార్యక్రమాల కిందకు వస్తాయి.

- **వ్యవసాయ మంత్రిత్వ శాఖ, ఐ-కార్[31] కు చెందిన కృషి విజ్ఞాన కేంద్రాలు** - జాతీయ ఆహార భద్రత మిషన్, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, జాతీయ ఉద్యాన మిషన్ వంటి వాటితో మేళవింపును ప్రోత్సహించడం జరిగింది. ప్రాజెక్టుల్లో సామగ్రి వాటా (నైపుణ్యం గల, పాక్షికంగా నైపుణ్యం గల పని వేతనాలతో సహా) 40 శాతానికి మించకుండా ఉండాలి, మానవ కార్మికులను ఉపయోగించాలి, గుత్తేదార్లను ఏర్పాటు చేయరాదు అన్న ఎంజిఎన్ఆర్ఈజిఏ ప్రమాణాలు పాటించాలి. పైపెచ్చు, కింది స్థాయిలో ఎంజిఎన్ఆర్ఈజిఏ సాంకేతికపరంగా మద్దతును ఐ-కార్కు చెందిన కృషి విజ్ఞాన్ కేంద్రాలు అందిస్తాయి.

- **భారత్ నిర్మాణ్ రాజీవ్ గాంధీ సేవా కేంద్ర** - ఎంజిఎన్ఆర్ఈజిఏ కార్యాలయాల వసతి కోసం గ్రామ పంచాయితీ, బ్లాకు స్థాయిలో భారత్ నిర్మాణ్ రాజీవ్గాంధీ సేవా కేంద్ర భవనాలను నిర్మించడం ఇందులో భాగం. వేతనాలు-సామగ్రి నిష్పత్తి 60:40 ఉండాలి. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి. గుత్తేదార్లు, యంత్రాల వినియోగం ఉండరాదు. వెనుకబడిన ప్రాంతాల గ్రాంటు నిధి[32] కార్యక్రమం కిందకు

[31] ఐ-కార్ : ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్

[32] బ్యాక్వర్డ్ రీజన్స్ గ్రాంట్ ఫండ్ (బిఆర్జిఎఫ్) - గుర్తించిన 250 జిల్లాలకు ప్రస్తుతం ఉన్న అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల ప్రవాహాన్ని మేళవించి, మద్దతిచ్చే కేంద్రప్రభుత్వ కార్యక్రమం

వచ్చే జిల్లాలకు సామగ్రి వంతుకు నిధులు ఆ నిధి నుంచి వస్తాయి. కాగా, ఇతర జిల్లాలకు మాత్రం నిధుల ప్రధాన వనరు ఎంజిఎన్ఆర్ఈజిఏ కార్యక్రమమే.

## 10.2 ఆడిట్ కనుగొన్న అంశాలు

### 10.2.1 ఉద్యాన శాఖ

2010 ఫిబ్రవరి[33] నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖతో మేళవింపును ప్రారంభించింది. ఎంజిఎన్ఆర్జిఏలోని ఉద్యాన పరమైన అంశాలను ఉద్యాన శాఖ ద్వారా మాత్రమే అమలు చేయడం జరుగుతుంది. దీన్ని 2012 ఏప్రిల్ 30 తో ముగించారు.

అనంతపురం జిల్లాలో ఆడిట్ పరిశీలనలో ఈ కింది అంశాలు వెల్లడి అయ్యాయి.

- 2010 - 11 లో పీడీ - డ్వామా వివిధ రకాల జాతుల 1.49 కోట్ల నారులను కోరారు. ఐతే, డీఎఫ్ఓ 84.22 లక్షల నారులను మాత్రమే మొలకెత్తించారు. అందులో కేవలం 8.50 లక్షల నారులను (10 శాతం) మాత్రమే డ్వామా తీసుకుంది. అంటే మొలకెత్తించిన నార్లలో కేవలం 10 శాతం మాత్రమే వినియోగించారు.

- అదే విధంగా 2011-12 లో పీడీ - డ్వామా 1.40 కోట్ల టేకు, ఎర్రచందనం విత్తులను కోరారు. డీఎఫ్ఓలు (ఎస్ఎఫ్, టెరిటోరియల్) కేవలం 11.90 లక్షలను మాత్రమే సిద్ధం చేయగలిగారు. అందులో 1.00 లక్షను (8.43 శాతం) మాత్రమే డ్వామా స్వీకరించారు (2012 ఆగస్టు). ఫలితంగా 11574.39 ఎకరాల ప్రతిపాదిత స్థలానికి గాను కేవలం 580.10 ఎకరాలలో మాత్రమే (5 శాతం) డ్వామా వీటిని ఉపయోగించ గలిగింది.

వర్షపాతం చాలా తక్కువగా ఉన్నందున ఈ నార్లను ఉపయోగించలేక పోయామని ప్రభుత్వం తెలిపింది (2013 ఫిబ్రవరి). నార్లు అందుబాటులో ఉన్నా కూడా డ్వామా వాటిని ఉపయోగించలేకపోవడం అసలు అవసరాలను వాస్తవికంగా అంచనా వేయలేదని సూచిస్తోంది కాబట్టి ఈ సమాధానం అంగీకారం కాదు.

### 10.2.2 గ్రామీణ రాకపోకల సదుపాయం ప్రాజెక్టు (రూరల్ కనెక్టివిటీ ప్రాజెక్ట్స్ -ఆర్సీపీ), భారత్ నిర్మాణ్ రాజీవ్‌గాంధీ సేవా కేంద్ర పనులు

గ్రామీణ రాకపోకల సదుపాయం ప్రాజెక్టుల కింద 2009 జూలై నుంచి రాష్ట్ర ప్రభుత్వం రెండు ఎంజిఎన్ఆర్ఈజిఏ అంగాలను ప్రారంభించింది - జిల్లా ప్రజా పరిషత్ (జెడ్‌పీపీ), మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ). జిల్లా ప్రజాపరిషత్ పనుల్లో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన నిర్దేశాల ప్రకారం రోడ్ల కింద కాలువల క్రాస్ డ్రైనేజి పనులతో సహా డబ్ల్యుబీఎం గ్రేడ్ II స్థాయి వరకు రోడ్లను నిర్మించడం ఉండగా, మండల ప్రజాపరిషత్ పనుల్లో అంతర్గతంగా డబ్ల్యుబీఎం గ్రేడ్ II స్థాయి వరకు రోడ్ల నిర్మాణం ఉంటుంది. పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు అమలు చేసే సంస్థ. గిరిజన ప్రాంతాల్లో మాత్రం గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు అమలు చేస్తుంది. అదేవిధంగా భారత్ నిర్మాణ్ రాజీవ్‌గాంధీ సేవా కేంద్ర కార్యక్రమం కింద గ్రామ పంచాయితీ భవనాల, మండల భవనాల (ఎంజిఎన్ఆర్ఈజిఏ / మండల సమాఖ్య) నిర్మాణాన్ని పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటుకు అప్పగించడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ రాకపోకల సదుపాయాల ప్రాజెక్టును, భారత్ నిర్మాణ్ రాజీ వ్ గాంధీ సేవా కార్యక్రమాన్ని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ (అమలు సంస్థ)కు అప్పగించడం, ఈ రెండు పథకాలనూ ఆ డిపార్ట్‌మెంట్ అమలు చేయడం కింది కారణాల వల్ల ఎంజిఎన్ఆర్ఈజిఏ అవసరాలకు, గ్రామీణ మంత్రిత్వ శాఖ జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా లేదు :

[33] జిఓ సంఖ్య 51, తేది 2010 ఫిబ్రవరి 1

- కేవలం నైపుణ్యం లేని పనుల వేతనాల అంశానికి మాత్రమే ఎంజిఎన్ఆర్ఈజిఏ నుంచి నిధులు గైకొనాల్సి ఉండగా (సామగ్రికి ఇతర వనరుల నుంచి నిధులను సేకరించుకోవాలి), అలాంటి పనుల మొత్తం మూల్యాన్ని ఎంజిఎన్ఆర్ఈజిఏ నుంచి భరించాలి. ఈ ప్రాజెక్టులో చాలా భాగం సామగ్రి వాటా చాలా ఎక్కువగా ఉన్నవే. పలు సందర్భాల్లో అది 90 శాతానికి మించి ఉంది. చట్టం స్ఫూర్తికి ఇది పూర్తిగా విరుద్ధం.

  ఉదాహరణకు ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ వెబ్‌సైట్ (ఆర్ 9.1) మొత్తం ఖర్చు ₹ 1899.62 కోట్లు. ఈ మొత్తాన్ని పంచాయితీ రాజ్ డిపార్టుమెంటు 2012 జూన్ వరకు ఎంజిఎన్ఆర్ఈజిఏ కోసం ఖర్చు చేసింది. ఇందులో వేతనాల భాగం కేవలం ₹ 171.68 కోట్లు కాగా, మిగతా ₹ 1727.94 కోట్లు అంటే 91 శాతం సామగ్రి భాగమే.

  గ్రామ పంచాయితీ స్థాయిలో సామగ్రి వాటా 40 శాతం దాటకుండా చూసుకోవాలని తగిన మార్గదర్శక సూత్రాలను జారీ చేశామంటూ రాష్ట్ర ప్రభుత్వం సమాధానమిచ్చింది (2012 ఆగష్టు).

- ఒక వైపు అమలు చేసే సంస్థగా పంచాయితీ రాజ్ శాఖ పనులను చేస్తుండగా మరోవైపు గ్రామ పంచాయితీలు నియమించే వర్క్ ఎగ్జిక్యూటింగ్ మెంబర్ (డబ్ల్యుఈఎం) అనే విధానాన్ని రూపొందించడం జరిగింది. డబ్ల్యుఈఎం లతో పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు అవగాహనలను కుదుర్చుకుంది. ఈ అవగాహనలను పరిశీలిస్తే అవి సాంప్రదాయికమైన నిర్మాణ ఒప్పందాల మాదిరిగా ఉన్నాయి. అంటే, నైపుణ్యం గల పనివారిని కుదుర్చుకునేందుకు, మస్టర్లను, రికార్డులను, బిల్లులను నిర్వహించేందుకు, పనిని పర్యవేక్షించి, పరిశీక్షించేందుకు, నిర్దేశాల ప్రకారం, ఆమోదితమైన రేట్లతో, మంజూరైన పని రాశి పరిమాణంలోనే పూర్తి అయ్యేలా ధ్రువీకరించుకునేందుకు డబ్ల్యుఈఎంలు బాధ్యత వహిస్తాయి. మామూలు నిర్మాణ కాంట్రాక్టుల మాదిరిగానే బిల్లుల నుంచి అదనపు ధరావతును మినహాయించుకునే వెసులుబాటును కూడా ఈ అవగాహన పత్రాలు కల్పిస్తున్నాయి. పైపెచ్చు, సామగ్రి సరఫరా మూల్యాన్ని కొనుగోలు బిల్లులను బట్టి సరఫరాదారులకు కాకుండా కొలతల పుస్తకంలోని వివరాల ప్రకారం డబ్ల్యుఈఎంలకు చెల్లిస్తున్నారు.

  పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ శాఖ కాంట్రాక్టుల మాదిరిగానే డబ్ల్యుఈఎంలను ఏర్పాటు చేసుకుందని దీన్ని బట్టి స్పష్టమౌతోంది. గ్రామ పంచాయితీ స్థాయిలో వేతనాలు - సామగ్రి నిష్పత్తి 60:40 గా ఉండాలని కేంద్రప్రభుత్వం 2012 మే నెలలో ఉత్తర్వులు జారీ చేసిన దరిమిలా రాష్ట్ర ప్రభుత్వం 2012 జూన్‌లో గ్రామీణ రాకపోకల సదుపాయల ప్రాజెక్టు విషయంలో డబ్ల్యుఈఎంలను ఏర్పాటు చేసుకునే విధానాన్ని తక్షణ అమలు నిబంధనతో పాటు రద్దు చేసింది.

  డబ్ల్యుఈఎంల స్థానంలో ఇప్పుడు గ్రామపంచాయితీలు పని జరిగే స్థలంలో మస్టర్లను నిర్వహించాలని, సామగ్రిని కొనుగోలు చేయాలని, నైపుణ్యం ఉన్న, పాక్షిక నైపుణ్యం ఉన్న కార్మికులతో చేయించాలి, పనులను పర్యవేక్షించి, పరిశీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వం బదులిచ్చింది (2012 ఆగష్టు).

# 11 రికార్డుల నిర్వహణ, ఎంఐఎస్

## 11.1 రికార్డుల నిర్వహణ కోసం నిర్దేశిత విధానాలు

చట్టం అతి ముఖ్య ప్రయోజనాలైన ఉపాధి కల్పన, ఆస్తుల సృజనలకు ప్రధానమైన రికార్డులు - ప్రతి కుటుంబానికీ జాబ్‌కార్డు (ఇందులో పని వివరాలను, చెల్లించిన మొత్తాలను నమోదు చేయడం జరుగుతుంది), మస్టర్ రోల్స్ (ఇందులో పనివారి హాజరు నమోదు చేస్తారు), ప్రతి పనికీ కొలతల పుస్తకం (ఇందులో చేసిన పని రాశిని నమోదు చేస్తారు). ఇవేకాకుండా గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యనిర్వాహక మార్గదర్శక సూత్రాల ప్రకారం నిర్వహించాల్సిన పలు ఇతర రిజిష్టర్లను ఈ కింద సంగ్రహంగా ఇవ్వడం జరిగింది:

| రిజిస్టరు | నిర్వహించే బాధ్యత గల అధికారి |
|---|---|
| మస్టర్ రోల్స్ జారీ రిజిష్టరు | బ్లాకు స్థాయిలో కార్యక్రమాధికారి |
| మస్టర్‌రోల్స్ అందినట్లు తెలిపే రిజిష్టరు | గ్రామపంచాయితీ |
| జాబ్ కార్డు దరఖాస్తు రిజిష్టరు | గ్రామ పంచాయితీ / కార్యక్రమాధికారి |
| జాబ్‌కార్డు రిజిష్టరు | గ్రామ పంచాయితీ / కార్యక్రమాధికారి |
| ఉపాధి రిజిష్టరు | గ్రామ పంచాయితీ / కార్యక్రమాధికారి |
| పనుల రిజిష్టరు | కార్యక్రమాధికారి / గ్రామ పంచాయితీ / అమలు చేసే ఇతర సంస్థలు |
| ఆస్తుల రిజిష్టరు | కార్యక్రమాధికారి / గ్రామ పంచాయితీ / అమలు చేసే ఇతర సంస్థలు |
| ఫిర్యాదు రిజిష్టరు | కార్యక్రమాధికారి / గ్రామ పంచాయితీ / అమలు చేసే ఇతర సంస్థలు |
| నెలవారీ కేటాయింపు, వినియోగ ధ్రువపత్రాలను గమనించే రిజిష్టరు | జిల్లా సమన్వయకర్త / కార్యక్రమాధికారి / గ్రామపంచాయితీ /అమలు చేసే ఇతర సంస్థలు |

*మూలం: గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యనిర్వాహక మార్గదర్శక సూత్రాలు పేరా 9.1.1*

## 11.2 రిజిష్టర్ల నిర్వహణ - ఆడిట్ కనుగొన్న అంశాలు

గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యనిర్వహక మార్గదర్శక సూత్రాల ప్రకారం నిర్వహించాల్సిన ఏ రిజిష్టర్లను కూడా గ్రామ పంచాయితీ స్థాయిలో నిర్వహించలేదని మచ్చుకు తనిఖీ చేసిన గ్రామపంచాయితీల ఆడిట్ పరిశీలనలో వెల్లడి అయింది. ఆంధ్రప్రదేశ్‌లో అనుసరిస్తున్న విధానం వల్ల మండల స్థాయిలో లావాదేవీలకు సంబంధించిన కొన్ని రిజిష్టర్లను నిర్వహించాల్సిన అవసరం ఉండదు (ఉదాహరణకు గ్రామ పంచాయితీ మస్టర్లను ప్రాసెస్ చేయదు కనుక మస్టర్ రోల్స్ అందుకున్నట్లు తెలిపే రిజిష్టరు, పనుల ఆమోదం ఎంఐఎస్ ద్వారాఉంటుంది కనుక పనులు రిజిష్టరు వగైరా). కానీ, జాబ్ కార్డు, జాబ్ కార్డు దరఖాస్తు రిజిష్టరు, ఉపాధి రిజిష్టరు, పనికోసం దరఖాస్తు రిజిష్టరు, ఆస్తుల రిజిష్టరు వంటివి గ్రామ పంచాయితీ స్థాయిలో నిర్వహించడం అతి ముఖ్యం.

మండల స్థాయి రిజిష్టర్ల నిర్వహణ అంతంత మాత్రంగా ఉందని ఆడిట్ పరిశీలనలో తెలిసింది. వివరాలు సంగ్రహంగా ఇలా ఉన్నాయి:

- నల్గొండ జిల్లాలోని పోచంపల్లి మండలంలో మస్టర్ రోల్స్ రిజిష్టరును సరిగ్గా నిర్వహించలేదు. ప్రారంభ నిల్వ, జారీచేసిన మస్టర్లు, ముగింపు నిల్వలను రిజిష్టర్లో సూచించలేదు.

- నల్గొండ జిల్లాలోని చింతపల్లి మండలంలో ఆస్తుల రిజిస్టరును, అడ్వాన్సులను గమనించుకునే రిజిస్టరును, గ్రామ పంచాయితీల నుంచి వినియోగ ధ్రువపత్రాలు, పని పూర్తైనట్లు తెలిపే రిజిస్టర్లను నిర్వహించలేదు.

- విశాఖపట్నం జిల్లాలోని బుచ్చయ్యపేట మండలంలో మచ్చుకు తనిఖీ చేసిన మస్టర్ రోల్ రిజిస్టర్లు, మస్టర్లు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో మచ్చుకు తనిఖీ చేసిన మండలాల ఆడిట్‌లో రిజిస్టర్లు సరిగ్గా నిర్వహించలేదని లేదా అస్తవ్యస్తంగా నిర్వహించారని వెల్లడి అయింది (ఇంజనీరింగ్ సలహాదారు, కార్యక్రమాధికారి, సాంకేతిక సహాయకుల సంతకాలు, ఎడమచేతి బొటనవేలి ముద్రలు లేవు, పని విలువ, పరిమాణం నమోదు కాలేదు, పలు చోట్ల దిద్దుళ్లు, కొట్టివేతలు ఉన్నాయి). అనంతపురం జిల్లాల్లోని రాప్తాడు మండలంలో, మచ్చుకు తనిఖీ చేసిన 101 పనుల్లో 27 పనుల రికార్డుల్లో మధ్యలో చేర్పులు ఉన్నాయి.

- కర్నూలు జిల్లాలోని కృష్ణగిరి మండలంలో అడ్వాన్సుల రిజిస్టరు, ఎఫ్‌టిఓ రికన్సిలియేషన్ రిజిస్టర్లను నిర్వహించలేదు. ఇన్వెంటరీ (సామాన్ల) రిజిస్టరు, స్థిరాస్తుల రిజిస్టరు నిర్వహించినా ఎప్పటికప్పుడు కొత్త సమాచారంతో తాజా చేయడం లేదు.

- మచ్చుకు తనిఖీ చేసిన మండలాల్లో భౌతిక ఆస్తుల రిజిస్టరును నిర్వహించలేదు.

- ఫిర్యాదుల రిజిస్టర్లను నిర్వహించినా, ఎప్పటికప్పుడు వాటిని క్లోజింగ్ చేయలేదు. అనంతపురం జిల్లాలోని గార్లదిన్నె, బుక్కరాయ సముద్రం మండలాల్లో ఫిర్యాదు రిజిస్టర్లను నిర్వహించనే లేదు.

రిజిస్టర్లు, మస్టర్ల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేస్తామని ప్రభుత్వం ప్రతిస్పందనగా (2012 ఆగస్టు/ 2013 ఫిబ్రవరి) తెలిపింది.

### 11.3 ఎంఐఎస్ సమాచార విశ్లేషణ

తొలుత నాలుగు జిల్లాల (రంగారెడ్డి, నల్గొండ, విజయనగరం, విశాఖపట్నం) కు సంబంధించి ఉపాధి హామీ పథకం డైరెక్టరు, ఐటి సేవల సంస్థ (టీసీఎస్) ఇచ్చిన ఎంఐఎస్ సమాచారాన్ని విశ్లేషించడం జరిగింది. ఈ సమాచార విశ్లేషణకు మైక్రోసాఫ్ట్ ఎస్క్యూఎల్ సర్వర్ 2008 /2000, మైక్రోసాఫ్ట్ ఎక్సెల్ 2007 వంటి ఇన్ఫర్మేషన్ టెక్నాలజి టూల్స్‌ను వాడడం జరిగింది. ఎంజిఎన్ఆర్ఈజిఏ పథకం అమలులో ఎంఐఎస్ వెబ్ నివేదికలకు, ఈ సమాచారానికి చాలా తేడాలున్నట్లు విశ్లేషణలో తేలింది.

ఐటి సేవల సంస్థతో చర్చల తరువాత, తొలుత ఆడిట్‌కు ఇచ్చిన సమాచారం కేవలం ఆన్‌లైన్ లావాదేవీల సమాచారమేనని, అందులో ఆఫ్‌లైన్ కేంద్రాల సమాచారం లేదని తెలియపర్చారు. అటు తర్వాత 2012 సెప్టెంబరు - నవంబరుల మధ్య కాలంలో ఐదు జిల్లాలు (రంగారెడ్డి, అనంతపురం, కర్నూలు, నల్గొండ, విజయనగరం) సమాచారం అందజేయడం జరిగింది. ఇందులో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ సమాచారం ఉందని ఐటీ సేవల సంస్థ తెల్పింది. అలా నాలుగు జిల్లాల (రంగారెడ్డి, అనంతపురం, విజయనగరం, నల్గొండ) ఆ సమాచారాన్ని మళ్లీ విశ్లేషించి, సదరు పునర్విశ్లేషణ తాలూకు అంశాల్ని ఈ కింద చర్చించడం జరిగింది.

ఐతే, మస్టర్లు, వేతనాల చెల్లింపులకు సంబంధించిన అంశాల్ని అధ్యాయం 7 లో, కుటుంబాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ల సమాచారాన్ని అధ్యాయం 6 లో ఇదివరకే చర్చించడం జరిగింది.

## 11.4 ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ - ఆడిట్ కనుగొన్న అంశాలు

### 11.4.1 సమాచార బదిలీ విశ్వసనీయతను ధృవీకరించుకోవాల్సిన అవసరం

ఎంఐఎస్ సమాచారాన్ని సంపూర్ణంగా, విశ్వసనీయంగా బదిలీ చేసేందుకు ఉన్న విధానాలు, నియంత్రణలు తగినంతగా లేవని అనిపిస్తుంది. సీఏజి ఆడిట్ బృందాలకు ఎంఐఎస్ సమాచారం ఇవ్వడం సాధారణం కాకున్నా, నెలవారి సామాజిక ఆడిట్ కోసం ఇది మామూలే. అసమగ్రమైన, విశ్వసనీయం కాని సమాచారం వల్ల సామాజిక ఆడిట్ నిర్వహణ మీద ప్రతికూల ప్రభావం పడుతుంది.

ఆడిట్ పునర్విశ్లేషణకు దారి తీయించిన కారణాల్లో ముఖ్యమైనది ఎంఐఎస్ సమాచార బదిలీతో పాటు పూర్తి నియంత్రణలను అందించకపోవడం. అలా ఇచ్చి ఉంటే సమాచార అసమగ్రత ముందుగానే బయటపడేది.

ప్రతి రౌండుకు సామాజిక ఆడిట్ ఫార్మాట్‌తోపాటు సంగ్రహాన్ని ఇస్తామని ప్రభుత్వం తెల్పింది (2013 ఫిబ్రవరి).

### 11.4.2 నైపుణ్యంతో సంబంధం లేని వేతనాల చెల్లింపులకు మస్టర్ రోల్స్ దన్ను లేదు

సమర్పించిన ఎంఐఎస్ సమాచారం (వేజ్ పే ఆర్డర్ టేబుల్ నుంచి), ఎంఐఎస్‌లోని వెబ్ రిపోర్టులలోని నైపుణ్యం లేని పని వేతనాల నివేదిక సమాచారంతో సరిపోలడం లేదు. ఎంపిక చేసిన జిల్లాల తాలుకు పునర్విశ్లేషణ తరువాత వెల్లడి అయిన తేడాల వివరాలను ***అనుబంధం - 4*** లో ఇవ్వడం జరిగింది.

నైపుణ్యంతో సంబంధం లేని పనుల వేతనాల చెల్లింపు విషయంలో ఎంఐఎస్ వెబ్ నివేదికలకు, మాకు ఇచ్చిన మస్టర్ల ఎంట్రీల సమాచారానికీ మధ్య తేడాకు కారణంగా ఉద్యాన కృషికి సంబంధించి నైపుణ్యంతో సంబంధం లేని పనులను కారణంగా చెప్పడం జరిగింది. ఈ పనులను ఉపాధి హామీ పథకం కింద చేపట్టారు[34]. ఖర్చు చెల్లింపులు, అడ్వాన్సు చెల్లింపులు రెండూ కూడా మొత్తం చెల్లించిన డబ్బును ₹ 80 తో భాగించి పని చేసిన రోజులు అంటూ ఒక ఊహాజనితమైన సంఖ్యను లెక్కిస్తున్నారని ఈ "గ్లాన్ నివేదిక" ల వెనుక తర్కం సూచిస్తోంది.

ఉత్పత్తి చేసిన నివేదికలకు సాధికారతను, సమగ్రతను తెచ్చేందుకు ఈ కింది చర్యలను చేపడతామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది (2012 డిసెంబరు). తేడాలను, పొరపాట్లను వివరించే అదనపు సమాచారాన్ని ఐటీ సేవల సంస్థ అందిస్తుందని కూడా తెల్పింది.

- ప్రతి నివేదికకు గణింపును వివరించే ప్రక్రియలను, తర్కాన్ని కలిగి ఉండే సంపూర్ణమైన పత్రాలతో కూడిన నాణ్యత నియంత్రణ వ్యవస్థను అమలు చేయడం జరుగుతుంది.
- లావాదేవీల ఆధారంగా ఎంఐఎస్ నివేదికలను ఉత్పత్తి చేసే ఆమోదపు విధానాలను ఏర్పాటు చేసి, తగినన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లను డిపార్టుమెంటు అధికారులు భవిష్యత్తులో అనుసరిస్తారు.
- అన్ని నివేదిక రూపాల్లోనూ, అన్ని సమాచార రూపాల్లోనూ సామాజిక ఆడిట్ విభాగంతో పంచుకుంటున్న మొత్తం నియంత్రణలను అందుబాటులో ఉంచడం జరుగుతుంది.

ఈ ఖర్చులను 2012-13 నుంచి సామగ్రి/నైపుణ్యం కల పనివారి చెల్లింపుల కింద చూపించేందుకు అవసరమైన మార్పులను చేస్తామని కూడా ప్రభుత్వం తెల్పింది (2013 ఫిబ్రవరి).

[34] సాధారణంగా ఎంసీసీ పనులు అని పిలుస్తారు. మిగతా డిపార్టుమెంటు అమలు చేసే మేళవింపు పనులను డీసీసీ పనులు అని పిలుస్తారు.

# 12 ఇక్కట్ల పరిష్కారం, పారదర్శకత, జవాబుదారీతనం

## 12.1 నిర్దేశిత అవసరాలు

ఈ చట్టం, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జారీచేసిన కార్యనిర్వాహక మార్గదర్శకాలు, సర్క్యులర్ల ప్రకారం ఇక్కట్ల పరిష్కారానికి, పారదర్శకతకు, జవాబుదారీతనానికి సంగ్రహంగా ఈ కింద పేర్కొన్న విధానం నిర్దేశితమైంది:

- **ఇక్కట్ల పరిష్కారం** - కార్యక్రమాధికారి, జిల్లా సమన్వయకర్తలు బ్లాకు, జిల్లా స్థాయిలో ఇక్కట్లను పరిష్కరించే అధికారులు. ఇక్కట్ల దరఖాస్తులకు రసీదు ఇవ్వాలి. పరిష్కార సమాచారాన్ని దరఖాస్తుదారునికి ఇవ్వాలి. వారం వారం ఇంటర్నెట్‌లో ఇక్కట్ల పరిష్కారాల వివరాలను అప్‌లోడ్ చేయాలి. ఇక్కట్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నియమాలను రూపొందించాలి. అంతేకాకుండా, ఎంజిఎన్ఆర్ఈజిఏకు సంబంధించిన ఇక్కట్లను పరిష్కరించేందుకు ఒక స్వతంత్ర యంత్రాంగంగా వ్యవహరించే విధంగా జిల్లా స్థాయిలో ఆంబుడ్స్‌మెన్ కార్యాలయాలను ఏర్పాటు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం 2009 సెప్టెంబరులో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇచ్చింది.

- **సామాజిక ఆడిట్** - ఈ పథకం కింద గ్రామ సభ నియతకాలికంగా క్రమ తప్పకుండా సామాజిక ఆడిట్ నిర్వహించాలంటూ చట్టం నిబంధిస్తోంది. గ్రామసభలు ఆరు నెలలకు ఒక సారి సామాజిక ఆడిట్‌ను నిర్వహించాలంటూ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యనిర్వాహక మార్గదర్శకాలు, ఎంజిఎన్ఆర్ఈజిఏ పథకం ఆడిట్ నియమాలు - 2011 నిర్దేశిస్తున్నాయి. ఇందులో -

  - ❖ సామాజిక ఆడిట్‌ను నిర్వహించడం కోసం ఒక స్వతంత్ర సామాజిక ఆడిట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం (నిష్ణాతుల సామర్థ్యాన్ని నిర్మించడం, సామాజిక ఆడిట్ ఫార్మాట్‌లను, మార్గదర్శకాలను తయారు చేయడం, అవగాహన-చైతన్యం కల్పించడం, రికార్డులను, పని జరిగే స్థలాలను ప్రాథమిక భాగస్వామ్య పక్షాల ద్వారా పరీక్షింపజేసే వీలు కల్పించడం, గ్రామసభ సామాజిక ఆడిట్‌ను సవ్యంగా జరిగే వీలు కల్పించడం, పబ్లిక్ డొమైన్‌లో సామాజిక ఆడిట్ నివేదికలను, గైకొన్న చర్యల నివేదికలను ఉంచడం);
  - ❖ సామాజిక ఆడిట్‌ను నిర్వహించేందుకు ప్రక్రియలను నిర్దేశించడం;
  - ❖ సామాజిక ఆడిట్‌కు సంబంధించి అధికారుల బాధ్యతలను పేర్కొనడం

- **పరివీక్షణ** - ఈ పథకం కింద మంజూరు అయిన ప్రతి పనికీ విజిలెన్స్ - పరివీక్షణ కమిటీల ఏర్పాటు చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ కార్యనిర్వాహక మార్గదర్శకాలు చెబుతున్నాయి. బ్లాకు స్థాయిలో 100 శాతం, జిల్లాస్థాయిలో 10 శాతం, రాష్ట్ర స్థాయిలో 2 శాతం పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయాలి. కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయుల్లో వెలుపలి పరివీక్షకుల ద్వారా తనిఖీ, నాణ్యత ఆడిట్ నిర్వహించాలి.

## 12.2 ఆడిట్ కనుగొన్న అంశాలు

### 12.2.1 ఇక్కట్ల పరిష్కారం

ఆడిట్ పరిశీలనలో ఈ కింది అంశాలు వెల్లడి అయ్యాయి:

- రాష్ట్ర ప్రభుత్వం దశల వారీగా (2010 ఆగస్టు, నవంబరు, 2011 జూలై) ప్రతి జిల్లాలో ఒక అంబుడ్స్‌మన్‌ను నియమించింది. సామాజిక ఆడిట్ లేవనెత్తిన అన్ని అవకతవకల ఫిర్యాదులను పరీక్షించి, సత్వరం అవార్డులను జారీ చేయడం ఈ అంబుడ్స్‌మన్ బాధ్యత. ఐతే, అంబుడ్స్‌మన్ పదవి విజయనగరం జిల్లాలో 2011 జూలై నుంచి, అనంతపురం జిల్లాలో 2012 ఆగస్టు నాటి నుంచి ఖాళీగానే ఉన్నాయి. ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని రాష్ట్ర ప్రభుత్వం బదులిచ్చింది (2012 ఆగస్టు / 2013 ఫిబ్రవరి).

- గ్రామ పంచాయితీ, బ్లాకు, జిల్లా స్థాయిల్లో ఇక్కట్లను, పిటిషన్లను నమోదు చేసుకోవడం, రికార్డింగ్ కోసం ఫిర్యాదు రిజిష్టర్లను నిర్వహించడం, ప్రజల ఫిర్యాదులు, పనివారి ఇక్కట్లను దర్యాప్తు చేసి పరిష్కరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం 2009-10లో ఒక అధికారిక వ్యవస్థను ప్రవేశపెట్టింది. 2009-10 నుంచి గత మూడు సంవత్సరాల కాలంలో ఉపాధి హామీ పథకం డైరెక్టరు నివేదించిన ప్రకారం అందిన ఫిర్యాదులు, పరిష్కరించిన వాటిని సమీక్షించగా నమోదు అయిన మొత్తం కేసుల్లో 10 శాతం పెండింగులో ఉన్నాయని తెలిసింది. ఐతే, ఇక్కట్ల పరిష్కారం పరిస్థితిని ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయలేదు.

- నమూనా జిల్లాలన్నింటిలోనూ మండల స్థాయిలో ఫిర్యాదు రిజిష్టర్లను నిర్వహిస్తున్నారని ధ్రువీకరణ అయింది. ఫిర్యాదులు పెండింగులో కూడా ఉన్నాయి.

- విజయనగరం జిల్లాలో 185 కేసులను పూర్తి చేయగా అందులో 121 కేసులను తిరస్కరించారు, 64 కేసులను అంగీకరించారు / పరిష్కరించారు. ప్రజావాణి ప్రకారం ఫిర్యాదుల మీద చర్య తీసుకునేందుకు 1 నుంచి 7 నెలల సమయం పట్టింది. ఐతే 2 నుంచి 5 నెలల జాప్యం ఉందని ఫిర్యాదు రిజిస్టరు పరిశీలన సూచిస్తోంది. 2012 ఆగస్టు నాటికి 2011కు చెందిన 26 కేసులు, 2012 కు చెందిన 15 కేసులు పెండింగులో ఉన్నాయి. విజయనగరం జిల్లాలోని గంట్యాడ మండలంలో లక్కిదం[35] గ్రామపంచాయితీలోని 130 మంది గ్రామస్తులు పని కల్పించాలంటూ ఒక అభ్యర్థన నమోదు అయింది. వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయంటూ గ్రామస్తులు పని చేసేందుకు తిరస్కరించారంటూ ఆ అభ్యర్థన మీద చర్యలు తీసుకోలేదు.

- బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు 155321తో, ఇతరులకు 1800-200-4455 తో ఒక టోల్ ఫ్రీ సహాయక లైన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు జేసింది (2012 మార్చి). ఈ హెల్ప్ లైన్ ద్వారా నమోదు అయిన ఫిర్యాదులను మండల, క్లస్టర్, జిల్లా స్థాయిల్లో పరిష్కారాధికారులు, రాష్ట్ర స్థాయిల్లో గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనరు పరిష్కరించాలి.

- ఎంజిఎన్ఆర్ఈజిఏకు సంబంధించి సాధారణ ప్రజానీకం, స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంస్థలు దాఖలు చేసిన కోర్టు కేసులను చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2011 ఏప్రిల్‌లో ఒక లీగల్ సెల్‌ను ఏర్పాటు చేసింది. అంతే గాకుండా 2012 ఏప్రిల్‌లో రాష్ట్ర ప్రభుత్వం "ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆడిట్ ప్రోత్సాహం, అవినీతి చర్యల నివారణ చట్టం - 2012" ను శాసనబద్ధం చేసింది[36]. రికార్డుల నిర్వహణలో వంచనలు, నిధుల

---

[35] మేము ఎంపిక చేసుకున్న ఆడిట్ నమూనాలో ఈ గ్రామ పంచాయితీ లేదు

[36] సామాజిక ఆడిట్ (అవినీతి చర్యలకు శిక్ష) ఆర్డినెన్సు -2011 స్థానంలో

దుర్వినియోగం, చెల్లింపులను వితరణ చేయకపోవడం వంటి నేరాలకు పాల్పడే అధికారులకు రెండేళ్ల వరకు శిక్ష విధించే అధికారం ఉన్న ప్రత్యేక మొబైల్ క్రిమినల్ కోర్టుల ఏర్పాటు చేయడం ఈ చట్టం ఉద్దేశం. 2012లో తొలి మొబైల్ క్రిమినల్ కోర్టు ఏర్పాటైంది.

### 12.2.2 సామాజిక ఆడిట్

సివిల్ సొసైటీ కార్యకర్తలతో కలిసి గ్రామీణాభివృద్ధి శాఖలోని స్ట్రాటజిక్ అండ్ పర్ఫార్మెన్స్ ఇన్నోవేషన్ యూనిట్ (ఎస్‌పిఐయూ) ఆధ్వర్యంలో 2006 జూలైలో ఎంజిఎన్ఆర్ఈజిఏ సామాజిక ఆడిట్‌లను ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర స్థాయి నిష్ణాతులు, జిల్లాస్థాయి నిష్ణాతులు, గ్రామస్థాయి సామాజిక ఆడిటర్లతో కూడిన బహుళ స్థాయి నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

ఇతర రాష్ట్రాలకు భిన్నంగా, మన రాష్ట్రంలో సామాజిక ఆడిట్ ప్రక్రియలు రెండు స్థాయుల్లో ఆలకింపుల ద్వారా (హియరింగ్) ముగింపుకు వస్తుంది:

- గ్రామసభ స్థాయిలో ఆలకింపు; అటు తర్వాత

- మండల స్థాయిలో గ్రామపంచాయితీలన్నింటికీ కలిపి ఒక బహిరంగ ఆలకింపు ఉంటుంది. ఇందులో ఆ మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల సామాజిక ఆడిట్‌లలో కనుగొన్న అంశాలను చదివి వినిపించడం జరుగుతుంది. గ్రామస్తుల, అధికారుల, ఇతర భాగస్వామ్య పక్షాల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకోవడం జరుగుతుంది. వాటి మీద ఆధారపడి సామాజిక ఆడిట్‌లో కనుగొన్న అంశాలపై నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. జిల్లా సమన్వయకర్త లేదా అదనపు సమన్వయకర్త ప్రతినిధి ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. పనులను అమలు చేస్తున్న సంస్థల నుంచి కాకుండా ఇతర వ్యక్తుల నుంచి మండల స్థాయి స్పెషలిస్టు అధికారిని ఈ ఆలకింపుకు పంపుతారు.

సామాజిక ఆడిట్‌లో కనుగొన్న అంశాలు, వాటి మీద తీసుకున్న చర్యల తాలూకు నివేదికలు సామాజిక ఆడిట్ వెబ్‌సైట్‌లో ఉన్నాయి. గత మూడేళ్లలో నిర్వహించిన సామాజిక ఆడిట్‌లు, పరిష్కృతమైన కేసుల పరిస్థితి, విధించిన పరిహార చర్యల వివరాలు ***అనుబంధం - 5*** లో ఉన్నాయి. 2009-10 నుంచి 2011-12 మధ్యకాలంలో మూడేళ్లలో సామాజిక ఆడిట్‌లో లేవనెత్తిన ₹ 347.61 కోట్ల మేర అభ్యంతరాలలో 2012 ఆగస్టు నాటికి తిరిగి వసూలు చేసిన మొత్తం ₹ 18.35 కోట్లు (5 *శాతం*) మాత్రమే.

### 12.2.3 తనిఖీ - విజిలెన్సు

- 2009-10 నుంచి 2011-12 వరకు గత మూడేళ్లలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, బ్లాకు స్థాయిలలో చేసిన తనిఖీల వివరాలు, వివిధ స్థాయుల్లో తగ్గుదల వివరాలు ***అనుబంధం -5*** లో ఉన్నాయి.

- రాష్ట్ర ప్రభుత్వం ఒక మూడోపార్టీ నాణ్యత ఆడిట్/నియంత్రణ వ్యవస్థను[37] ఏర్పాటు చేసింది. ఇందులో రాష్ట్ర స్థాయిలో ముఖ్య నాణ్యత నియంత్రణ అధికారులు, ప్రాంతీయ నాణ్యత నియంత్రణ అధికారులు, జిల్లా స్థాయిలో సీనియర్ / జూనియర్ నాణ్యత నియంత్రణ అధికారులు ఉంటారు.

  ఐతే, ఈ మూడోపార్టీ నాణ్యత నియంత్రణ బృందాలు పనులు అమలు చేస్తున్న ఇతర సంస్థల (పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు, ఉద్యాన శాఖ, అటవీశాఖ వగైరా) పనుల మీద తనిఖీలు చేయవు. ఆయా పనుల్లో ఆయా శాఖల నాణ్యత నియంత్రణ వ్యవస్థలు తనిఖీ చేస్తాయి. ప్రభావవంతమైన, స్వతంత్రమైన

[37] జిఓ సంఖ్య 387, తేదీ 10 ఆగస్టు 2007

నాణ్యత నియంత్రణ నిరంతరం ఉండాలంటే మండలాలు / పంచాయితీరాజ్ సంస్థలు అమలు చేస్తున్న పనులకు ఉన్న నియంత్రణ వ్యవస్థయే ఇతర సంస్థలు చేస్తున్న పనులను కూడా తనిఖీ చేయాలి.

కేంద్రప్రభుత్వంతో సంప్రదించి, ఆడిట్ సూచనను పరిశీలిస్తామని రాష్ట్ర ప్రభుత్వం బదులిచ్చింది (2012 ఆగష్టు).

- ఎంజిఎన్ఆర్ఈజిఏ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చీఫ్ విజిలెన్స్ అధికారిని నియమించింది. ఈయనను రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అధికారిగా పరిగణిస్తారు. విజిలెన్స్‌కు సంబంధించి ఇతర అంశాలతో పాటు సామాజిక ఆడిట్ నివేదికల మీద పరివీక్షణ చర్యలకు కూడా ఈయన బాధ్యులు. చార్జ్ షీట్లు, వ్యక్తిగత ఆలకింపునకు నోటీసులు, తుది ఉత్తర్వులతో సహా సామాజిక ఆడిట్, కనుగొన్న ఇతర అంశాల విషయంలో క్రమశిక్షణ చర్యలకు ప్రమాణీకృత ఎలక్ట్రానిక్ నమూనాలను రూపొందించింది.

### 12.2.4 లబ్ధిదారుల సర్వేలో కనుగొన్న అంశాలు

పారదర్శకత, ఇక్కట్ల పరిష్కారం, పరివీక్షణ, విజిలెన్సు, సామాజిక ఆడిట్ వంటి వాటి విషయంలో ఆడిట్ నిర్వహించిన లబ్ధిదారుల సర్వేలో వెల్లడైన అంశాలను ఈ కింద సంగ్రహంగా వివరించడం జరిగింది:

| ప్రమాణాలు | కనుగొన్న అంశాలు |
|---|---|
| గోడల మీద పని వివరాలను పెయింట్ చేయించడం లేదా అతికించడం | పెయింటింగ్ జరిగిందని 45 శాతం మంది చెప్పారు. లేదని 54 శాతం మంది తెలిపారు. 1 శాతం మంది ప్రతిస్పందించలేదు.<br>ఈ విషయంలో రంగారెడ్డి, విశాఖపట్నం, విజయనగరం (కురుపాం మండలం) లలో 100 శాతం ప్రతికూలంగా ఉన్న ప్రతిస్పందనలే వచ్చాయి. |
| అధికారులు సందర్శించిన పని జరిగిన స్థలాలు | అధికారులు పని జరిగే స్థలాన్ని సందర్శించారని 93 శాతం మంది చెప్పగా, 7 శాతం మంది లేదని తెలిపారు లేదా ప్రతిస్పందించలేదు. కర్నూలు (కృష్ణగిరి, చాగలమర్రి), విజయనగరం (గంట్యాడ, కురుపాం) ల విషయంలో ప్రతిస్పందన అంతంత మాత్రమే. |
| వేధింపులు | పని జరిగే స్థలంలో వేధింపులు లేవని లబ్ధిదారులందరూ తెలిపారు. |
| సామాజిక ఆడిట్ | తమ గ్రామంలో సామాజిక తనిఖీ చేశారని 48 శాతం మాత్రమే చెప్పారు. సామాజిక ఆడిట్ అంటే ఏమిటో తెలుసు అని 46 శాతం మంది తెలిపారు. గ్రామసభల్లో సామాజిక ఆడిట్ నివేదికలను చర్చించారని 35 శాతంమంది చెప్పారు.<br>రంగారెడ్డి (యాలాల, యాచారం మండలాలు), విశాఖపట్నం (బుచ్చయ్యపేట, సబ్బవరం మండలాల్లో) అవగాహన అంతంత మాత్రంగా ఉంది. సామాజిక ఆడిట్ అంటే ఏమిటో తెలియదని 99 శాతం మంది చెప్పారు. |
| ఇక్కట్లు | ఎంజిఎన్ఆర్ఈజిఏ సరిగ్గా అమలు కాలేదని 11 శాతం మంది లబ్ధిదారులు తెలిపారు. 4 శాతం మందికి (69 మంది లబ్ధిదారులు) నిర్దిష్టమైన ఇబ్బందులు ఉన్నాయి (నెంబరు ఇచ్చారు కానీ జాబ్‌కార్డ్ జారీ చేయలేదు, పనిముట్లు ఇవ్వలేదు, వేతనాలు చెల్లింపులో జాప్యం, బాగాలేని ప్రణాళికరచన, వలసలకు దారి తీసే పని కేటాయింపులు).<br>వీరిలో 9 మంది మాత్రమే ఫిర్యాదు చేశారు. అందులో పనిముట్లకు సంబంధించిన 2 ఫిర్యాదులను మాత్రమే 7 రోజుల్లో పరిష్కరించారు. |

గ్రామ సామాజిక ఆడిటర్ ద్వారా గోడల మీద పెయింటింగ్ చేయించడం కోసం పని వివరాలు, పని జరిగిన మొత్తం రోజులు, చెల్లించిన వేతనాలు వంటి వివరాలను, వెబ్ నివేదికలను అప్‌డేట్ చేయడం, లబ్ధిదారుల్లో అవగాహన కల్పించడం వంటి దిద్దుబాటు చర్యలు చేపట్టడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం బదులిచ్చింది (2012 ఆగష్టు).

# 13 ఎంజిఎన్ఆర్ఈజిఏ ప్రభావాన్ని మదింపు వేయడం

జీవనవిధానం మీద ఎంజిఎన్ఆర్ఈజిఏ ప్రభావం దృష్ట్యా లబ్ధిదారుల సర్వేలో ప్రధానంగా కనుగొన్న అంశాలని ఈ కింద సంగ్రహంగా ఇవ్వడం జరిగింది.

| ప్రమాణం | కనుగొన్న అంశాలు |
|---|---|
| జీవనవిధానంలో ఎంజిఎన్ఆర్ఈజిఏ గణనీయమైన మార్పులు తేవడం | జీవనవిధానంలో మార్పు ఉందని 82 శాతం మంది సూచించారు. లేదని 18 శాతం మంది తెలిపారు.<br>రంగారెడ్డి, విజయనగరం, కర్నూలు (చాగల్లమర్రి మండలం) విశాఖపట్నం కోటఉరట్ల మండలం) నల్గొండ (చింతపల్లి మండలం) లలోని లబ్ధిదారులు అందరూ తమ జీవితాల్లో మార్పు వచ్చిందంటూ చెప్పారు. విశాఖపట్నం జిల్లాలోని బుచ్చయ్యపేట, సబ్బవరం, మండలాల్లో లబ్ధిదారులు అందరూ మాత్రం తమ జీవనవిధానంలో మార్పుకు ఎంజిఎన్ఆర్ఈజిఏకు మాత్రమే ఆపాదించలేమని తెలిపారు (అంటే స్పష్టంగా చెప్పలేమని గానీ, తెలియదని గానీ చెప్పారు. |
| ఆకలితో అలమటించకుండా ఎంజిఎన్ఆర్ఈజిఏ సాయపడింది | 78 శాతం మంది లబ్ధిదారులు సానుకూలంగా ప్రతిస్పందించగా, 2 శాతం మంది విరుద్ధంగా స్పందించారు. 20 శాతం మంది స్పష్టత లేదని చెప్పారు లేదా స్పందించకుండా ఉండిపోయారు. |
| మెరుగైన ఆహారాన్ని పొందేందుకు ఎంజిఎన్ఆర్ఈజిఏ ఉపయోగపడింది | 79 శాతం మంది సానుకూలంగా స్పందించగా, 3 శాతం మంది విరుద్ధంగా ప్రతిస్పందించారు. 18 శాతం మంది స్పష్టత లేదని చెప్పారు లేదా స్పందించకుండా ఉండిపోయారు. |
| వలసలను ఎంజిఎన్ఆర్ఈజిఏ అరికట్టింది | 73 శాతం మంది సానుకూలంగా స్పందించారు. 10 శాతం మంది ప్రతికూలంగా ప్రతిస్పందించారు. 17 శాతం మంది స్పష్టత లేదని చెప్పారు లేదా స్పందించకుండా ఉండిపోయారు. |
| ఎంజిఎన్ఆర్ఈజిఏ ఇళ్లలో పనిచేసే పిల్లలనూ, ఇతర పనులు చేసే పిల్లలనూ బడికి వెళ్లే వీలు కల్పించేందుకు సహాయపడింది. | 74 శాతం మంది సానుకూలంగా స్పందించారు. లేదని 3 శాతం మంది తెలిపారు. 23 శాతం మంది స్పష్టత లేదని చెప్పారు లేదా స్పందించకుండా ఉండిపోయారు. |
| కుటుంబాదాయంలో ఎంజిఎన్ఆర్ఈజిఏ వల్ల మార్పు | స్వల్పంగా పెరిగిందని 49 శాతం మంది తెలిపారు. 50 శాతం పెరుగుదల ఉందని 32 శాతం మంది తెలిపారు, ఆదాయం రెండు రెట్లు అయిందని 10 శాతం మంది చెప్పారు. మార్పు లేదని 9 శాతం మంది తెలిపారు. |
| అప్పులను తగ్గించడంలో ఎంజిఎన్ఆర్ఈజిఏ పాత్ర | 65 శాతం మంది సానుకూలంగా స్పందించారు. లేదని 12 శాతం మంది చెప్పారు. 23 శాతం మంది స్పష్టత లేదని చెప్పారు లేదా స్పందించకుండా ఉండిపోయారు. |
| ఎంజిఎన్ఆర్ఈజిఏ వల్ల గ్రామానికి ఉపయోగపడే ఆస్తులు ఏర్పడ్డాయి | 71 శాతం మంది సానుకూలంగా స్పందించారు. లేదని 6 శాతం మంది అన్నారు. 23 శాతం మంది స్పష్టత లేదని చెప్పారు లేదా స్పందించకుండా ఉండిపోయారు |

# 14 సారాంశం

పై పేరాలలో వివరించినట్లు, ఎంజిఎన్ఆర్ఈజిఏ అమలులో నిర్మాణ, సామర్థ్యాల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ప్రణాళికా రచన తగిన విధంగా ఉన్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం చాలా సత్సంప్రదాయాలను పాటిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కేంద్రీకృత ఆర్థిక నిర్వహణం వ్యవస్థ ప్రశంసనీయమే అయినా ఆర్థిక నిర్వహణలో ఆడిట్ కొన్ని లోటుపాట్లను గుర్తించింది.

ఇతర ప్రాంతాల్లో ఘటనానంతర ఎంఐఎస్‌కు బదులుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు లావాదేవీ ఆధారంగా చెల్లింపులను అధీకృతం చేసే ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్‌ను ఆడిట్ ముఖ్యమైనదిగా పరిగణిస్తోంది కానీ వెంటనే బాగు చేయాల్సిన నియంత్రణ పరమైన లోటుపాట్లు ఉన్నాయి. ఎంఐఎస్ సమాచారాన్ని విశ్లేషించగా ఒకే వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ మస్టర్లలో నమోదు అయిన సందర్భాలు ఉన్నాయని వెల్లడి అయింది. అవి మచ్చుకు చేసిన తనిఖీలో కూడా రూఢి అయ్యాయి. లబ్ధిదారులకు చెల్లింపుల్లో వివిధ స్థాయుల్లో భారీ జాప్యాలున్నాయి.

ఆడిట్ నిర్వహించిన లబ్ధిదారుల సర్వేలో పనివారి జీవితాల్లో మెరుగుదల ఉన్నట్లు (ఆదాయం, ఖర్చుల సరళిలో మార్పు, బేరమాడే సామర్థ్యం) రూఢి అయింది. మరోవైపు పట్టణ ప్రాంతాలకు వలస పోవడం తగ్గింది. రాష్ట్రంలో ఎంజిఎన్ఆర్ఈజిఏను అమలుచేయడం ద్వారా చిరకాలం మనగలిగే ఆస్తుల పరికల్పన మీద దృష్టి లేకపోవడం. భారీ సంఖ్యలో పూర్తి కాకుండా మిగిలిపోయిన పనులున్నాయని ఆడిట్ పరిశీలన వెల్లడి చేసింది. వివిధ కోవలకు చెందిన పనులను అంటే, భూమి అభివృద్ధి పనులు, నీటి సంరక్షణ, నీటి పొదుపు, ఉద్యానకృషి, గ్రామపంచాయితీ, మండల కార్యలాయ భవనాలు వగైరాలను సరిగ్గా అమలు చేయలేదని, లేదా స్థానిక వర్గానికి లబ్ధికరమైన ఆస్తుల కల్పన లక్ష్యాన్ని సాధించలేకపోతున్నాయి కూడా వెల్లడి అయింది. సామగ్రి ఎక్కువ అవసరం అయ్యే (వేతనం భాగంతో పోలిస్తే 90 శాతానికి మించి) పనులను సహచర డిపార్టుమెంట్లు అమలు చేస్తున్నాయి. ఇది చట్టానికి విరుద్ధం. కొనుగోలుకు సంబంధించిన విధానాలను పాటించలేదు లేదా తగినంతగా లేవు.

# 15 సిఫార్సులు

1. ఎంజిఎన్ఆర్ఈజిఏ పనులకు పథకరచన చేయడంలో గ్రామసభల్లో తగినంత మంది గ్రామస్తులు, వేతనార్థులు పాల్గొనేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. దీని వల్ల కింది నుంచి పైకి అన్న విధానం ప్రభావవంతంగా అమలౌతుంది.

2. అడ్వాన్సులను సర్దుబాటు చేయడానికి సరైన విధానాన్ని అనుసరించి, దాన్ని బలోపేతం చేయాలి.

3. నెలవారీ సామాజిక ఆడిట్‌కు పంపించే డేటాతో సహా మొత్తం ఎంఐఎస్ సమాచార బదిలీని నియంత్రణలతో సహా బదిలీ చేయాలి. ఇవి మొత్తం నియంత్రణలకు తగినట్లు ఉండాలి. ఐటీ సేవల సంస్థ వీటిని పరీక్షించి ధృవీకరించాలి. ఈ నియంత్రణలను వెబ్ నివేదికలతో కలిపి సంబంధిత కాలం, కవరేజీయూనిట్ (రాష్ట్రం/ జిల్లా/మండలం) లతో సరిపోల్చి చూసుకోవాలి. తేడాలు ఉన్న చోట్ల, వెబ్ క్వెరీల వెనుక ఉన్న తర్కాన్ని పరీక్షించి సరిదిద్దాలి.

4. పెద్ద కుటుంబాలను (అంటే 10 లేదా అంతకన్నా ఎక్కువమంది సభ్యులున్న వాటిని) విడి కుటుంబాలుగా విభజించాలి. 2012 జనవరిలో రాష్ట్ర ప్రభుత్వం 10 మంది సభ్యుల కన్నా ఎక్కువగా ఉన్న కుటుంబాల జాబ్ కార్డులను తొలగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆడిట్ గుర్తించింది. ఈ సర్క్యులర్ అమలును సమీక్షించాల్సి ఉంది.

5. ఎంఐఎస్‌లో భాగంగా కుటుంబాల ఫొటోలను సేకరించే విషయమై రాష్ట్ర ప్రభుత్వం యోచన చేయవచ్చు.

6. ఒకే వ్యక్తి ఒకే సమయంలో ఒకటి కన్నా ఎక్కువ పనుల మస్టర్లలో నమోదు అయ్యే అవకతవకలకు అవకాశం మెండుగా ఉంది. ఇలాంటి బహుళ నమోదులను గుర్తించేందుకు కనీసం 50 శాతం మస్టర్ల నమోదును పరీక్షించేలా ధృవీకరించుకునే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిగణించవచ్చు. ఇలాంటి అవకతవకలు అధికంగా ఉండే ఉపాధి హామీ పథకం పనులు, మేళవింపు పనులు, డీసీసీ పనులను ఇందులో జతచేర్చాలి. ఇంకా, ఒకే వ్యక్తి అవసరమయ్యే పనులను, 10 లేదా అంతకన్నా తక్కువ రోజుల్లో పూర్తి అయ్యే పనులను ఈ మస్టర్ల పరీక్ష నమూనాల్లో తప్పకుండా చేర్చుకోవాలి.

7. ఒకే సమయంలో ఎక్కువ మస్టర్లలో నమోదు కేసుల్లో, వాస్తవంగా ఉన్న రోజుల కన్న ఎక్కువ రోజుల పని చేసినట్లు చూపిన సందర్భాల్లో దర్యాప్తు జరిపించి సంబంధింత అధికారుల మీద కఠిన చర్యలు తీసుకోవాలి.

8. ఆడిట్‌లో లేవనెత్తిన అతి తక్కువ రోజువారీ వేతనాలు (₹ 20 లేదా అంతకన్నా తక్కువ) ఉన్న కేసులను దర్యాప్తు చేసి, దిద్దుబాటు చర్యలను తీసుకోవాలి.

9. కొత్త పనులను చేపట్టే కన్నా అసంపూర్ణంగా ఉన్న/పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి. దీని వల్ల మనగలిగే ఆస్తులు కల్పనను ధృవీకరించుకోవచ్చు.

**10.** గ్రామ పంచాయితీలు, పంచాయితీరాజ్ సంస్థలు కాకుండా సహచర డిపార్టుమెంట్లు/సంస్థలు అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాల్లో ఎంజిఎన్ఆర్ఈజిఏ ప్రమాణాలు తప్పకుండా అమలయ్యేలా చూడాలి - అంటే వేతనాలు - సామగ్రి నిష్పత్తి 60:40 గా ఉండడం, యంత్రాలు, గుత్తేదార్ల ప్రమేయం లేకుండా ఉండడం వంటివి. సాధారణ ఆర్థిక నియమాలు లేదా తత్సమానమైన నియమావళి పాటిస్తూ పారదర్శకమైన కొనుగోలు విధానాల అమలును ధృవీకరించుకోవాలి.

**11.** సహచర డిపార్టుమెంట్లు అమలు చేస్తున్న పనులను తనిఖీ చేసేందుకు, అలాగే పనులకు సంబంధించి ప్రభావవంతమైన, స్వతంత్రమైన నాణ్యత నియంత్రణ కోసం మూడోపార్టీ నాణ్యత నియంత్రణ బృందాలను ఏర్పాటు చేయాలి.

**(వాణీ శ్రీరామ్)**
**ప్రధాన మహాగణకాధికారి (జీ&ఎస్ఎస్ఏ)**
**ఆంధ్రప్రదేశ్**

**హైదరాబాదు**
25 March 2013

**ధృవీకరించడమైంది**

**(వినోద్ రాయ్)**
**భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్**

**కొత్త ఢిల్లీ**
26 March 2013

# అనుబంధాలు

## *అనుబంధం 1*

**(పేరా 2.5, పేజి 7)**

**ఆడిట్ నమూనా వివరాలు**

| జిల్లా | మండలం | గ్రామపంచాయితీలు |
|---|---|---|
| నల్గొండ | పోచంపల్లి | భీమనపల్లి, గౌస్‌కొండ, వంకమామిడి, శివారెడ్డిగూడెం, ధోతిగూడా, జూలూరు, పోచంపల్లి, ముక్తాపూర్, జలాల్‌పూర్, జిబ్లకపల్లె |
| | నేరేడుచెర్ల | బెట్టతాండ, బత్తులపాలెం, గుడుగుంట్లపాలెం, గుండ్లపహాడ్, కోమటికుంట, ముకుందపురం, ముసివోడ్డుసింగారం, పాలకీడు, రవిపహాడ్, సోమవరం |
| | చింతపల్లి | చింతపల్లి, కిష్టారంపల్లి, గడ్యగౌరారం, కుర్మపల్లి, మద్నాపూర్, మల్లారెడ్డిపల్లి, మేల్వాలపల్లి, వర్కల్, వింజమూర్, తీడెడ్ |
| రంగారెడ్డి | యాలాల | అగ్నూర్, అక్కంపల్లి, బెన్నూరు, చెన్నారం, దేవనూర్, దౌలాపూర్, జుంటపల్లే, నాగ సముందర్, రస్నం, సంగంకుర్ద్ |
| | యాచారం | చింతపట్ల, చౌదర్‌పల్లి, గడ్డమల్లయ్యగుడా, కొత్తపల్లి, కుర్మిడ్డ, మాల్, నానక్‌నగర్, నందివాన పర్తి, తాటిపర్తి, తూలేఖుర్ద్ |
| | మోమిన్‌పేట | అమ్రాడికలాన్, దేవేరంపల్లి, ఇజ్రా చిత్తంపల్లి, కీసరం, కొల్కొండ, మేకవనంపల్లి, మెమిన్‌పేట్, వెల్చాల, వెన్కతల, వెంకాయపల్లి |
| అనంతపురం | బుక్కరాయసముద్రం | బి.కె.సముద్రం, బొమ్మతలపల్లి, దయ్యాలకుంటపల్లి, గోవిందపల్లి, కే.కె.అగ్రహారం, కొర్ర పాడు, పాసటూరు, పొదరాళ్ల, సిద్దరామపురం, వెంకటపురం |
| | గార్లదిన్నె | బూదేడు, కల్లూరు ఆర్.ఎస్, కేశవపురం, కొప్పాలకొండ, కొటాంక, ముకుందపురం, ముంతిమడుగు, పెనెకచర్ల, తిమ్మమేట, ఎర్రగుంట్ల |
| | రాప్తాడు | బండమీదపల్లె, ప్రసన్నయపల్లె, భోగినేపల్లి, బొమ్మెపర్తి, చీలోపల్లే, గాండ్లపర్తి, గొల్లపల్లె, గొండిరెడ్డిపల్లి, హంపాపురం, కొత్తపల్లి |
| కర్నూలు | కృష్ణగిరి | అలంకొండ, చిట్యాల, కంబాలపాడు, కటారికొండ, లక్కసాగారం, పోతుగల్, షో ఎర్రగుడి, తల్ల గోకులపాడు, తొగరచేడు, ఎరుకలచెరువు |
| | తుగ్గలి | చెన్నంపల్లి, గుత్తి ఎర్రగుడి, పెండెకల్లు, రాంపల్లి, రతన, శభాష్‌పురం, తుగ్గలి, కడమకుంట్ల, పగిడిరాయ్, ఉప్పరపల్లి. |
| | చాగలమర్రి | మల్లవేముల, గొడిగనూరు, పెద్దవంగలి, నేలంపాడు, శెట్టివీడు, డి. వనిపెంట, ముత్యాలపాడు, చాగలమర్రి, మద్దూరు, గొట్లూరు |
| విజయనగరం | గంట్యాడ | బుడతనపల్లి, గంట్యాడ, గింగేరు, కీర్తుబర్తి, కొండతామరపల్లి, మురుపాక, నరవ, పెంట శ్రీరామపురం, రామభద్రపురం, రామవరం |
| | గుర్ల | దామరసింగి, గూడెం, గుర్ల, జమ్ము, కెల్ల, కొండుగనేడు, పెదబంటుపల్లి, తాటిపూడి, తెట్టంగి, వల్లాపురం. |
| | కురుపాం | బియ్యాలవలస, గుజ్జువాయి, కురుపాం, మర్రిపల్లి, నీలకంఠపురం, పెదగొత్తిలి, తిట్టిరి, వలసబల్లేరు, వూసకొండ, ఉదయపురం |
| విశాఖపట్నం | కోటరౌట్ల | అకసాహబ్‌పేట్, బోడపాలెం, చిన్నబొడ్డేపల్లే, కొడవటిపూడి, నీలిగుంట, పాండూరు, పిప్పల్లకొత్తపల్లే, రామచంద్రపాలెం, తంగేడు, ఎండపల్లే |
| | బుచ్చయ్యపేట | బుచ్చయ్యపేట, చిట్టాయపాలెం, గున్నెంపూడి, కొండపాలెం, మల్లాం, పెదపూడి, రాజాం, ఆర్.శివరామాపురం, తురకలపూడి, విజయరామరాజుపేట |
| | సబ్బవరం | అంతకపల్లి, అరిపాక, అసకపల్లె, బంగారమ్మపాలెం, బాటజంగాలపాలెం, గుల్లెపల్లె, నల్లరేగులపాలెం, నరపాడు, రాయపుర అగ్రహారం, టెక్కలిపాలెం |

*అనుబంధం - 2*

**(పేరా 5.6, పేజి 22)**

**జిల్లాలవారీగా ఒక్కో ఏడాదిలో కుటుంబాలకు కల్పించిన అధిక పనిదినాల వివరాలు**

*రంగారెడ్డి*

| సంవత్సరం | కుటుంబాలు | వాస్తవ రోజులు | అర్హత గల రోజులు | అధిక పనిదినాలు |
|---|---|---|---|---|
| **2009-10** | 36,193 | 61,23,252 | 36,19,300 | 25,03,952 |
| **2010-11** | 22,296 | 33,65,048 | 22,29,600 | 11,35,448 |
| **2011-12** | 33,223 | 52,87,406 | 33,22,300 | 19,65,106 |
| మొత్తం | 91,712 | 1,47,75,706 | 91,71,200 | 56,04,506 |

*అనంతపురం*

| సంవత్సరం | కుటుంబాలు | వాస్తవ రోజులు | అర్హత గల రోజుల | అధిక పనిదినాలు |
|---|---|---|---|---|
| **2009-10** | 79,838 | 1,29,99,329 | 79,83,800 | 50,15,529 |
| **2010-11** | 63,231 | 92,95,636 | 63,23,100 | 29,72,536 |
| **2011-12** | 76,606 | 1,23,39,759 | 76,60,600 | 46,79,159 |
| మొత్తం | **2,19,675** | **3,46,34,724** | **2,19,67,500** | **1,26,67,224** |

*నల్గొండ*

| సంవత్సరం | కుటుంబాలు | వాస్తవరోజులు | అర్హతగల రోజులు | అధిక పనిదినాలు |
|---|---|---|---|---|
| **2009-10** | 67,364 | 1,05,41,041 | 67,36,400 | 38,04,641 |
| **2010-11** | 49,169 | 70,91,044 | 49,16,900 | 21,74,144 |
| **2011-12** | 38,630 | 60,11,388 | 38,63,000 | 21,48,388 |
| మొత్తం | **1,55,163** | **2,36,43,473** | **1,55,16,300** | **81,27,173** |

*విజయనగరం*

| సంవత్సరం | కుటుంబాలు | వాస్తవరోజులు | అర్హత గల రోజులు | అధిక పనిదినాలు |
|---|---|---|---|---|
| **2009-10** | 1,05,330 | 1,71,95,458 | 1,05,33,000 | 66,62,458 |
| **2010-11** | 91,127 | 1,29,27,453 | 91,12,700 | 38,14,753 |
| **2011-12** | 1,21,963 | 1,86,06,218 | 1,21,96,300 | 64,09,918 |
| మొత్తం | **3,18,420** | **4,87,29,129** | **3,18,42,000** | **1,68,87,129** |

## అనుబంధం 3

**(పేరా 8.5, పేజి 41)**

**ఆడిట్‌కు ఎంపిక చేసుకున్న జిల్లాల్లో ప్రత్యక్ష తనిఖీ చేసిన పనుల వివరాలు**

| జిల్లా | భూమి అభివృద్ధి | | | నీటి సంరక్షణ | | | ఉద్యానకృషి | | | రోడ్ల నిర్మాణం | | | గ్రామపంచాయితీ భవనాలు | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | మొత్తం | పూర్తి అయినవి | పురోగతిలో ఉన్నవి | మొత్తం | పూర్తి అయినవి | పురోగతిలో ఉన్నవి | మొత్తం | పూర్తి అయినవి | పురోగతిలో ఉన్నవి | మొత్తం | పూర్తి అయినవి | పురోగతిలో ఉన్నవి | మొత్తం | పూర్తి అయినవి | పురోగతిలో ఉన్నవి |
| అనంతపురం | 95 | 38 | 57 | 128 | 52 | 76 | 53 | 9 | 44 | 22 | 21 | 1 | 3 | 1 | 2 |
| రంగారెడ్డి | 35 | 30 | 5 | 157 | 92 | 65 | 100 | 71 | 29 | 8 | 8 | 0 | 0 | 0 | 0 |
| కర్నూలు | 88 | 23 | 65 | 155 | 92 | 63 | 51 | 42 | 9 | 8 | 0 | 8 | 0 | 0 | 0 |
| విశాఖపట్నం | 35 | 12 | 23 | 201 | 160 | 41 | 24 | 7 | 17 | 32 | 1 | 31 | 6 | 0 | 6 |
| విజయనగరం | 30 | 22 | 8 | 129 | 81 | 48 | 52 | 11 | 41 | 85 | 41 | 44 | 4 | 0 | 4 |
| నల్గొండ | 136 | 14 | 122 | 101 | 31 | 70 | 41 | 1 | 40 | 32 | 17 | 15 | 5 | 0 | 5 |
| మొత్తం | **419** | **139** | **280** | **871** | **508** | **363** | **321** | **141** | **180** | **187** | **88** | **99** | **18** | **1** | **17** |

*(గమనిక : ఏపీ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఎంఐఎస్ నివేదించిన పరిస్థితి)*

## అనుబంధం 4

**(పేరా 11.4.2, పేజి 61)**

**ఎంఐఎస్ సమాచారానికి (మస్టర్ల నమోదు ప్రకారం), వెబ్‌నివేదికలకు (నైపుణ్యం అవసరం లేని పని వేతనాలు) మధ్య జిల్లాల వారీగా తేడాలు తెలిపే పట్టిక**

### రంగారెడ్డి జిల్లా

| ఆర్థిక సంవత్సరం | ఎంఐఎస్ నివేదికలు | | | | డేటాబేస్ | | | | తేడా | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | కుటుంబాలు | పనివారు | రోజులు | మొత్తం | కుటుంబాలు | పనివారు | రోజులు | మొత్తం | కుటుంబాలు | పనివారు | రోజులు | మొత్తం |
| **2009-10** | 1,25,438 | 2,81,412 | 98,91,908 | 1,02,53,42,000 | 1,25,648 | 2,81,745 | 98,87,297 | 1,01,74,41,907 | -210 | -333 | 4,611 | 79,00,093 |
| **2010-11** | 1,21,526 | 2,66,403 | 74,58,951 | 77,96,28,000 | 1,21,631 | 2,66,579 | 74,59,930 | 77,46,12,313 | -105 | -176 | -979 | 50,15,687 |
| **2011-12** | 1,11,040 | 2,34,230 | 87,14,195 | 91,52,26,000 | 1,11,055 | 2,34,259 | 87,12,161 | 90,57,12,857 | -15 | -29 | 2,034 | 95,13,143 |
| మొత్తం | | | **2,60,65,054** | **2,72,01,96,000** | | | **2,60,59,388** | **2,69,77,67,077** | 0 | 0 | 5,666 | 2,24,28,923 |

### అనంతపురం జిల్లా

| ఆర్థిక సంవత్సరం | ఎంఐఎస్ నివేదికలు | | | | డేటాబేస్ | | | | తేడా | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | కుటుంబాలు | పనివారు | రోజులు | మొత్తం | కుటుంబాలు | పనివారు | రోజులు | మొత్తం | కుటుంబాలు | పనివారు | రోజులు | మొత్తం |
| **2009-10** | 3,43,094 | 6,63,212 | 2,34,39,000 | 2,28,45,19,000 | 3,45,257 | 6,66,819 | 2,33,62,373 | 2,28,25,64,066 | -2,163 | -3,607 | 76,627 | 19,54,934 |
| **2010-11** | 3,25,420 | 6,34,991 | 2,03,04,000 | 2,07,84,82,000 | 3,26,609 | 6,37,917 | 2,02,55,029 | 2,07,47,81,532 | -1,189 | -2,926 | 48,971 | 37,00,468 |
| **2011-12** | 2,39,847 | 4,57,549 | 1,97,65,000 | 2,10,55,63,000 | 2,40,691 | 4,59,602 | 1,92,57,315 | 2,05,72,24,147 | -844 | -2,053 | 5,07,685 | 4,83,38,853 |
| మొత్తం | | | **6,35,08,000** | **6,46,85,64,000** | | | **6,28,74,717** | **6,41,45,69,745** | | | **6,33,283** | **5,39,94,255** |

## విజయనగరం జిల్లా

| ఆర్థిక సంవత్సరం | ఎంఐఎస్ నివేదికలు | | | | డేటాబేస్ | | | | తేడా | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | కుటుంబాలు | పనివారు | రోజులు | మొత్తం | కుటుంబాలు | పనివారు | రోజులు | మొత్తం | కుటుంబాలు | పనివారు | రోజులు | మొత్తం |
| **2009-10** | 3,06,205 | 5,56,929 | 2,67,75,000 | 2,24,81,89,000 | 3,07,763 | 5,58,524 | 2,66,79,282 | 2,24,51,25,443 | -1,558 | -1,595 | 95,718 | 30,63,557 |
| **2010-11** | 3,14,297 | 5,90,959 | 2,41,93,000 | 2,18,59,37,000 | 3,15,853 | 5,92,527 | 2,41,52,578 | 2,18,22,04,728 | -1,556 | -1,568 | 40,422 | 37,32,272 |
| **2011-12** | **2,99,111** | **5,48,919** | **2,80,06,000** | **2,50,17,88,000** | 2,99,129 | 5,48,958 | 2,79,71,792 | 2,48,75,50,170 | -18 | -39 | 34,208 | 1,42,37,830 |
| మొత్తం | | | **7,89,74,000** | **6,93,59,14,000** | | | **7,88,03,652** | **6,91,48,80,341** | | | **1,70,348** | **2,10,33,659** |

## నల్గొండ జిల్లా

| ఆర్థిక సంవత్సరం | ఎంఐఎస్ నివేదికలు | | | | డేటాబేస్ | | | | తేడా | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | కుటుంబాలు | పనివారు | రోజులు | మొత్తం | కుటుంబాలు | పనివారు | రోజులు | మొత్తం | కుటుంబాలు | పనివారు | రోజులు | మొత్తం |
| **2009-10** | 4,13,252 | 7,44,107 | 2,31,94,000 | 2,04,45,23,000 | 4,13,747 | 7,44,696 | 2,29,92,185 | 2,03,00,22,701 | -495 | -589 | 2,01,815 | 1,45,00,299 |
| **2010-11** | 4,28,278 | 8,05,210 | 2,11,69,000 | 1,91,17,68,000 | 4,28,365 | 8,05,386 | 2,10,55,418 | 1,89,80,10,888 | -87 | -176 | 1,13,582 | 1,37,57,112 |
| **2011-12** | 3,48,383 | 5,98,698 | 1,62,37,000 | 1,52,06,79,000 | 3,48,543 | 5,99,156 | 1,62,47,145 | 1,50,60,67,356 | -160 | -458 | -10,145 | 1,46,11,644 |
| మొత్తం | | | **6,06,00,000** | **5,47,69,70,000** | | | **6,02,94,748** | **5,43,41,00,945** | | | **3,05,252** | **4,28,69,055** |

## *అనుబంధం 5*

**(పేరాలు 12.2.2, 12.2.3, పేజి 64)**

*నిర్వహించిన సామాజిక తనిఖీల వివరాలు, అభ్యంతరాల సంఖ్య, రికవరీల పరిస్థితి*

| సంవత్సరం | ప్రమాణాలప్రకారం నిర్వహించాల్సిన / ప్రణాళికలు వేసుకున్న సామాజిక ఆడిట్‌లు | నిర్వహించిన సామాజిక ఆడిట్‌లు | అభ్యంతరాల మొత్తం (₹ లక్షల్లో) | భారీ జరిమానాలు / గైగొన్న చర్యలు | తొలగింపులు / తీసివేతలు | చేసిన రికవరీలు (₹) |
|---|---|---|---|---|---|---|
| **2009-10** | 731 | 731 | 8800.57 | 153 | 3451 | 91846674 |
| **2010-11** | 1344 | 1344 | 10540.58 | 406 | 2959 | 64153284 |
| **2011-12** | 1085 | 1085 | 15420.27 | 192 | 7634 | 27455925 |
| మొత్తం | **3160** | **3160** | **34761.42** | **751** | **14044** | **183455883** |

*వివిధ స్థాయుల్లోని అధికారుల ద్వారా పనుల తనిఖీ*

| సంవత్సరం | మంజూరైన పనుల సంఖ్య | రాష్ట్ర స్థాయి | | | జిల్లా స్థాయి | | | బ్లాక్ స్థాయి | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ప్రమాణాల ప్రకారం తనిఖీ చేయాల్సిన పనులు | తనిఖీ అయిన పనులు | తేడా | ప్రమాణాల ప్రకారం తనిఖీ చేయాల్సిన పనులు | తనిఖీ అయిన పనులు | తేడా | ప్రమాణాల ప్రకారం తనిఖీ చేయాల్సిన పనులు | తనిఖీ అయిన పనులు | తేడా |
| **2009-10** | 520416 | 10408 | 9680 | 728 | 52042 | 51365 | 677 | 520416 | 510008 | 10408 |
| **2010-11** | 3359622 | 67192 | 62489 | 4703 | 335962 | 331595 | 4367 | 3359622 | 3292430 | 67192 |
| **2011-12** | 1592383 | 31848 | 29618 | 2230 | 159238 | 157168 | 2070 | 1592383 | 1560535 | 31848 |
| మొత్తం | **5472421** | **109448** | **101787** | **7661** | **547242** | **540128** | **7114** | **5472421** | **5362973** | **109448** |

# సమీక్షలో వాడిన పొడి అక్షరాల వివరణ

| | | |
|---|---|---|
| ఏఎంఆర్ | : | ఎలిమినేటి మాధవ రెడ్డి |
| ఏపీఎఆర్డి | : | ఆంధ్రప్రదేశ్ అకాడెమీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ |
| ఏపీఓ | : | సహాయక కార్యక్రమాధికారి |
| ఏపీఈఆర్ జిఎస్ | : | ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఉపాధి హామీ పథకం |
| బీసీలు | : | వ్యాపారప్రతినిధులు |
| బీఎన్ఆర్జిఎస్కే | : | భారత్ నిర్మాణ్ రాజీవ్ గాంధీ సేవా కేంద్రాలు |
| బీపీఎల్ | : | దారిద్ర్య రేఖకు దిగువన |
| బీఎస్ఎన్ఎల్ | : | భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ |
| సీఏజి | : | భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ |
| సీసీ | : | సిమెంటు కాంక్రీటు |
| సీసీటీ | : | నిరంతర సమతల ట్రెంచ్ |
| సీడీ | : | క్రాస్ డ్రైనేజి |
| సీఎస్పీ | : | వినియోగదారుల సేవా సంస్థలు |
| సీయూజి | : | క్లోజ్డ్ యూజర్ గ్రూప్ |
| సీవీఓ | : | చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ |
| డీసీసీ | : | జిల్లా కంప్యూటరు సెంటర్ |
| డిఎఫ్ఓ (ఎస్ఎఫ్) | : | డివిజనల్ అటవీ అధికారి (సామాజిక వనీకరణ) |
| డీపీసీ | : | జిల్లా కార్యక్రమ సమన్వయకర్త |
| డీఆర్డీఏ | : | జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ |
| ఈసీ | : | ఇంజనీరు సలహాదారు |
| ఈఈ | : | ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు |
| ఈ-ఎఫ్ఎంఎస్ | : | ఎలక్ట్రానిక్ ఫండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ |
| ఈజీఎస్ | : | ఉపాధి హామీ పథకం |
| ఈ-ఎంఎంఎస్ | : | ఎలక్ట్రానిక్ మస్టరు కొలతల వ్యవస్థ |
| ఎఫ్ఏ | : | క్షేత్ర సహాయకులు |
| ఫిఫో | : | తొలి లోపలికి - తొలిబయటకు |
| ఫినో | : | ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ నెట్వర్క్ ఆపరేషన్ |
| ఎఫ్ఎస్డి | : | అదనపు ధరావతు |
| ఎఫ్టిఓ | : | నిధుల బదిలీ ఉత్తర్వు |
| ఎఫ్టీఆర్ | : | నిధుల బదిలీ దరఖాస్తు |
| జీఎఫ్ఆర్ | : | సాధారణ ఆర్థిక నియమావళి |
| జీఓఏపీ | : | ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం |
| జీఓఐ | : | భారత ప్రభుత్వం |
| జీపీ | : | గ్రామపంచాయితీ |
| జీపీఆర్ఎస్ | : | జనరల్ పాకెట్ రేడియో సర్వీస్ |

| | | |
|---|---|---|
| జీపీఎస్ | : | గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ |
| జీఎస్ | : | గ్రామసభ |
| ఐఏవై | : | ఇందిరా ఆవాస్ యోజన |
| ఐసీఏఆర్ | : | భారత వ్యవసాయ పరిశోధన మండలి |
| ఐడి | : | ఐడెంటిటీ |
| ఐఈసీ | : | సమాచారం, విద్య, కమ్యూనికేషన్ |
| ఐటీ | : | ఇన్ఫర్మేషన్ టెక్నాలజి |
| ఐటిడిఏ | : | సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ |
| ఐడబ్ల్యూఎంపీ | : | సమీకృత జలఛాయ నిర్వహణ కార్యక్రమం |
| జెసీబీ | : | జోసేఫ్ సైరిల్ బ్యాంఫోర్డ్ |
| కేవీకే | : | కృషి విజ్ఞాన్ కేంద్రాలు |
| ఎల్‌టీఐ | : | ఎడమ చేయి బొటనవేలి ముద్ర |
| ఎంబీ | : | కొలతల పుస్తకాలు |
| ఎంసీసీ | : | మండల కంప్యూటర్ సెంటర్ |
| ఎంసీలు | : | మండల సమన్వయ కర్తలు |
| ఎంజిఎన్ఆర్ఈజిఏ | : | మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం |
| ఎంఐ ట్యాంక్స్ | : | చిన్నతరహా నీటి పారుదల ట్యాంకులు |
| ఎంఐఎస్ | : | మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ |
| ఎంఓఏ | : | వ్యవసాయ మంత్రిత్వ శాఖ |
| ఎం ఓఆర్‌డీ | : | గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ |
| ఎంఓఏ | : | అవగాహన పత్రం |
| ఎంఓడబ్ల్యుఆర్ | : | నీటివనరుల మంత్రిత్వ శాఖ |
| ఎంపీడీఓ | : | మండల పరిషత్ అభివృద్ధి అధికారి |
| ఎంపీపీ | : | మండల ప్రజా పరిషత్ |
| ఎంఆర్ | : | మస్టర్ రోల్స్ |
| ఎన్ఎఫ్ఎఫ్‌డబ్ల్యుపీ | : | జాతీయ పనికి ఆహార పథకం |
| ఎన్ఐసీ | : | నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ |
| ఎన్ఆర్ఎం | : | సహజ వనరుల నిర్వహణ |
| ఓబీసీ | : | ఇతర వెనుకబడిన తరగతులు |
| పీడీ-డ్వామా | : | ప్రాజెక్ట్ డైరెక్టరు - జిల్లా జలఛాయ నిర్వహణ సంస్థ |
| పీఎంజిఎస్‌వై | : | ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన |
| పీఓ | : | కార్యక్రమాధికారి |
| పీఓఎస్ | : | పాయింట్ ఆఫ్ సేల్ |
| పీఓటి | : | పాయింట్ ఆఫ్ టర్మినల్ |
| పీఆర్ఈడి | : | పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ |

| | | |
|---|---|---|
| పీఆర్ఐ | : | పంచాయితీ రాజ్ సంస్థ |
| రాగాస్ | : | రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సమాచారం |
| ఆర్సీపీ | : | గ్రామీణ రాకపోకల సదుపాయాల ప్రాజెక్టు |
| ఆర్ఆర్ చట్టం | : | రెవెన్యూ రికవరీ చట్టం |
| ఎస్సీ | : | షెడ్యూలు కులం |
| ఎస్ఈజీసీ | : | రాష్ట్ర ఉపాధి హామీ మండలి |
| ఎస్ఈజీఎఫ్ | : | రాష్ట్ర ఉపాధి హామీ నిధి |
| ఎస్ఈఆర్పీ | : | గ్రామీణ పేదరికం నిర్మూలన సొసైటీ |
| ఎస్హెచ్జి | : | స్వయం సహాయక బృందం |
| ఎస్ఐఎం | : | సబ్స్క్రైబర్ ఐడెంటిఫికేషన్ మాడ్యుల్ |
| ఎస్ఓఆర్ | : | షెడ్యూల్ ఆఫ్ రేట్స్ |
| ఎస్పీసీ | : | రాష్ట్ర సమన్వయకర్త |
| ఎస్పీఐయూ | : | స్ట్రాటజిక్ అండ్ పర్ఫార్మెన్స్ ఇన్నోవేషన్ యూనిట్ |
| ఎస్ఆర్ఎస్డబ్ల్యుఓఆర్ | : | సింపుల్ రాండమ్ శ్యాంప్లింగ్ వితౌట్ రీప్లేస్మెంట్ |
| ఎస్ఎస్ఎఎటి | : | సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అండ్ ట్రాన్స్పరెన్సీ |
| ఎస్ఎస్ఎస్ | : | శ్రమ శక్తి సంఘ |
| ఎస్టీ | : | షెడ్యూలు తెగలు |
| టీఏ | : | సాంకేతిక సహాయకులు |
| టీసీఎస్ | : | టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ |
| యూబీఐ | : | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా |
| యూసీ | : | యుటిలైజేషన్ సర్టిఫికేట్ |
| విఎంసీ | : | విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ |
| వీఆర్పీ | : | గ్రామ నిష్ణాతులు (విలేజ్ రిసోర్స్ పర్సన్) |
| డబ్ల్యూబిఎం | : | వాటర్ బౌండ్ మెకడం |
| డబ్ల్యుఈఎం | : | వర్క్ ఎగ్జిక్యూటింగ్ మెంబర్ |
| డబ్ల్యుఈపీ | : | వర్క్ ఎంప్లాయ్మెంట్ ప్లాన్ |
| జెడ్పీపీ | : | జిల్లా ప్రజా పరిషత్ |

© భారత కంప్ట్రోలర్ మరియు
ఆడిటర్ జనరల్

**www.cag.gov.in**

© భారత కంప్ట్రోలర్ మరియు
ఆడిటర్ జనరల్
www.cag.gov.in